THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

భరణీ వారి
ప్రేమ
భానుమతి... నాగేశ్వరరావు..
త్రిలోక్ ప్రేమా రామకృష్ణ
నేడే చూడండి!

ఆంధ్రపత్రిక

అమ్ముడవుతూ ఉంది! వెలువడుతూ ఉంది!
"నవ్య భారతి"
[అతి నవ్యసాహిత్య వైజ్ఞానిక మాసపత్రిక]
పాఠకులకు అపూర్వ వైజ్ఞానిక వినోద సామగ్రి! పెద్దలకు ఒక అపూర్వ ప్రోత్సాహం! పిల్లలకు ఒక అపూర్వ అవకాశం! వివరాలకు:
మేనేజరు "నవ్య భారతి"
నరసరావుపేట, గుంటూరు జిల్లా

Regd. No M, 5745 సంపుటం 39. సంచిక 13 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO ఆదివారం 13-4-1952 వెల 2 అణాలు. హోలీ 0-2-4.

పరిపాలన వ్యవహారాల పరిశీలనకు కొత్తమంత్రుల ఉపక్రమణ

రాయలసీమక్షామబాధితులకుమిలిటరీ లారీలద్వారా మంచినీటి సప్లయి

చంద్రనగర్ అప్పగింత ఒప్పందం

ఫ్రెంచి శాసనసభ ధృవీకరణ

పారిస్, ఏప్రిల్ 11: ఫ్రెంచి పటణమయిన చంద్రనగరును భారతదేశానికి దత్తంచేసే సంధిని నేడు ఫ్రెంచి జాతీయసభ ధృవపరిచింది. చేతులెత్తి వోటుచేశారు వోటింగు విషయమై వివరమైన లెక్కలను ప్రకటించలేదు. డీగాలిస్టులు వోటు చేయలేదు

అట్లాంటిక్ ఎన్సెంబుల విదేశాంగ వ్యవహారాల కమిషనుపక్షాన మాట్లాడుతు విలక్షణమైన సంగతి చందర్నాగరు చంద్రనగరును దత్తం చేశారని, ఈ నిర్ణయము భారతదేశమునందలి యితర ఫ్రెంచి భూభాగాలకు వర్తించదని అన్నారు. ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిస్ షూమాన్ మాట్లాడుతూ చంద్రనగర్ లో ఫ్రెంచి విద్యాశాన్ని రక్షిస్తామని భారతప్రభుత్వం వాగ్దానం చేసిందన్నారు.

వివిధశాఖలకు కేంద్రాదేశం: అధికాహారోత్పత్తికి 50 లక్షలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: కరువుతో బాధపడుతున్న రాయలసీమ ప్రాంతానికి సహాయం చేయటానికి మద్రాసు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు చాతనయినంత సహాయం చేయవలసిందని భారత ప్రభుత్వం తన వివిధశాఖలకూ ఉత్తరువు చేసినది కరువు నివారణ చర్యలకోసం మద్రాసు ప్రభుత్వానికి 2 కోట్ల రూపాయలు అప్పు ఇవ్వటమే కాక, గంజి కేంద్రాలను నడపటానికి అయేఖర్చులో సగభాగాన్ని మొత్తం 48 లక్షలకు మించకుండా భరించటానికి కూడా భారత ప్రభుత్వం నిశ్చయించింది.

కరువు ప్రాంతంలో అధికాహారోత్పత్తి కార్యక్రమాల క్రింద 50 లక్షల ఖర్చును మంజూరు చేయబోతున్నది అక్కడ నీటివంపుల కోసం 12 లక్షల ఋణసహాయాన్ని మంజూరు చేసింది.

తమతమ కార్యాలయాలలో రాజాజీ ప్రభృతుల ప్రవేశం

మంత్రులకు గృహవసతి నిర్ణయం

మదరాసు, ఏప్రిల్ 12: రాజాజీ మంత్రివర్గములోని మంత్రులందరు ఎవరికి ఏర్పాటుచేసిన గదులలో వారు ఇవాళ కూర్చొని పరిపాలనావ్యవహారములను చూడటం ప్రారంభించారు

ఇంకా పేర్లువేసిన బోర్డులు తగిలించనందున ఎక్కడ ఏ మంత్రి వున్నదీ పనిమీద వచ్చినవారు కనుక్కోవడం కష్టంగా వున్నది.

ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు పురాతనస్వామిరాజాగారు కూర్చున్న గదినే ఆక్రమించారు.

మాధవమీనన్ వుండెగదిలో రెవిన్యూమంత్రి మూణిక్యవేలు బాయికర్, పూర్వం ఎ. బి. షేట్టిగారు కూర్చున్న గదిలో డా॥ యం. వి. కృష్ణారావు చంద్రమౌళిగారు కూర్చున్న గదిలో శ్రీ వి. సి. పళనిస్వామిగౌండరు ప్రవేశించారు.

మంత్రుల నివాసముల ఏర్పాటు కూడా జరుగుతోంది శ్రీ గోపాలరెడ్డిగారు వుండిన "విజయవిహార్"లో రెవిన్యూమంత్రి శ్రీ మూణిక్యవేలు బాయికర్ ప్రవేశిస్తారు. భక్తవత్సలంగారు వుండిన భవనం "మోహన"లో ప్రస్తుత పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ యస్ రంగారెడ్డిగారు, లోక్ విక్టోరియా వుండేచోట ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం గారు ప్రవేశిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారు వుండిన "బ్రాడీస్ కాజిల్"లను శ్రీ సీతారామరెడ్డిగారుంటున్న ఇంటని ఎవరికీ కేటాయించకుండా వుంచారు శ్రీ సి. రాజగోపాలాచారిగారు మారటమూ మారకపోవటమూ అనే నిర్ణయం చేసుకొనే వరకు అవి అల్లాగే వుంచుతారు. న్యాయమంత్రి శ్రీ కుట్టికృష్ణవార్యర్ కు ప్రభుత్వ ఎస్టేటులోని "లాడ్జిని" కేటాయించారు. ఇతర మంత్రులకు ప్రాధాన్యం ఇచ్చి బసలను ఏర్పాటు చేయవలసిందిగ వసతి కంట్రోలరును కోరారు.

ముఖ్య మంత్రి భవనం అంటూ ప్రత్యేకంగా వుండటం కాస్తుంటుందనీ, ప్రభుత్వ ఉద్యోగులు అభిప్రాయపడితే రాజగోపాలాచారిగారిని "బ్రాడీస్ కాజిల్"కు మారినే కాస్తుంటుందని ప్రోత్సహిస్తూ వున్నారు. మంత్రులలో కల్లా చిన్నవారైన శ్రీ పంజివయ్యగారికి ఇదివరకు ప్రభుత్వ విప్ వుండే చిన్న గదిని ఇచ్చారు కొద్దిరోజుల్లో వేరే గది ఏర్పాటు కావచ్చు.

కొత్తమార్గం

ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారు మంత్రిగ పదవీ స్వీకరణ చేసిన మరుక్షణం ఆహారశాఖకువెళ్ళి తనిఖీ చేసి వచ్చారు. ఇవ్వాళ ఆర్థిక శాఖను చూచి వచ్చారు. పాయంత్రం సివిల్ సప్లయిస్ కు వెడుతున్నారు. ఇల్లాగే వారు ఏ ఏ శాఖలు యెట్లా పనిచేస్తున్నాయో చూస్తారట.

స్పీకర్ ఎన్నిక

మద్రాసు, ఏప్రిల్ 13: మద్రాసు అసెంబ్లి స్పీకరు ఎన్నికకు సంబంధించి కొత్త సభ్యుల సమావేశం మే 3 న జరుగబోయే భారత రిపబ్లిక్ అధ్యక్షుల ఎన్నికకు ఒకటి రెండు రోజులు ముందుగానే అనుకోగా ఆ జరుగ గలదని తెలుస్తోంది.

కొత్తమంత్రి తిరుపతియాత్ర

తిరుపతి, ఏప్రిల్ 11: కొత్త గ్రామోద్ధరణమంత్రి యస్ వి పి పట్టాభి రామారావుగారు నేడు ఇక్కడికి వచ్చి శ్రీ వెంకటేశ్వరస్వామికి పూజాదికం చలిపారు అన్నమాచార్య వర్ధంతి ఉత్సవములో కూడా పాల్గొన్నారు. (స్వ వి)

కాళేశ్వరరావుగారి ప్రశంస

విజయవాడ, ఏప్రిల్ 10 "రాజాజీ మంత్రివర్గం, మంత్రులకు చాలా అతీతంగా ఉంది మంత్రులందరూ భాగా చదువుకున్నవారే కాబట్టి పరిపాలన మంచి లంచగొండితనం, పక్షపాతాలు మాయమాయి అని ఆశించవచ్చును" అని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు మద్రాసు మంత్రివర్గ నిర్మాణాన్ని గురించి అభిప్రాయం వెలిబుచ్చారు. (స్వ వి.)

భారతదేశానికి చైనాధాన్యం సప్లై

—(o)—

పెకింగ్ ప్రభుత్వాలోచనలోవున్నట్లు ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: భారతదేశానికి ఆహారధాన్యాలు సరఫరా చేసే సమస్యను చైనా ప్రజాప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని ఢిల్లీలోని పెకింగ్ రాయబారవర్గ వాణిజ్యవిభాగాధిపతి నేడు వెల్లడించారు

ఆయన వ్రాత పూర్వకంగా చేసిన ప్రకటన ఇలా వున్నది.

(1) భారతదేశానికి చైనా ఆహారధాన్యాల సరఫరా విషయమై భారత పత్రికలలో అనేక వార్తలు వస్తున్నవి ఈ విషయమై కనుక్కోడానికి చాలామంది రిపోర్టర్లు మా కార్యాలయానికి వస్తూవున్నారు కూడా భారతదేశానికి ఆహారధాన్యాలు సరఫరా చేసే విషయాన్ని మా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుపడానికి సంతోషిస్తున్నాను"

ఈ సంవత్సరము భారతదేశానికి ఆహారధాన్యాలు సరఫరా చేయు చైనా వితరకరించిందనే వత్తిడి వార్తలు నిరాధారములని ఈ ప్రకటనవల్ల స్పష్టమవుతున్నది.

కాంగ్రెసు మద్యనిషేధంవల్ల ఓడిపోలేదు

మదరాసు, ఏప్రిల్ 12 "ప్రచారం జరిగినంతగ వాస్తవంగ మద్యనిషేధం సూర్తి వ్యతిరేకత బయటలేదు. ఎన్నికల్లో కాంగ్రెసు పరాజయమునకు మద్యనిషేధం కారణంకాదు. కారణాలు వేరే వున్నాయి" అని మద్యనిషేధమంత్రి శ్రీ వి సి పళనిస్వామి గౌండర్ ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

అక్కారీపన్ను ఎక్కువగ చెల్లించే లోయంబర్తూరు జిల్లా మద్యనిషేధము అమలుజరిగిన తరువాత ప్రాంతంగా వుందనికూడ మంత్రిగా రన్నారు.

అట్లాంటిక్ సర్వసేనాని పదవి నుండిజూన్ 1-నఐసెన్‌హోవర్ రాజీనామాకు ట్రూమన్ అనుమతి

వాషింగ్టన్, ఏప్రిల్ 11: జనరల్ ఐసెన్‌హోవర్ అట్లాంటిక్ సర్వసేనాని పదవిని జూన్ 1 వ తేదీ నుంచీ విరమించుకోవడానికి అధ్యక్షుడు ట్రూమన్ అనుమతించినట్లు ఈవేళ యిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

అమెరికా అధ్యక్షుపదవికి రిపబ్లికన్ పార్టీతరపున అభ్యర్థిగా పోటీచెయ్యాలని ఐసెన్‌హోవర్ సంకల్పం.

అయితే ఈపదవికి ఆపార్టీ ఎన్నదని అభ్యర్థిగా నామినేట్ చేసేదీ యింకా తేలలేదు జూలై 11 నే జరిగే రిపబ్లికన్ పార్టీ మహాసభలో ఈ విషయం అంతిమంగా నిర్ధారణ చేయబడుతుంది మహాసభ జరగడానికి కొన్ని రోజులు ముందుగానే స్వదేశానికి తిరిగి రావాలని చెప్పి ఐసెన్ హోవర్ జూన్ 1 నే నుంచి తన రాజీనామా అమలుకు వచ్చేట్లుచూడవలసిందని ట్రూమన్‌ను అర్థించాడు ట్రూమన్ గూడా ఆయన కూటకు ఎదురు చెప్పకుండా సంతోషే అంగీకరించాడు. జనరల్ ఐసెన్ హోవర్ తన రాజీనామాలేఖను ఏప్రిల్ 3 నే పంపినట్లు తెలుస్తున్నది ఐసెన్‌హోవర్ రాజీనామాకు ట్రూమన్ అంగీకరించినట్లుగా లో బట్ 10 నే ఆయనకు ప్రత్యుత్తరం పంపాడు. జనరల్ ఐసెన్ హోవర్ స్థానే అట్లాంటిక్ సర్వసేనాని పదవికి ఎవరు నియమించబడతారో అధికారరీత్యా యింకా వెల్లడికాలేదు. ఈవిషయమై ప్రకటన ఫలానా అప్పుడు జరుగుతుందని కూడా తాను చెప్పలేదని అధ్యక్షుడుట్రూమన్ కార్యదర్శి జోసెఫ్ హార్డ్ పత్రికా విలేఖరులతో అన్నాడు.

జనరల్ ఐసెన్ హోవర్ ట్రూమన్‌కు తన రాజీనామా విషయమై వ్యక్తిగతంగా కూడ ఒక లేఖ వ్రాశాడనీ, ట్రూమన్ 5 దానికి వెంటనే స్వహస్తంతో ప్రత్యుత్తరం వ్రాసి పంపాడను హార్డ్ వెల్లడించాడు

ఉత్తర ప్రత్యుత్తరాలు అంతరంగికమైనవి స్నేహమంతిమైన ధోరణిలో వున్నట్లు ఆయన చెప్పాడు.

తాను త్వరలో ఉద్యోగం విరమించుకు పోతున్నాడు గనుక జనరల్ ఐసెన్ హోవర్ ఏప్రిల్ 16 న తేదీన బయలుదేరి మళ్లా ఒకసారి ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల రాజధానులన్ని పర్యటించి వస్తాడు. ఐసెన్ హోవర్ తన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తాడు.

అధ్యక్ష ఎన్నికకు పోటీ: ఐసెన్‌హోవర్ అభిభాషణ

పారిస్, ఏప్రిల్ 12 అట్లాంటిక్ సర్వసేనాని జనరల్ ఐసెన్ హోవర్ ఈ వేళ యిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ గడచిన కొలదివారాలలో అమెరికాలో ద్యోతకమైన కొన్ని రాజకీయ, పరిణామాలవల్ల తాను ఈ సర్వసేనాని పదవికి వెంటనే రాజీనామా ఇవ్వవలసిన అవసరం కలిగిందనీ, తాను అసలు క్రిందటి జనవరి వరకు గూడా ఇలాంటి అవసరం కలగవచ్చునని అనుకోనుగూడా అనుకోలేదనీ అన్నాడు.

రిపబ్లిక్ అధ్యక్ష పదవికి సోషలిస్టుపార్టీఅభ్యర్థిని

వింధ్యప్రదేశ్ అడవిజాతి స్త్రీ తరపున నామినేషన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: రిపబ్లిక్ అధ్యక్షుడికు వింధ్యప్రదేశ్ ఎసెంబ్లీ సభ్యురాలయిన శ్రీమతి సుమిత్రాదేవి నామినేషను కాగితాలు రేపు బాళాలు అవుతాయి. ఈమె వింధ్యప్రదేశ్‌నుండి ఒక అటవికజాతి స్త్రీ. వితంతువు. ఇప్పుడిప్పుడే ఈమెకు అక్షరజ్ఞానం కలుగుతున్నది ఈమె వింధ్యప్రదేశులో వ్యవస్థితురాలు వుండడంవల్ల ఆమె అంగీకారంతో కొంతమంది వింధ్యప్రదేశ్ ఎసెంబ్లీసభ్యులు ఆపేపత్రము మీద సంతకాలు చేసి నామినేషను కాగితాలు దాఖలు చేస్తారని ఆ ఎసెంబ్లీ సోషలిస్టు వర్గనాయకుడు జోషీగారు తెలిపారు.

నేడు రెండు నామినేషన్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 నేటి అపరాహ్నం 1 గంటవరకు రిపబ్లిక్ అధ్యక్షుడికి [illegible] నామినేషన్ కాగితాలు దాఖలయినవి. మొదటి నామినేషను శ్రీ కృష్ణకుమార్ ఛటర్జీగారిది ఈయన పేరును ప. బెంగాలు ఎసెంబ్లీ సభ్యుడయిన శ్రీ కుమార్ బెనర్జీగారు ప్రతిపాదించారు మరి యొక ప. బెంగాలు ఎసెంబ్లీ సభ్యుడు సుబోధ బెనర్జీ అనుపరిచారు. రెండవ నామినేషను శ్రీ లక్ష్మణ్ గణేశ్ ధవ్లేగారిది. వీరిపేరును మధ్యభారత ఎసెంబ్లీ సభ్యుడయిన భగవాన్ దాస్ చతుర్వేదిగారు ప్రతిపాదించారు మరి యొక మధ్యభారత ఎసెంబ్లీ సభ్యుడు నివాళ్ బర్జోంసింగ్ అనుపరిచారు.

సుమిత్రీదేవి నామినేషన్ నిరాకరణ

న్యూఢిల్లీ ఏప్రిలు 12. సోషలిస్టు పార్టీ భారతప్రభుత్వాధ్యక్ష పదవికి ప్రతిపాదించిన అభ్యర్థిని శ్రీమతి సుమిత్రాదేవి నామినేషను రిటర్నింగ్ ఆఫీసర్ నేడు తోసివేశారు. నామినేషన్‌తో పాటుగా పోటర్ల జాబితా ప్రతిని జతచేసి పంపకపోవటమే దీనికి కారణం.

గంధకంతో కలిసిన ఇనుప గనులు

కార్వార్‌వద్ద లభ్యం

కార్వార్, ఏప్రిల్ 11 ఇక్కడికి 36 మైళ్ళ దూరము వున్న కెయిగా గ్రామసమీపమున గంధకంతో కలిసిన ఇనుపగనులు కనిపించాయని ఆ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న భూగర్భ శాస్త్రజ్ఞులు తెలిపారు ఈ ఇనుములో 100 కి 20, 25 పాళ్లు గంధకం వున్నదట.

ప్రాక్పశ్చిమ విభేదాలు పరిష్కారం కాగలవని రష్యాప్రజల నమ్మకం

మార్షల్ స్టాలిన్ ఎంతో ఆరోగ్యంగానే వున్నట్లు డా॥ రాధాకృష్ణ ప్రకటన

లండన్, ఏప్రిల్ 11: "ఇప్పుడు మాస్కోలో యుద్ధభయంకానీ, భీతాంకానీ లేదు ప్రపంచ ప్రజలందరూ బ్రిటిషు, ఫ్రెంచి, అమెరికన్ ప్రజలతో సహా—శాంతిని కోరుతున్నారనీ, వారి వారి నాయకులువారిని బలవంతగా నడిపిస్తే, తూర్పు-పశ్చిమ వివాదాలు పరిష్కారం కాగలవనీ రష్యన్ ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయాలు స్టాలిన్ కెప్పుడూ తేనె పిన్నివి కావు. రష్యా లో అంతటా ప్రజాభిప్రాయం అట్లా ఉన్నట్లుగానే కనిపించింది" అని మాస్కోలో భారతి రాయబారిగా పనిచేసిన డా॥ రాధాకృష్ణన్ నేడిక్కడ తెలియజేశారు.

డా. రాధాకృష్ణన్ మాస్కోలోని విదేశీ రాయబారులందరిలో మా ఆనేక విధాల ప్రత్యేకతను సంపాదించారు. పదవిలో ప్రవేశించేటప్పుడూ విరమించుకు వేటప్పుడూ కూడా పోవియట్ నాయకుడు స్టాలిన్ వర్తమమిచ్చిన మొదటి రాయబారి గతి రెండు సంవత్సరాలలోనూ ఈయనే. పదవీ విరమణ చేసి వచ్చేటప్పుడు పోలీయుల్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ ఈయనకు ప్రత్యేకంగా విందుచేసి పళ్ళగింపాడు మీకు ఈ దేశంలో ఎప్పుడూ స్వాగతమే మని విషిన్‌స్కీ రాధాకృష్ణన్‌తో అన్నాడు

ఆ విందులో రాధాకృష్ణన్ విషిన్‌స్కీని, స్టాలిన్ మాస్కోలో నే ఉండి, ఆరోగ్యంగా తిరిగ్గా ఉన్నట్లయితే తాకొకసారి కలుసుకొనగోరుతున్నామని అడిగారు తాను శని, సోమవారాలవాడే స్టాలిన్‌ను కలుసుకుంటానని, ఇంత స్వల్ప వ్యవధిలో సమావేశం కుదర్చటం కష్టమని విషిన్‌స్కీ జవాబిచ్చారు కాని తరవాతి కొద్దిగంటలకే ఆయన సమావేశాన్ని ఏర్పాటు చేయకలిగారు.

స్టాలిన్‌తో సమావేశం

కిందటి శనివారం రాత్రి 10 గంటలకు డా॥ రాధాకృష్ణన్ మార్షల్ స్టాలిన్‌ను కలుసుకుని 85 నిమిషాలసేపుగోష్ఠి జరిపారు. ఈగోష్ఠి చాలా ఆదరపూర్వకంగా, స్నేహభావంతో, అరమరికలు లేకుండా జరిగిందని రాధాకృష్ణన్ తెలియజేశారు 72 సం॥ల వయస్సు ఉన్నప్పటికీ మార్షల్ స్టాలిన్ ఎంతో ఆరోగ్యంగానూ చురుకుగానూ ఉన్నట్లు రాధాకృష్ణన్ తెలియజేశారు.

రాధాకృష్ణన్ 1950 జనవరిలో, రాయబారిపదవి స్వీకరణ జరిగిన కొద్దికాలంలోనే, మార్షల్ స్టాలిన్‌ని కలుసుకుని ఉన్నారు.

ప్రస్తుతం ఒక సైనికదళం బావుల్ని లోతు చేయటం, నీళ్ళను గ్రామాలకు చేరవేసి పంపిణీ చేయటం మొదలైన కార్యక్రమంలో శక్తికొద్దీ సహాయపడుతున్నది మూడు టన్నుల లారీలు ముప్పైఖ్ఖ ఆ ప్రాంతంలో నీటిటాంకులతో పనిచేయటానికి వెడుతున్నవి ఇంకా మరికొన్ని సైనికదళాలను తగిన పరికరాలతో పంపే విషయమై నిర్ణయించటానికి భారత సైన్యాధ్యక్ష ఇంజనీరు కొంతమంది అఫీసర్లను ఆ ప్రాంతానికి పంపుతున్నట్లు తెలుస్తున్నది

మేతలేక అలమటిస్తున్న పశువులకోసం; పరిసర ప్రాంతాలనుంచి గడ్డిని వస్లయి చేయాలని కూడా కేంద్ర ప్రభుత్వం ఆలో

(4 వ పేజీ చూడుడు)

భద్రతామండలిఎజెండాలో టునీషియాను చేర్చే సూచన

మొన్నటి సమావేశంలో అసంపూర్తి చర్చ

ఐక్యరాజ్యకార్యాలయం, ఏప్రిల్ 11 భద్రతామండలి మళ్లీ సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటన్నర కు సమావేశమై, ట్యునీషియా వివాదను అజెండాలో చేర్చాలా లేదా అనే విషయమై చర్చ సాగిస్తుంది

భద్రతామండలి నిన్నటిరాత్రి సమావేశమై ఈ విషయాన్ని గురించి కొంత చర్చించింది కాని ఆ సమావేశంలో నిర్ణయం ఏదీ జరగలేదు భద్రతామండలి నిబంధనల ప్రకారం ఏ అంశాన్నైనా అజెండాలో చేర్చాలంటే 7 గురు సభ్యులు అనుకూలంగా వోటు చేయవలసి వుంటుంది; కాని ఇంతవరకు రష్యా, పోలెస్తాన్, లెబనాన్, ఇరాన్, సిరియా, ఈ ఆయిదు దేశాలు మాత్రమే ఈ ప్రతిపాదనను బలపరుస్తామని వూటఇచ్చాయి బ్రిటన్, ఫ్రాన్సులు ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తున్నాయి. అమెరికా, హాలండు గ్రీసు టర్కీలు వోటింగులో పాల్గొనకూడదని నిశ్చయించుకున్నాయి

భద్రతామండలి ప్రస్తుతం ఈ ట్యునీషియా వివాదను చర్చకు తీసుకోడానికి నిరాకరించినప్పటికీ, ట్యునీషియాలో, నుమ్మనందు పరిస్థితి గనక విషమించినట్లయితే, మళ్ళీ యింకోసారి మండలి ఎదుట ఈ విషయం లేవడానికి నిశ్చయించుకున్నామని అరబ్ ఆసియా రాజ్యాల ప్రతినిధులు ఈవేళ ప్రకటించారు. క్రిందటి రాత్రి భారత ప్రతినిధివర్గ కార్యాలయంలో ఈ పదమూడు రాజ్యాల

4 వ పేజీ చూడుడు

యుద్ధమై దర్పసాగిస్తుంది

భద్రతామండలి నిన్నటిరాత్రి సమావేశమై ఈ విషయాన్ని గురించి కొంత చర్చించింది కాని ఆ సమావేశంలో నిర్ణయం ఏదీ జరగలేదు భద్రతామండలి నిబంధనల ప్రకారం ఏ అంశాన్నైనా అజెండాలో చేర్చాలంటే 7 గురు సభ్యులు అనుకూలంగా వోటు చేయవలసి వుంటుంది; కాని ఇంతవరకు రష్యా, పోలెస్తాన్, లెబనాన్, సిరియా, ఇరాన్, ఈ ఆయిదు దేశాలు మాత్రమే ఈ ప్రతిపాదనను బలపరుస్తామని వూటఇచ్చాయి బ్రిటన్, ఫ్రాన్సులు ఈ ప్రతిపాదనను ప్రతిఘటిస్తున్నాయి. అమెరికా, హాలండు గ్రీసు టర్కీలు వోటింగులో పాల్గొనకూడదని నిశ్చయించుకున్నాయి

భద్రతామండలి ప్రస్తుతం ఈ ట్యునీషియా వివాదను చర్చకు తీసుకోడానికి నిరాకరించినప్పటికీ, ట్యునీషియాలో, నుమ్మనందు పరిస్థితి గనక విషమించినట్లయితే, మళ్ళీ యింకోసారి మండలి ఎదుట ఈ విషయం లేవడానికి నిశ్చయించుకున్నామని అరబ్ ఆసియా రాజ్యాల ప్రతినిధులు ఈవేళ ప్రకటించారు. క్రిందటి రాత్రి భారత ప్రతినిధివర్గ కార్యాలయంలో ఈ పదమూడు రాజ్యాల

4 వ పేజీ చూడుడు

అవసరాలు తీరి అదనపు ఉత్పత్తి పదోవంతు వుంటే కంట్రోళ్ల రద్దు

కేంద్ర సప్లయిశాఖా మంత్రి గాడ్గిల్ వివరణ

బొంబాయి, ఏప్రిల్ 12: "దేశీయ అవసరాలకుపైగా 10% పరుకుఉత్పత్తి అయేవరకూ ప్రభుత్వం కంట్రోళ్లను రద్దుచేసే విషయమై ఆలోచనకూడా చేయలేదు." అని భారత ప్రభుత్వ సప్లయిమంత్రి ఎన్. వి. గాడ్గిల్ నేడిక్కడ ప్రకటించారు.

అవసరాలకు పైబడి 10% ఉత్పత్తి కావాలనటం రవాణా చిక్కులవల్లనూ, సంఘ వ్యతిరేకులు కలిగించే కృత్రిమ కొనుగోలువల్లనూ ఇబ్బందికలక్కుండా జాగ్రత్త పడేనిమిత్తమే నని ఆయన వివరించాడు. అఖిలభారత భవనవిద్యాశాఖ గుత్తాకర్ల మహాసభను ప్రారంభిస్తూ ఆయన ఈ అంశాలను తెలియజేశారు

భవనవిద్యాశాఖకి కావలసిన సిమెంటు, ఉక్కు మొదలైనవస్తువుల కంట్రోలు నియమాలవల్ల దొరకటం చాలా కష్టంగా ఉన్నదని మహాసభ అధ్యక్షుడు చెప్పినదానిమీద ప్రస్తావిస్తూ ఆయన ఈవిధంగా అన్నారు!

"ఏ కంట్రోలు వయినా అది తిప్పనిదిగా అవసరమయిన కొలానికి మించి ఆమలు జరపటమన్నది ప్రభుత్వవిధానం కాదు మన ఉత్పత్తి పెరుగుతూ ఉంటే, కంట్రోళ్ల ప్రస్తావనే విసపడకుండా పోతుంది కంట్రోళ్లనేవి వాటంతట్ అవి కీళ్లుగా భావించకూడదు బాడికంలో ఒక విధమయిన ప్రాధాన్యతను అనుసరించటం అవసరం.

విదేశీ సంస్థలకు అధికసౌకర్యాలు లేవు

ప్రభుత్వం భారతీయ కంట్రాక్టర్లకన్నా విదేశీయ కంట్రాక్టర్లకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తున్నదనీ, దేశీయుల పట్ల వివక్షతచూపుతున్నదనీ చేయబడ్డ విమర్శ సరైనదికాదు ప్రత్యేక నైపుణ్యంగల పనులు చేయవలసివచ్చినప్పుడు, వాటిని భారతీయ కంట్రాక్టరులు నిర్వహించలేనప్పుడు విదేశీసంస్థల సహాయాన్ని తీసుకోవటం విహితమని అనిపించుకోదు.

కాంట్రాక్టు నియమాలు సవరించాలని మహాసభ అధ్యక్షుడు జి. యస్ దూంగాల్ చెప్పినదానికి సమాధానమిస్తూ దానిని జాగ్రత్తగా పరిశీలించవలసి ఉన్నదని ఆయన అన్నారు ఈ మధ్యటికీకలిసి భవనవిర్మాణ పరిశ్రమ యేర్పడితే, దానిని ప్రభుత్వంగుర్తించి వ్యవహరిస్తుందని గాడ్గిల్ సూచించారు.

యస్ యస్ దూంగాల్ తమఅధ్యక్షోపన్యాసంలో, ప్రతిపాదకులలోనూ 25 శాతం 30% వరకూ సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణాలకు వినియోగించాలనికూడా సూచించారు.

పార్లమెంటు కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11 ఇంకనుంచీ పార్లమెంటులో ప్రభుత్వం ప్రతిపాదించే/శాసనాలకు సంబంధించిన కార్యక్రమం అంతా స్పీకరు ఉత్తరువు ననుసరించి ఏర్పాటవుతుంది ఏయే బిల్లులమీద ఎప్పుడెప్పుడు చర్చ జరపవలసిందీ స్పీకరుకు సలహా ఇచ్చేనిమిత్తం ఒక సలహాసంఘం ఏర్పాటు చేయబడుతుంది.

కార్యక్రమాన్ని పార్లమెంటరీ బులెటిన్‌ద్వారా స్పీకర్ ప్రకటిస్తారు దానిని పార్లమెంటు ఆమోదించగానే అమలులోకి వస్తుంది కార్యక్రమాన్ని చర్చించటానికి పార్లమెంటుకు అరగంట వ్యవధిమాత్రమే ఇవ్వబడుతుంది దీనిని మార్పుచేయాలంటే సభాధ్యక్షుడి అనుమతి అవసరం.

ఖాట్మాండులో ఎన్నికలు

నేపాలు రాజు ప్రకటన

ఖాట్మాండు, ఏప్రిల్ 11: నేపాలు రాజు త్రిభువన్ ఈ నెల 15 నుండి ఖాట్మాండులో ఎన్నికలు జరుపుతామని ప్రకటించారు. ఈ ఎన్నికలు ఎన్నికల సంఘం పర్యవేక్షణలో జరుగుతాయి. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన ఓటరు జాబితాలో 1,00,000 మంది పేరులు నమోదయ్య



MADORINA
WATCHES
SPICK AND SPAN
IN EVERY TICK

మాడెల్ నం 5120- -ఆల్ స్టీల్ రౌండ్, వాటర్ -ప్రూఫ్, సెంటర్ సెకండ్, 17 జ్యూయల్సు రు. 152/- ఇదే, రోల్డుగోల్డులో రు. 165/-

RUSI LIMITED
RATTANBAZAR
MADRAS

మురళి క్రాసువర్డ్సు పోటీనెం. 9.
వీలు అవ్వని
2 111 222 112 122
మురళి క్రాసు వర్డ్సు,
పలమనేరు. (చిత్తూరు జిల్లా)

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు

క్రిందనున్న పూర్తి హైస్కూళ్లకు రు. 150 - 10 - 200 తేదీన స్కేలు మీద హెడ్‌మాస్టర్లుగ 'నియమింపబడుటకు వి. యిడి. కేడర్‌లో 10 సంవత్సరాలకు పైగా పర్యాను కలిగియుండి నిజంగా పనుర్హులైన టీచర్లవద్దనుండి దరఖాస్తులు కోరడమైనది. వయసు, విద్య మరియు శాంతి యోగ్యతల, పూర్వానుభవము, (క్రమశిక్షణ ఉద్యోగము మొదలగువాటినిగురించిన వివరముల తెలుపవలెను.

పెరెక్టు చేయబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులమీద ఇంటర్వ్యూకు వచ్చుటకు సిద్ధపడి యుండవలెను. దరఖాస్తులు తీసికొనుటకు తుది తేది 25—4—1952.

(సం) యం సీతారామదాస్,
ప్రెసిడెంటు,
పశ్చిమగోదావరి జిల్లాబోర్డు, ఏలూరు, ది. 9—4—52.

ప్రకటన

ఆంధ్రభాషలో వివిధ విషయ

ములనుగూర్చిన ఉత్తమ రచనలను ప్రోత్సహించుటకు ఒక్కొక్క విషయమునకు వ్యయోపి రూ పాయలు బహుమానము నిమ్ముటకు, ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు నిర్ణయించిరి. అట్టి గ్రంథములు ఆగస్టు తేదీలోగా విశ్వకళాపరిషత్తువారికి చేర్పవచ్చును. 1952 వ సంవత్సరపు పోటీకి గాను నిర్ణయించిన విషయములును, వాటి గూర్చిన నిబంధనలను రిజిస్ట్రారుగారికి వ్రాసి తెలిసికొనవచ్చును.

టెండరు నోటీసు

డివిజనల్ ఇంజనీరుగారి ఆఫీసు, (హైవేసు) అనంతపురము

అనంతపురము, హైవేసు డివిజనల్ యింజనీయర్ గారు సీలు చేసిన టెండర్లు 9—5—52 తేదిన పాయంత్రము 4 గంటలవరకు అనంతపురము, తాడిపత్రి మునిసిపల్ లిమిట్సులోపల తాడిపత్రి మైలు నిమెంటు కాంక్రీటు పనులకు గాను టెండర్లు స్వీకరింపబడును. అదే దినము పాయంత్రము 4-15 నిమిషములకు తెరువబడును.

2. డిపాజిట్టు మొత్తము రూ 8800/- హైవేసుకు రిసిన్యూ డిపాజిట్టువకు చెల్లించవలెను.
4. టెండరు షెడ్యూలు నందుగల ప్రతి ఒక పేజీయందు టెండరు చేయువారు సంతకము చేసి పంపవలెను.
5. ప్రతి టెండరు వెంబడికూడి ఆదాయపు పన్ను చెల్లించినట్లుగ ఇన్‌కంటాక్సు ఆఫీసరుగారి వారిచేత నుండి పొందిన సర్టిఫికేట్ను యందు వెంట జతపరచవలయును. అట్లు సర్టిఫికేటు లేనియెడల ఆ టెండరు నిరాకరించబడును.
6 టెండరు షెడ్యూలు ప్రకారముగ పగ్గాలు డివిజనల్ యింజనీయరు ఆఫీసునందు ఆఫీసు పని చేయు దినములందు 11 గంటల నుండి 5 గంటలవరకు రూ 10-2-6 చెల్లించి తీసుకొనవచ్చును

(సం) ఎం. రామచంద్రరావు,
డివిజనల్ ఇంజనీరు (H)
అనంతపురము, 8—4—52.

రేడియో

ఏప్రిల్ 14 సోమవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥
మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1.40 హిందీలో వా॥ 1.50 తెలుగున వా॥ 4 చిత్రవాణి (రి)
సా॥ 5-30 ఎన్ ఎస్ పెహెచ్ సత్యనారాయణ (గాత్రం) 5-50 వి వి పిలారాయ్ వీణ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6 30 గ్రామసుల కార్యక్రమం గోదావరిపాలి విశేషాలు సర్వజ్ఞ (ప్రసంగం) దరణ ప్రకటనలు 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమం నీతారవి 7-30 సంగీత శకలు 7-45 కథోపవిష్ట (ప్రసంగం) 8 ఎన్ పి పెహెచ్ సత్యనారాయణ 8-30 వి వి పిలారాయ్ వీణ 9 ఆంగ్లమున వా॥ 9-15 వాణాంతర్ముద్ర ముద్రణ (ఆంగ్ల ప్రసంగం).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7-30 పీతాంబ్రి వరసింహన్ (గాత్రం) 8 ఆంగ్లమున వా॥
మ॥ 12-30 ఆర్ ఎన్ లోకయ్య క్లారినెట్ 1 మహిళామండలి (తమిళం) 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1-50 గీతమాలిక (రి) 2 తమిళమున వా॥ 2-10 హిందీపాఠము 2 30 సుబ్బరామదీక్షితర్ కృతులు 4 మద్రాసు (బి) వరె 4-30 పాశ్చాత్య సంగీతము
సా॥ 5-30 ఎన్ రాజం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం వాణిజ్య వా॥ (ఆంగ్లమున వా॥) 6-20 ఆర్ రామాను జయ్యంగార్ వీణ 7 గీతమంజరి 7-15 తమిళమున వా॥ 7-30 మద్రాసు (బి) వరె 7 45 అళాలస్సే (రి) 8 మద్రాసు (బి) వరె 8-30 కిర్కాలి 8 వదాశివంపిళ్లై 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీ పాఠము (తమిళం) 9 30 మద్రాసు (బి) వరె

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వెంకై వైద్యనాథ భాగవతార్ (రి) 7-30 మద్రాసు (ఎ) వరె
మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరె 1 గీతమాలిక 1.30 ఆంగ్లమున వా॥ 1.40 గానమాలిక (రి) 1.50 తెలుగున వా॥ 2 కారినెట్ విలియ విద్వాంసుడు 2-10 హిందీపాఠము 2-30 మద్రాసు (ఎ) వరె 4 ఆర్. మహాలక్ష్మి 4-30 మద్రాసు (ఎ) వరె
సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-30 సాయంసంగీతం (రి) 6-30 గ్రామసుల కార్యక్రమం 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమం నీతారవి 7-30 జంత్రవాద్యగీతం 7 45 వరణ కార్యంగుణ మళయాళ (ప్రసంగం) 8 ఎన్ రాజ్యలక్ష్మి (గాత్రం) 8-30 మద్రాసు (ఎ) వరె 9-15 అతిథిసేవ (దారక) 9-30 రంగనాయకి పార్థసారథి వీణ 10 గానమాలిక.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 వి వెల్పు 7-45 వి మలోవనాదేవి 8 ఆంగ్లమున వా॥ 8-15 ఎన్ వజల్ అబ్దుల్ అజీజ్ 8-30 పారంగి పయాజ్ హుస్సేన్ 8-45 కజన్ లక్ష్మణరావు 9 ఉర్దూలో వా॥
మ॥ 12.30 కాస్తీయ సంగీతం (రి) 12-50 మహారాష్ట్రమున వా॥ 1 మహిళామండలి ఏర్పాటు మున వక్తలు (ప్రసంగం) గీతాంజలి (రి) 1-50 తెలుగున వా॥
సా॥ 5-30 కన్నడమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-15 రాధా అబ్దుల్ అజీజ్ 6-25 పారంగి పయాజ్ హుస్సేన్ 6-35 ఆన్‌కార్యక్రమాలు 6-45 గ్రామసీమ ద్విపద కావ్యపఠనం రంగనాథ రామాయణం 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ పశువుల ఆరోగ్యం వర్ష తూర్పు తిరణాలు (దూరదర్శనం) రవళ వి జయరామారావు విశేషాలు 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 కజేశ్వరి పామాన్య వరిచయం 8 30 వి వెల్పు 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 ఆన్‌కివంద్ (రి)

• • • •

ఏప్రిల్ 15 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7.30 మద్రాసు వరె 8 ఆంగ్లమున వా॥
మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 చిత్రవాణి
సా॥ 5-30 ఈమని వి వెంకటరమణమ్మ (గాత్రం) 5-50 వయోలిన్‌పై అన్నలు దాకి కమలిని 6 30 గ్రామసుల కార్యక్రమం అమ్మా ఓ భూదేవీ! (గీతం) విశేషాలు వ్యవసాయగోష్ఠి దరణ ప్రకటనలు 7 తెలుగున వా॥ 7-15 గ్రామసుల కార్యక్రమం గోపీగానం 7 30 సంగీత శకలు 7-45 అపూర్వ వస్తువు (జానపద) కొరవదిగంటి కుటుంబరావు 8 తమిళ వెంకటరమణమ్మ (గాత్రం) 8-30 నంధూరి సంతోష్ అన్నలారాని వయోలిన్ 9 ఆంగ్లమున వా॥ ఆరోగ్య ప్రసంగం (ఆంగ్లం).

మద్రాసు (ఎ)

ఉ॥ 7 స్వాగతం 7-15 తమిళమున వా॥ 7.30 టి వి హరిహరయ్యర్ (గాత్రం) 8 ఆంగ్లమున వా॥.
మ॥ 12-30 పి యస్ కృష్ణమూర్తి (గాత్రం) 1 మహిళామండలి వృత్తిలో తీయనిది (గీతం) వసంతసేన (ప్రసంగం) ఏనుగు పాడితో (పాట) వివిధ దరణ విదూషణ హారతి 1 30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వా॥ 1 30 గానమాలిక (రి) 2 తమిళమున వా॥ 2 1 హిందీ పాఠము (తమిళం) 2-30 పార్వతి మహాదేవన్ 4 మద్రాసు (బి) వరె 4 30 పాశ్చాత్య సంగీతము (రి) 5-30 రామనాథ్ ఎ. వేణుగోపాల్ వయోలిన్ 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము వాణిజ్య వా॥ (ఆంగ్లం) 6-20 వి. యస్ రామయ్యంగార్ 7 కదంబము (రి) 7-15 తమిళమున వా॥ 7-30 గోవిందస్వామిరావ్ (తమిళ ప్రసంగం) 7-45 కివలూర్ మీనాక్షి మందరం ఏకా 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీపాఠము 9-30 మద్రాసు (బి) వరె 10 వాద్య సంగీతం (రి).

మద్రాసు (బి)

ఉ॥ 2 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (రి) 7-30 మద్రాసు (ఎ) వరె
మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మద్రాసు (ఎ) వరె 1 కదంబం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గానమాలిక 1-50 తెలుగున వా॥ 2 పారంగి వయోలిన్‌వాద్యము 2-10 హిందీపాఠము 2-30 మద్రాసు (ఎ) వరె 4 ఎన్ రాజాంబాల్ (గాత్రం) 4.30 మద్రాసు (ఎ) వరె
సా॥ 5-30 మద్రాసు (ఎ) వరె 6-20 సాయం సంగీతం (రి) 6-30 గ్రామసుల కార్యక్రమం 7 తెలుగున 7-15 గ్రామసుల కార్యక్రమం గోపీగానం 6-30 దర్శనకం కృష్ణమాచార్యులు (ప్రసంగం) 7 45 మద్రాసు (ఎ) వరె రామమతి (తమిళ నాటిక) 9-30 మన్నార్ గుడి ఆర్ పాండియన్ 10 మద్రాసు (ఎ) వరె.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 హెచ్ ఎస్ గురురాజారావు 8 ఆంగ్లమున వా॥ 8-15 కజన్ పిందూజాగీర్దార్ 8-30 వయోలిన్ పై ఎస్ రామాంగి 8-30 ఖ్యాల్‌తోడి అబ్దుల్ హమ్మద్ ఖాన్ 9 ఉర్దూలో వా॥
మ॥ 12-30 గీతాసంగ్రహం (రి) 12.50 మహారాష్ట్రమున వా॥ 1 శంకరాభరణ (రి) 1.10 కదంబం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1.40 గీతమంజరి 1-50 తెలుగున వా॥
సా॥ 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-15 వయోలిన్ రామింగో 6 30 అన్నబ్బు మహమ్మద్‌ఖాన్ (గాత్రం) 6-45 గ్రామసీమ గీతకళ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ మూర గాయలోటలు (ప్రసంగం) వస్త్రకావ్యకళకు విశేషాలు హార్మోనిట్ దరణ వాతావరణం 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 మధ్య ప్రాచ్యము (ప్రసంగం) 8-30 కజన్ పిందూజాగీర్దార్ 8 40 ఖ్యాల్ అబ్దుల్‌హమ్మద్ ఖాన్ 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 హెచ్ ఎస్ గురురాజారావ్.

దేశోద్ధారక వర్ధంతి

హరిజనులకు చేసిన సేవా ప్రశంస

మదరాసు, ఏప్రిల్ 12 పెరంబూర్ అరుంధతీపురం పౌరులు ఏప్రియల్ 11 తేదీన శ్రీ పి ఆర్ గోవిందస్వామిగారి ఇంటిలో శ్రీ పటాళి పద్మనాభంగారి అధ్యక్షతను సభ జేసి దేశోద్ధారక, విద్వాదాతి, కళాప్రపూర్ణ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంతి జరిపారు. శ్రీ పి ఆర్. గోవిందస్వామిగారు పంతులుగారు హరిజనులకు చేసిన సేవనుగూర్చి ఉపన్యసించారు. పంతులుగారి ఆత్మశాంతికోసం పాయసం పంచిపెట్టారు.

పామర్రు

ఏప్రిల్ 9 దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి వర్ధంతి విన్న దిక్కడి వయోజన విద్యాలయంలో తిపిర్నేని వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగింది. పంతులుగారు 'ఆంధ్రపత్రిక' ద్వారా చేసిన దేశ, భాషా సేవలను గురించి, వారి ఔదార్యం గురించి కోగంటి దుర్గా మల్లికార్జునరావు, తుర్లపాటి తిరుమలరావుగార్లు ప్రసంగించారు

సగిలేరు క్రింది భూములు

దళారులకు లోబడరాదని షెడ్యూల్డ్ జాతులకు హెచ్చరిక

కడప, ఏప్రిల్ 8: బద్వేలు, సిద్దవటం తాలూకాలలోని షెడ్యూల్డ్ జాతులవారు, భూములు విషయంలో దళారివ్యాపారం పాగించేవారి ప్రలోభాలకు, ఒత్తిడికీలోనగి తమ భూములను అమ్ముకోరాదని కడప జిల్లా షెడ్యూల్డు జాతుల ఫెడరేషన్ అధ్యక్షులు వై పెంచలయ్యగారు హెచ్చరిస్తున్నారు. సగిలేరు కాలవక్రింది భూములవిలువ హెచ్చుతుందని తెలిసిన దళారులు షెడ్యూల్డు జాతుల విరుపేద తెగవాన్ని అవకాశంగా తీసుకొని వారి భూములను కొనడానికి యత్నిస్తున్నారని వారంటున్నారు. ఈ షెడ్యూల్డుజాతులకు జీవనభృతి, తిరిగి వ్యవసాయ ఋణాలు యిచ్చి, వారు తమభూములను కోల్పోకుండేటట్లు అవసరంలేకుండా చేయాలని పెంచలయ్యగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. స్వ వి.

సత్తెనపల్లి తాలూకా హత్యానేరం కేసు

హైకోర్టులో శిక్షభాయం

మద్రాసు, ఏప్రిల్ 11 గుంటూరు జిల్లా సత్తెనపల్లి తాలూకా (గంధపిరి గ్రామానికి చెందిన కిలారి పర్వయ్య, పర్చూరి సుబ్బయ్య అనే 16, 17 ఏళ్ల పిల్లవాళ్ళు అదేగ్రామంలోని శిథిమూరి కృష్ణయ్య అనే 15 యేళ్ళ బాలుని హత్యచేసినట్లు తెల్చిన కేసులో గుంటూరు సెషన్సుజడ్జి విధించిన శిక్షమీద హైకోర్టులో దాఖలుచేసిన క్రిమినల్ అప్పీలును జస్టిస్ గోవిందమీనన్, జస్టిస్ మాన్ గార్లు మొన్న 9 వ విని తీర్పుచెప్పారు

ప్రాసిక్యూషన్ కథనంప్రకారం, మరణించిన కృష్ణయ్య అనే బాలుడు ముద్దాయిలకు పేకాటలోకొంత బాకీ పడి, ఆ బాకీతీర్చకుండా కాలయాపన చేసి, వాళ్ళను నిందించాడు. ఆ పైని గ్రామపరిహద్దులో వున్న తుమ్మల బీటికి ఏదో మిస చెట్టి తీసుకొనివెళ్ళి, అక్కడ కృష్ణయ్యను గొంతుపిసికి, కత్తితోపొడిచి చంపివేశారు పదమూడేళ్ళ వయస్సున్నగల పశువుల కాపరి పర్వాడొక్కడు ఈ నేరం జరుగుతుండగా చూశాడని ప్రాసిక్యూషన్‌లో వున్నది. ఆరెస్టయినతర్వాత ముద్దాయి కాలూకా మేజిస్ట్రేటు ఎదుట నేరాన్ని ఒప్పుకుంటూ వాఙ్మూలాలు యిచ్చారు.

సెషన్సుజడ్జి ముద్దాయిలు నేరస్థులని ఎంచి యావజ్జీవ కారాగారశిక్ష విధించారు. బిడే వీరు పసిబాలురవడంచేత జైలులో వుండనవసరంలేదనీ, బోర్స్టల్ స్కూలులో వుండవచ్చునని కూడా ప్రభుత్వానికి సిఫార్సు చేశారు

హైకోర్టు అపీలు విచారణలో ముద్దాయిలు లోగడయిచ్చిన ఒప్పుదల వాఙ్మూలాలు బలప్రకారం జెల్లనేరవని, అవి స్వబుద్ధిచేత ఇచ్చినవిగా కాదని అభిప్రాయపడుతూ, ప్రత్యక్షసాక్ష్యంలో పశులకాపరి వాఙ్మూలాన్ని ఆధారంగా పెట్టుకొని ముద్దాయిలపై శిక్షను ఖాయపరిచారు. ముద్దాయిలతరపున అడిగి రామారావు, కె కల్యాణసుందరం ఏ. వి కృష్ణరావుగారలు, ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటరు వాదించారు.

రాయల సీమకు ధనధాన్య విరాళాలు

పశ్చిమ కృష్ణాజిల్లాకాంగ్రెసు క్షామ నివారణ సంఘం ద్వారా వసూళ్లు

గోగినేని వెంకట సుబ్బయ్యగారు 50 బస్తాల ధాన్యం రూ 500/- 10 బండ్ల గడ్డి, తుమ్మగూడెం గ్రామరైతులు 50 బస్తాల ధాన్యం 15 బండ్ల గడ్డి కలపపాములు గ్రామరైతులు 30 బస్తాల ధాన్యం, 15 బండ్ల గడ్డి మహాత్మాగాంధి బోర్డు హైస్కూలు విద్యార్థులు ఘంటసాల 1 బస్తాబియ్యం రూ 313-8-8 యలమంచిలి వెంకటరత్నం బోర్డు హైస్కూలు విద్యార్థులు రూ 127-8-0, పాకిరెడ్డి వీరప్రసాదరావుగారు రూ 116/- బోర్డు రామలింగయ్యగారు రూ 100/- అబ్దుల్ గనీ హైహెబుగారు రూ 10/- పాతూరి అంజయ్యగారు రూ 116/- సి వి. నారాయణగారు రూ 116/- తుమ్మల శ్రీరంగారావుగారు రూ. 116/-, వంగిపిటి సీతారామయ్యగారు, 116/- చలపాని సుబ్బయ్యగారు రూ 50/-, బద్రా వెంకట్రామయ్యగారు రూ 50/- పాతూరి నారాయణగారు రూ 25/-, తుమ్మల వెంకటేశ్వరరావు రూ. 25/- అయ్యదేవర సుబ్బారాయుడుగారు రూ 15/-, పి హెచ్ వి ఎల్ నరసింహముగారు రూ 5/-

కలకపాములలో యీ దిగువ వారు యీదిగువ విరాళమిచ్చారు:

వెల్లంకి కుటుంబయ్య 8 బస్తాల ధాన్యం, 1 బొద్దుగడ్డి ఉప్పలపాటి వెంకటరత్నం 4 బ ధా 1 బొ గడ్డి కామినేని వెంకటప్పయ్య 1 బ ధా వెల్లంకి నాగేశ్వరరావు 1 బ ధా. గుర్రపలి సుబ్బారావు 8 బ ధా, 2 బొ గడ్డి వెల్లంకి బసవయ్య 1 బ ధా వెల్లంకి వెంకటేశ్వరరావు 4 బ ధా, 2 బొ గడ్డి ఘంటా సత్యనారాయణ ½ బ ధా వెల్లంకి వెంకట్రామయ్య ½ బ ధా యార్లగడ్డ కనకయ్య 1 బ ధా తుమ్మల పీరరాఘవయ్య ½ బ ధా కలపాల వెంకటసుబ్బయ్య ½ బ ధా ఘంటా వెంకటప్పయ్య ½ బ ధా. కలపాల పరిటయ్య ½ బ ధా వెల్లంకి వెంకటాద్రి ½ బ ధా వెల్లంకి పుండరీకాక్షుడు ½ బ ధా. వెల్లంకి పున్నయ్య ½ బ ధా. ఘంటా సీతారామయ్య ½ బ ధా. కలపాల సూర్యప్రకాశరావు ½ బ ధా. వెల్లంకి భీమయ్య ½ బ ధా ఘంటా రామబ్రహ్మం ½ బ ధా.

మేడూరులో ఈ దిగువవారు ఈ దిగువ విరాళా లిచ్చారు.

సూర్యదేవర నాగయ్యగారి పొగర కార్డం కుమార్డు వెంకట కృష్ణారావు 20 బస్తాలధాన్యం 4 బొద్దుల గడ్డి, యలమంచిలి సీతారామయ్య 8 బ. ధా. 8 బొ. గడ్డి, యలమంచిలి విశ్వనాథ సుబ్రహ్మణ్యంగారు తండ్రి వెంకటాద్రి 5 బ ధా, యలమంచిలి శ్రీరంగనాథం 4 బ. ధా, కింది వెంకట రంగయ్య 4 బ ధా, జలసూత్రం యజ్ఞనారాయణ శాస్త్రి 8 బ. ధా, యలమంచి పీరయ్య 2. బ ధా. 1 బొ గడ్డి, పోలవరపు వెంకటరత్నం 3 బ ధా, యలమంచి వెంకట సుబ్బయ్యగారు తండ్రి గోపయ్య 2 బ ధా, యలమంచిలి పాంబశివరావు 2 బ ధా 2 బొ. గడ్డి, యలమంచిలి చినపద్దయ్య 2 బ. ధా 1 బొ గడ్డి, యలమంచిలి వెంకట కృష్ణారావు 2 బ ధా, యలమంచిలి వెంకటరత్నంగారు తండ్రి పీరభద్రయ్య 1 బ. ధా, యలమంచిలి మాధవరావు 1 బ కామినేని వెంకటప్పయ్య 1 బ ధా, బొబ్బా కోటేశ్వరరావు 1 బ ధా, యలమంచిలి పద్దయ్య 1 బ ధా, యలమంచి వెంకట్రామయ్య గారు తండ్రి సుందరయ్య 1 బ ధా, పరుచూరి కృష్ణయ్య 1 బ ధా 1 బొ గడ్డి పోలవరపు వీరరాఘవయ్యగారు ½ బ ధా, యలమంచిలి సుబ్బయ్య తండ్రి పద్దయ్య ½ బ ధా, తోపర్లి యజ్ఞనారాయణ ½ బ ధా యలమంచిలి భద్రయ్యగారు తండ్రి పర్వతయ్య ½ బ ధా కొల్లిపర పున్నయ్యగారు ½ బ ధా పోలవరపు సత్యనారాయణ ½ బ ధా యలమంచిలి బాపయ్య 1 బ.ధా, బొ గడ్డి, యలమంచిలి పెద్దయ్య ½ బ ధా వీరమూడ వేని రామశేషయ్య ½ బ ధా యలమంచిలి కోటయ్య ½ బ ధా. యలమంచిలి వెంకట్రామయ్య ½ బ. ధా యలమంచిలి లక్ష్మీనారాయణ ½ బ ధా యలమంచిలి రామమోహనరావు రూ 116/-, యలమంచిలి రామశేషయ్య 60/-, గూడాబాలంబోట్లు రు 10/-, రామశెట్టి భీమయ్య రు 4/-, అయిలూరి జాగేశ్వరరావు 8/-, మైనేని సుందరయ్య రు 8/-, యలమంచిలి సుబ్రహ్మణ్యంగార్లు రు 2/-.

ముసునూరులో యీ దిగువ విరాళాలు వేకరింపబడినవి:

దాసరి సుబ్బారావుగారు రూ. 50 దేవినేని కూటేశ్వరంగారు 50 వీరమూడవేని అంజయ్యగారు 30 సుగానాని అప్పయ్యగారు 10 రేగుల కృష్ణమూర్తిగారు 10 ఆర్. జి మోహనదాసు, అండ్ ఫ్రెండ్సు 15 స్కూలు వార్షికోత్సవములో ఫాన్సీడ్రెస్సు ప్రదర్శనం చేసిన విద్యార్థుల 8 సూట్లు 6-6-6 రేగుల సూర్యనారాయణగారు 5 దేవి నేని జాగర్లమూడిగారు 5 కె వి ఎల్. సత్యనారాయణగారు 2 దేవినేని సౌభాగ్యమ్మగారు 5 దేవరపల్లి వరసింహంగారు 5 దాసరి అంజనేయులుగారు 5 పసుమర్తి వెంకట్రామయ్యగారు 1 ముసునూరు బోర్డు హైస్కూలు విద్యార్థులు పరుష్టిగా 116 ఉపాధ్యాయబృందరు 25 ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయులు 8 యువజన కాంగ్రెసు కమిటి 5

కృష్ణాజిల్లా బోర్డు అధ్యక్షులు కొడాలి వెంకటరత్నంగారి ద్వారా ఆయా స్కూళ్ళ విద్యార్థులు, ఉపాధ్యాయులు వసూలుచేసి పంపించిన మొత్తములు

నూపిదేవి బోర్డు హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పదరు స్కూలు వార్షికోత్సవ సందర్భములో యిచ్చినవి రు 401-9-0, 10 బస్తాల ధాన్యము.

ఘంటసాల బోర్డు హైస్కూలు విద్యార్థులు ఉపాధ్యాయులు మొదటి దఫా యిచ్చిన రు 808-8-8 గాక, రెండవ దఫా పంపిన మొత్తం రు. 38-4-0

పెనమలూరు బోర్డు హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పంపినమొత్తం రూ 160-5-0

ఆరు తెగలపాడు బోర్డు హైస్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు పంపిన మొత్తం రూ 43-12-0

బందరు తాలూకా తిరకటూరు గ్రామస్థులు ఇచ్చిన విరాళము మొత్తం రూ. 200-0-0

ప్రగడ కోటయ్యగారి వసూళ్లు

చీరాల, ఏప్రిల్ 9 చీరాల, పేరాలలో నిన్న యీ క్రింది విరాళములు వసూలైనవి కావుల హరిప్రసాదరావుగారు రూ 116/-ఘంటా బాపనయ్యగారు రు 58/-పూటుకూరి రామయ్య శ్రేష్ఠిగారు రూ 50/- యీ విధులు చీరాల వియోజకవర్గములోపల గ్రామపత్రాలు ప్రారంభించి, వసూలించుటకు వినియోగించబడును

మదరాసు రాష్ట్ర క్షామ నివారణ నిధి

విరాళముల వివరాలు

ఏప్రిల్ 8 వ తేదివరకు మదరాసు రాష్ట్ర క్షామ నివారణ నిధికి విరాళములిచ్చిన దాతలు:

(1) గౌ॥ పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రధాని ఆహార వ్యవసాయనిధి నుండి రూ 200000-0-0
(2) భారత అధ్యక్షులు శ్రీ రాజేంద్రప్రసాద్ 1000-0-0
(3) డా॥ జాకీర్ హుసైన్-వర్ కార్ తాదాట్రస్టు తిరపున 25000-0-0
(4) ఘనత వహించిన శ్రీ శ్రీ ప్రకాశ 1000-0-0
(5) శ్రీ యస్ అనంతరామకృష్ణన్ 1001-0-0
(6) శ్రీ మంతేశ్వర గోపాలకృష్ణ ప్రభు 1000-0-0
(7) బందరు జాతీయులంక జిల్లా అప్పరేటర యూనియన్ అధ్యక్షుడు (బందరు) (8) శ్రీ వి శే తిరువేంకటాచారి. (9) శ్రీ జ్యోతి భూషణ్ సుప్తా. (చెరీ) 500-0-0
(10) శ్రీమతి కామినీదేవి (11) శ్రీ టి. పదాశివం, (12) శ్రీ జి యల్. మెహతా (చెరీ) 250-0-0
(13) శ్రీ రాధాకృష్ణన్ పెరుశెనమూపెల్లు సుంటూరు (14) కార్యదర్శి గుంటూరు మెడికల్ క్లబ్బు (చెరీ) 116-0-0
(15) ధన్నిరావల్ బిర్లాన్‌పోస్ మదరాసు 101-0-0
(16) కార్యదర్శి తిరువళ్లేలి సహకార కేంద్ర స్టోర్సు లిమిటెడ్ తూత్తుకుడి (17) మిసెస్ యస్ యస్. క్లబ్‌వాలా (18) ఫిరోజ్ నోగిక్లున్ వాలా, (19) స్వర్గీయ యస్. పి. క్లబ్‌వాల్ పెటిలెమ్మంటు ట్రస్టీలు (20) వ్యా ఇ జీ మూర్ ఐ సి ఎస్ (చెరీ) 100-0-0
(21) శ్రీ వి. నాగయ్య కాపూరు గుంటూరుజిల్లా 90-0-0
(22) ఏజెంటు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ విజయవాడ 58-0-0
(23) శ్రీ యస్. వి రామయ్యర్ 50-0-0
(24) శ్రీ శే భాస్కరన్ తంపన్ ఓట్టపాళెం 29-0-0
(25) శ్రీ శే రఘువాధన్ మైలాపూరు, (26) ఎవరెట్ యస్ డ్రంరైట్ న్యూఢిల్లీ, (27) శ్రీ పి అళ్వీద్ద వారాయణయ్య రాజోలు, (28) యజమాని జి రేంద్ర భాండ్రి రాజమండ్రి (చెరీ) 25-0-0
(29) శ్రీ టి శే రామానుజం కవి రాయర్ తిరువళ్లేలి 20-0-0
(30) శ్రీ మోహన్ చంద్రా, ఢిల్లీ యు పి 11-0-0
(31) శ్రీ టి పి కటార్ మదరాసు (32) శ్రీ టి వి. సుబ్రహ్మణ్యం కాయంబత్తూరు (చెరీ) 10-0-0
(33) శ్రీ శంకరన్ జాయర్ కొట్టాక్కల్ 5-4-0
(34) శ్రీ పి. ఏ కృష్ణమూర్ కడప, (35) శ్రీ పి యస్ పి మాధవరావు రేపల్లె, (36) శ్రీ ప్రత్తి సీతారామయ్య దుగ్గిరాల, (37) శ్రీ జొన్నలగడ్డ శ్రీ రామమూర్తి చేబ్రోలు గుంటూరుజిల్లా, (38) కుమారి రాణి తేవాలి, (39) శ్రీ పి వీరరాఘవన్ మదరాసు (చెరీ) 5-0-0
(40) శ్రీ వి శే కర్మ మదరాసు 1-6-0
(41) శ్రీ వి. యస్ ఆర్. ప్రసాద్ పెదపాళెం 2-0-0
(42) శ్రీ యస్. మధుసూధన్ రావు తేవాలి, (43) శ్రీ పి వి. కృష్ణమూర్తి తేవాలి, (44) శ్రీ పి వి. సూర్యనారాయణ శెట్టి కె. యస్, (45) శ్రీ కియాన్ ప్రకాశ్ న్యూఢిల్లీ, (46) శ్రీ ఏ. యస్. మణ్ణి మదరాసు (చెరీ) 1-0-0
(47) శ్రీ పి. కుప్పుస్వామి సేలం 8-0-0

ఇప్పటికి మొత్తం రూ. 282526-2-0

రాష్ట్ర క్షామ నివారణ నిధికి విరాళం

ది 11-4-52 తేదీ రాత్రి మద్రాసు న్యూఎలిఫిన్‌స్టన్ థియేటరులోమద్రాసు గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ్ 'రిలీఫ్' చిత్రానికి ప్రారంభోత్సవం చేశారు ఆ తొలిప్రదర్శనానికి వచ్చిన ఆదాయాన్ని థియేటరు యజమానులు, చిత్ర నిర్మాతలూ కలిసి, మద్రాసు రాష్ట్ర క్షామ నివారణనిధికి విరాళంగా యిచ్చారు ఆ సందర్భంలో శ్రీ శ్రీ ప్రకాశ్ అమెరికనుల సేవాధర్మాన్ని ఉగ్గడించుతూ ఇలా అన్నారు:

"ఆస్వాంతరాష్ట్రంలోని వెనుకబడిన జాతులకు అమెరికన్ మిషనరీలు చేసిన సేవను నేను కళ్లారా చూచాను. కొండలలోకి, గుట్టలలోకి దుర్గమారణ్యాలలోకి చొచ్చుకుపోయి, పాఠశాలలూ ఆసుపత్రులూ నిర్వహించి, ఆ ప్రాంతాల ప్రజానీక

క్రీడా రంగం

పెనుగొండ బాడ్మింటన్ టూర్నమెంటు

మూడుచేసు, ఏప్రిల్ 9 నిన్నటి నుంచి పెనుగొండలో ఏ ఫ్రెండ్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాడ్మింటన్ (ఫైన్స్) గోల్డు మెడల్ టూర్నమెంటు ప్రారంభమైనది. నిన్నటి ఆట ఫలితాలు ఈవిధంగా ఉన్నవి

హనుమంతరావు మెమోరియల్-ఎ జట్టు (అత్తిలి) భీమవరం బాడ్మింటన్ ఫైన్స్‌తో ఓడించింది ఎ ఎస్ రాజా జట్టు (ఆలమూరు) ఎలూరు ఫ్లయింగ్ కలర్స్ జట్టును ఓడించింది. వేల్పూర్ కైహింద్ జట్టు ఆకేపాడు అయ్యన్న మెమోరియల్-బి జట్టును ఓడించింది.

గుడివాడమున్సిపల్ హైస్కూల్ ఆటల పోటీలు

గుడివాడ, ఏప్రిల్ 7 నిన్న గుడివాడ మున్సిపల్ హైస్కూలు వారి క్రీడోత్సవం పండర్పంలో జరిగిన ఆటల పోటీలలో హుస్సేన్ అహమ్మద్ ఆల్ రౌండ్ ఛాంపియన్ గౌరవాన్ని పొందినాడు. ఇతడు ఇటీవల కోకినాడలో జరిగిన అంతర్ జిల్లాల పోటీలో రెండవ ఛాంపియన్‌గా నిర్ణయమయినాడు. ఇతడు లాంగ్ జంప్, 100 గజాల పరుగు, హర్డిల్స్ పోటీలలో మొదటివాడుగా వచ్చాడు

సీనియర్స్, జూనియర్స్ పోటీలలో ఒక్కొక్క ఆటలో మొదట వచ్చినవారి పేర్లు ఇవ్వబడినవి.

లాంగ్ జంప్ - హుసేన్ అహమ్మద్ (సీ), జి గోపరాజు (జూ), హైజంప్ - మహమ్మద్ ఇస్మాయిల్, వి. వెంకటేశ్వరరావు; షెడ్యుగుడు- యువ్. కోదండరామయ్య, యం. వి ప్రభాకరరావు (సీ), వి శివశేషరావు, హెచ్. శ్రీరామమూర్తి (జూ).

సీనియర్స్ బాల్ వాల్‌లో ఎ శ్రీనివాసరావు, జూనియర్స్ షాట్ పుట్‌లో టి జాన్కీశ్వరరావు మొదటి వారుగా వచ్చారు. సీనియర్స్ వారి బాల్ యం యస్ ఆర్ అంజనేయులు, ఎస్ వెంకటేశ్వరరావు, పుట్ బాల్‌లో యల్ లవరాజు, వి వి ఆర్. గోపాలాచారి గెలిచారు.

బాలికల పోటీలలో రింగ్ టెన్నిస్ స్కిప్పింగ్‌లలో ఎం. రంగనాయకమ్మ గెలుపొందింది. (స్వ వి)

గణపవరం బాడ్మింటన్

గణపవరం, ఏప్రిల్ 8 పూలూరు జిల్లా తాలూకా గణపవరం గ్రామంలో మార్చి 31 వ తేదీ మొదలుకొని ఏప్రిల్ 6-వ తేదీవరకు శ్రీ రంగయ్య నాయుడుగారి అధ్యక్షతన బాడ్మింటన్ పోటీలు జరిగినవి. గెలిచినవారికి బహుమతులు ఇవ్వబడినవి.

సింగిల్స్‌లో శ్రీ రంగయ్యనాయుడు, డబుల్స్‌లో ఎ. తిరుమలరావు, పార్టనర్, ఫుల్ కోర్టుపోటీలో శ్రీ రంగయ్య నాయుడు పారితోషికం గెలుపొందాడు. (ఒ వి)

మద్రాసు బాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీ

మద్రాసు, ఏప్రిల్ 11 చెన్నపురి ఆంధ్రమహాసభ (గ్రౌండ్స్)లో ఈవేళ జరిగిన మద్రాస్ స్టేట్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ఆటలఫలితాలు యీ విధంగా ఉన్నవి

పెపోలియన్ క్లబ్ (బి) విజయ భారతీక్లబ్ (బి) వి (29-11, 22-15) వివేకానంద క్లబ్ కార్పొరేషన్ ఉద్యోగుల జట్టునూ (29-25, 29-8) పరస్వతీ రిక్రియేషన్ క్లబ్ జి టి ఎఫ్ టిక్ ఎ పోలీసు యన్ నూ (31-22, 29-19, 29-8), మూస్టర్ బాడ్మింటన్ క్లబ్బు పుదుప్పేట్ యంగ్ మెన్స్ క్లబ్బు 'బి' జట్టునూ (29-7, 29-20), హుసైన్ బాడ్మింటన్ క్లబ్ మద్రాసు తపశ్చరిక్రియేషన్ క్లబ్బునూ (29-21, 29-11) ఓడించినవి స్టీలెస్ స్పైన్స్ జట్టు పెరల్స్ జట్టుమీద వాకోవర్ చేసింది

జట్ బోల్ కప్ ఫుట్ బాల్

మద్రాసు, ఏప్రిల్ 11 జట్ బోల్ కప్ ఫుట్ బాల్ టూర్నమెంటు మొదటి రౌండ్ ఆటలు రెండు పేడిక్కడ ఎస్ ఐ ఎ ఎ గ్రౌండ్సులో జరిగినవి బింబోప్పోర్టుక్లబ్ యంగ్ మెన్స్ క్లబ్బును ఓడించగా (8-0), పచ్చయ్యప్పాస్ క్లబ్బు, మిలర్వాక్ క్లబ్బు డ్రా చేసినవి (1-1)

ఇంగ్లండుకు మరొక భారతీయ క్రికెట్ ఆటగాడు

కలకత్తా, ఏప్రిల్ 11. బ్రిటన్‌లో పర్యటించటానికి వెడుతున్న భారతీయ క్రికెట్ జట్టులో 17 వ వాడుగా డి కె గైక్వాడ్‌ను పంపటానికి ఇండియా క్రికెట్ కంట్రోలుబోర్డు నేడు అంగీకరించింది ఈ జట్టు ఏప్రిల్ 21 వ తేదీన కలకత్తానుంచి బ్రిటనుకు బయలుదేరుతుంది.

కలకత్తా విద్యార్థి కొత్తరికార్డులు

కలకత్తా, ఏప్రిల్ 10 కలకత్తా రంగనాథ కాలేజ్ విద్యార్థులాచాంగ్ గీ (19 సంలు) కలకత్తా యూనివర్సిటీ వారు వ్యాయామక్రీడలకు ఏర్పరచిన ప్రత్యేక సిల్వర్ ట్రాండర్డ్ బహుమతిని పొందినాడు. 15 సంలు కిందట ఏర్పాటు చేసిన ఈ బహుమతిని పడచిన బాలుగు సంలలలోనూ ఎవ్వరూ గెలవలేకపోయారు పోటీలలో గీ స్థాపించిన రికార్డులు అద్భుతంగా ఉన్నవనీ, అమెరికన్ యూనివర్సిటీల రికార్డులతో పరితూగుతున్నవనీ యూనివర్సిటీ స్పోర్ట్స్ ఆఫీసరు డి కె చౌదరీ అన్నారు

గీ స్థాపించిన రికార్డులు ఈవిధంగా ఉన్నవి:- 100 గజాల పరుగు—11 సెకండ్లు; షాట్ పుట్ 25 అడుగులు; బ్రాడ్ జంప్-18 అడుగులు; జావెలిన్ త్రో-125 అడుగులు; అర మైలు పరుగు 2 నిమిషాల 8 సెకండ్లు.

గీ బరువు దాదాపు 11 స్టోన్లు.

ఆఫీసు ఉద్యోగి...

యంత్రం దగ్గిర శ్రామికుడు ఒళ్లు దగ్గిర పెట్టుకు పని చెయ్యాలి అలాగే ఫైళ్లు, అంకెలు, ఉత్తరాలు, వీటితో కొట్టుకునే ఉద్యోగి కూడా.

మన శరీరం అనే యంత్రం అలసిపోయినప్పుడు, చేస్తున్న పని పైకం పీరనిస్తుంది తప్పులు రావడానికి అవకాశం ఎక్కువవుతుంది.

రోజాకి రెండు సార్లు పనివేళలో టీ తీసుకుంటే, అలసట పోగొట్టి కొత్త ఉత్సాహాన్నిస్తుంది అందువల్ల ఉద్యోగి చేసే పని మెరుగ్గా ఉంటుంది ఆఫీసుకి కూడా అది లాభదాయకం

ఒక క్రమపద్ధతిలో టీ సరఫరా చేసేందుకు కార్యాలయాలకు కావలసిన సహాయం 'సెంట్రల్ టీ బోర్డు' నంతో మంతో చేస్తుంది.

టీ

కంగతి ఉద్యోగికే తెలుసు

ఇటలీ "టి" బోర్డువారివల్ల ప్రచురింపబడినది.

శిక్షతగ్గింపు

మదరాసు, ఏప్రిల్ 9 అప్పెలెంటులేలు జిల్లా నివాసి పళనియాండి అను నతడు తల్లిని హత్య చేశాడనే అభియోగమునకు సేలం సెషన్సు జడ్జి ఆరేళ్లకు యావజ్జీవ శిక్ష విధించారు ముద్దాయి, భార్య తల్లి తరుచుగా కోట్లాడుతూండడం భరించలేక ఆటికొట్లాటలను తుదముట్టించాలనియెంచి ముద్దాయి మొదటభార్యను తరువాతి తల్లిని కత్తితో పొడిచాడనిన్నీ భార్య మాత్రం బ్రతికి తల్లి అపోటువల పెంటనే చనిపోయిందని ప్రాసిక్యూషను తరపున తెలియజేయబడింది హైకోర్టులో జస్టిస్ గోవిందమీనన్, జస్టిస్ నాగార్జున అపీలును విచారణ చేసి నేరం జరిగిన పరిస్థితులు బట్టి ముద్దాయికి యావజ్జీవ శిక్షవిధించడం ఎక్కువగా తోచుచున్నదని అభిప్రాయం తెలుపుతూ శిక్షను అయిదేళ్ళకు తగ్గించారు. శ్రీ వై. రామిరెడ్డి గారు అడ్వకేటు ముద్దాయి తరపు వాదించారు

ఉద్యోగుల జట్టునూ (29-25, 29-8) పరస్వతీ రిక్రియేషన్ క్లబ్ జి టి ఎఫ్ టిక్ ఎ పోలీసు యన్ నూ (31-22, 29-19, 29-8), మూస్టర్ బాడ్మింటన్ క్లబ్బు పుదుప్పేట్ యంగ్ మెన్స్ క్లబ్బు 'బి' జట్టునూ (29-7, 29-20), హుసైన్ బాడ్మింటన్ క్లబ్ మద్రాసు తపశ్చరిక్రియేషన్ క్లబ్బునూ (29-21, 29-11) ఓడించినవి స్టీలెస్ స్పైన్స్ జట్టు పెరల్స్ జట్టుమీద వాకోవర్ చేసింది

గుడివాడ కైకలూరు తాలూకా గ్రామాలచెర్వులకుమంచినీటిసప్లై

ప్రభుత్వాధికారులఉత్తర్వు; కృష్ణలోనీరుతక్కువగా ఉందనిపొదుపుగావాడుకోవాలనిప్రజలకుసలహా

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 10: గుడివాడ కైకలూరు తాలూకాలలో నీరు లేని గ్రామాలకు నీరు వదలటానికి ఉత్తరువులు చేశారని కృష్ణా (తూర్పు) ఎక్సిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కృష్ణమూర్తి అయ్యర్ తెలియజేశారు. కృష్ణానదిలో క్రిందటి ఏడు పరవళ్ళు పెరిగిందుకు 600 ఘన అడుగుల ప్రవాహముండేదని, ప్రస్తుతం 250 ఘన అడుగుల ప్రవాహంలోకి వచ్చిందని అందువల్ల నీటి ఎద్దడి తప్పనిసరి అని అన్నారు ఇంకా ఇలా వివరించారు కృష్ణలో నీరు తక్కువ వుంటున్నా పుయ్యూరు చెరువుతోటలకు నీటిని సంపకతప్పదు ఇదిగాక కైకలూరు ప్రాంతంలో అదనంగా వేసినవరి పేల ఎకరాల బాగుపడటంకు, మెరక పడ ప్రదేశంలో ఏలూరు కాలవకు నీరు వదలాల్సి వచ్చింది. మెరక కాలవకు నీటిని పారించటానికి, తుమ్మిరు లేని కాలంలో, పల్లపు కాలవలకు నీటిని ఆపక తప్పదు అందువల్ల కొన్నిప్రాంతాలకు చెరువుల నీరు సరంగాలలో అందలేదు. అదీగాక, మంచినీటి చెరువులను పిల్లి పెసరచేల తడుపుకు వాడకుండా రైతులు జాగ్రత్త పడటం అవసరం. నీటిని లిరుపయోగం చేయటం వల్ల కొన్ని కొన్ని కాలవలకు రెండు మూడు పార్లు నీటిని వదలాల్సి వచ్చింది శ్రీకృష్ణలో పుష్కలంగా నీరు ఉంటే, ఎన్ని పార్లు నీరువదిలినా భరవాలేదు మామూలుగా ప్రతి ఏడూ ఏప్రిల్ 15 వాటికి కాలవలను కట్టేయటం జరిగేది. కాని ఈ ఏడు, కొల్లేరు తగ్గి సముద్రపు ఎత్తు ఎక్కువ కావటం వల్ల కైకలూరులో దాళ్వాపంట చేలకు ఉప్పునీటి పోటు తగిలింది. ఆ ఉప్పుదెబ్బను పోగొట్టటానికి మంచి నీటిని బాగావదలాలి. అంటే తరిగి మెరక కాలవఅయిన ఏలూరు కాలవకు నిండా నీరు వదిలాల్సివస్తుంది. అంటే కాలవల్ని ఏప్రిల్ నెలాఖరు దాకా కట్టివేయటం సాధ్యపడదు ప్రజలు నీటన్నిటిని గమనించి ఓపిక పట్టాలి

భీమవరం తాలూకాలో దాళవాపంటకు దెబ్బ

భీమవరం, ఏప్రిల్ 9 ఈతాలూకా రైతు కాంగ్రెసు కార్యదర్శి దోనిపూడి నారాయణ మూర్తిగారిల్లా వ్రాశారు భీమవరం తాలూకాలో పరిశీలించాడు గ్రామములోని, సి ఏ డి కంపనీ తాలూకు 1500 యకరములు, సొసైటీ భూములు 1000 యకరములు, బొండాడ, సిపలి, కాళ్ళ, దొడ్డవరూడి గ్రామాల తాలూకు రమారమి 8000 యకరములలో యున్న దాళవాపన్నములు సుమారు నెలరోజులు మంచి నీరు లేక పోవుట చేమలమల మాడి పోవుచున్నవి మురుగునీటి ఆధారమున సాగుచేసిన భూములు, మురుగు కాలువలలో నీరు లేకపోవుటచే పూర్తిగా ఎండి పోయినవి మోగల్లు, జక్కరం పగయారా గ్రామాలలోని పన్నాలుఎండి పోవుటచే, కోడి పశువులకు వేయుచున్నారు. మురిగినీటి వదర్లు యుండి శెలవులేని సాగుచేసిన రైతులు కొందరు అక్కడక్కడా అతి కష్టం మీదను సస్యాలు చావకుండా కాపాడుచున్నారు. అటి చెలకు పిపాలీలు కట్టుదురనే భీతితో రైతులు యున్నారు భీమవరం తాలూకాలో దాళవా పన్నాలు నీరులేక పోవుటవల్లను, రైతులకు రమారమి 8 లక్షల రూపాయలు నష్టముండును, పండవలసిన పంట ఎండిపోయి సుమారు 120 వేల యింపీరియల్ మణుగుల దాళవా ధాన్యంనష్టమై పోయింది

పొన్నేరితాలూకాలో కరువుస్థితి

మద్రాసు, ఏప్రిల్ 10 పొన్నేరి తాలూకా కాంగ్రెసు పక్షీయుడు ఇ వేణుగోపాలరెడ్డిగారు ఇల్లా వ్రాశారు చిత్తూరుజిల్లా పొన్నేరి తాలూకా మదనంచేరి, తొండికుళి, చిరువాడి, అంబలకొండ, పెల్వాయ్, వరదయ్యపాలెం, మల్లవారిపాలెం, చిలుమత్తూరు, కరిపాక్కం మొదలైన గ్రామాలు 6 ఏండ్లుగా వర్షాభావంవల్ల కరువుకు గురి అయాయి కొన్ని గ్రామాలలో త్రాగ నీరుకూడా లేదు కొందరు పనిపాటులకోసం చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు పోతున్నారు.

కనుక ఈ తాలూకానుకూడా కరువు ప్రాంతంగా ప్రకటించి, అక్కడమాదిరిగానే కరువు నివారణపనులు, సహాయపు చేర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

మార్కాపురం, కంభం తాలూకాలస్థితి

మార్కాపురం, ఏప్రిల్ 8 కంభం మార్కాపురం తాలూకాల పరిస్థితి ఏమీ బాగుపడలేదు. ఈరెండు తాలూకాలలోనూ నీటి ఎద్దడివున్నది. వివిధ సహాయ కార్యాలూ త్వరగా జరిపించటానికీ, పాటకజవానికి పనులు కల్పించుటలోనూ అధికారులు శ్రద్ధ తీసుకొంటున్నారు మార్కాపురం తాలూకాలో రూ. 1,83,000/-ల మేరకు 23 కోర్డు పనులు మంజూరు అయాయి ఈ పనులలో 7,875 మందికి పని లభించింది మైనర్ ఇరిగేషన్ పనులకు రూ 31,850/-లు మంజూరు చేశారు ఈ పనులలో 2010 మందికి పనిలభించింది కంభం తాలూకాలో రూ. 28,000/-ల మేరకు పనులు జరుగుతున్నాయి గ్రామాలకు నీటి సరఫరా చేసే స్కీములు క్రింద 16 పనులు మార్కాపురం తాలూకాలోనూ, 25 కంభం తాలూకాలోనూ జరుగుతున్నాయి. వీటివల్ల 5000 మందికి పని లభించింది. ఈస్కీములక్రింద ఇంకా 87 పనులు మంజూరు కావలసివుంది

మార్కాపురం తాలూకాలో 12 గ్రామాలకూ, కంభం తాలూకాలో 16 గ్రామాలకూ శిస్తు రెమిషనులు ఇచ్చి పట్టా ఉత్తరువులు వచ్చాయి. గంజి కేంద్రాలు ఎక్కువ చేసేందుకూ, పశువుకేంద్రాలు ఏర్పాటు చేసేందుకూ ప్రతిపాదన జరుగుతున్నదని ఆర్ డి ఓ తెలిపారు.

పులివెందుల క్షామనివారణసంఘ సమావేశం

కడప, ఏప్రిలు 8 పులివెందులక్షామ నివారణసంఘ సమావేశం ఇటీవల తాసిల్దారు సి. జి నరసింహమిశ్రీగారి అధ్యక్షతన జరిగింది. చవకధరల డిపోలు, గంజికేంద్రాలు ఎక్కువ చేయాలనీ, పాటకజవానికి పని కల్పించేందుకు పిలైనన్ని రోడ్డు పనులు ప్రారంభించాలనీ, నూతులు లోతు చెయించాలనీ అభిప్రాయాలు వెల్లడింపబడినవి ప్రస్తుతం 180 నూతులను లోతు చేయవలసివున్నదని అధ్యక్షుడన్నారు.

సగిలేరు ప్రాజెక్టుపని త్వరలో ప్రారంభం

కడప, ఏప్రిల్ 8 దిగువ సగిలేరు ప్రాజెక్టు తాలూకు మట్టిపని త్వరలో ప్రారంభమవుతుందనీ, దీనివల్ల సుమారు 4000 మందికి 6 నెలలపాటు పనిదొరకుతుందనీ జిల్లాకలెక్టరు బి జేకొండల మూర్తిగారు తెలిపారు గంజికేంద్రాలలో ఇస్తున్న గంజి బాగానే వుంటున్నదనీ, గవర్నరుకచ్చి వెళ్ళడంతోటే గంజిరకం మారిందనడానికి ఆధారం లేదనీ అన్నారు.

పుత్తూరులో నీటియెద్దడి

పుత్తూరు, ఏప్రిల్ 10: పుత్తూరులో త్రాగునీటియెద్దడి నివసిస్తున్నది పీథులలోని బావులలో స్థానికపంచాయతీ బోర్డువారు పూడికలు తీయిస్తే కొంత వరకు నీటియెద్దడి తీరగలదు

బ్రాడ్దుటూరులో నీటికి కటకట

బ్రాడ్దుటూరు, ఏప్రిల్ 9: కొంతకాలంనుంచి యీ వూరులో బొత్తిగా మంచినీళ్లు దొరకడం లేదు. కుళాయిలదగ్గిర తెల్లవారు జాము నుంచి బిందెలు పెట్టుకుని పడికాపులు పడి వుంటున్నారు.

యీవిషయంలో తక్షణతీసికోవాలని, యిందుకు కారణాలు అన్వేషించమని, వల్లంకొండు ఆదినారాయణ, పాపా వెంకటసుబ్బయ్య, జనాబ్ షేక్ హుస్సేన్‌సాహెబ్ గార్లను ఒక కమిటీగా మునిసిపల్ వైస్ చైర్మన్ పాణెం యర్రమునిరెడ్డిగారు నియమించారు కమిటీ విచారణచేసి, వాటర్ వర్క్స్ సూపరింటెండెంటు. సూపర్ వైజర్ అలత్యమే యిందుకు కారణమని తెలియచేసినట్లు తెలుస్తున్నది (స్వ వి.)

గుత్తి, ఉరవకొండ, కళ్యాణదుర్గం తాలూకాల స్థితి

గుంటకల్లు, ఏప్రిల్ 6 గుత్తి తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి ఇల్లా వ్రాశారు: గుత్తి, ఉర్వకొండ, కళ్యాణదుర్గం తాలూకాల్లో ఇంతవరకు శిస్తు వసూళ్లు నిలుపుచేయలేదు తక్కావి మొదలగునవి సౌకర్యాలు గావింపలేదు క్షామనివారణ పనులు ప్రారంభింపలేదు పరిస్థితులు విషమించకముందే ప్రజలయొక్క దీనావస్థను పారద్రోలడానికి తగిన ఏర్పాట్లుచేయడం అధికారుల విద్యుక్తధర్మం గ్రామాల్లో ప్రజలు దూరప్రదేశాలకు పోనివ్వక ఆయా గ్రామాల్లో పనులు కల్పించి జీవనాధారం కల్పించాలి విద్యుద్భక్తి అనుకూలాలు ఉన్నచోట్ల చుట్టుపట్ల రైతులకు విద్యుద్భక్తి విరివిగా సరఫరాచేసి అధికాహారోత్పత్తికి కుటీర పరిశ్రమలకు తగిన ప్రోత్సాహమివ్వాలి.

క్షామనివారణతో ఒక ప్రభుత్వము పైకెగాకుండా ప్రజలకు ప్రాతినిధ్యం వహించిన వివిధ సంస్థలపైన గూడా గురుతరమైన బాధ్యతయున్నది. ప్రభుత్వానికి అధికారులకు విజ్ఞప్తులు సమర్పించడం, ఫిర్యాదులు చేయడం, సంప్రదింపులతో తమపని తీరినట్లు గాకుండా ఓపినంతమట్టుకు తమ యావద్భక్తిని వినియోగించి క్షామనివారణకు పాటుబడడం సంస్థల నాయకుల ముఖ్య కర్తవ్యం.

ప్రభుత్వంగూడ గమనించవలసిన విషయం ఒకటుంది. క్షామనివారణకై ఏర్పాటుచేసిన సంఘాల్లో స్థానికరంగాలకుగాని, సంస్థలకుగాని ప్రవేశమివ్వటంలేదు. ప్రభుత్వం వీటి సహాయాన్ని పొందటానికి ప్రయత్నించేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను.

హైదరాబాద్ కోయజాతి వారికి జీవనోపాధులు

25 లక్షల రూపాయలుమంజూరు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, ఏప్రిలు 11: అడవిజాతుల వారైన కోయవాండ్లకు, గోండులకు సుమారు 7 లక్షల మందికి స్థిరావాసములను జీవనోపాధులను కల్పించుటకై హైదరాబాదు ప్రభుత్వము రూ 25 లక్షలు ఖర్చుపెట్టుటకు నిశ్చయించింది. కోయవాండ్లు, గోండులు, లంబాడీలు, చెంచువాండ్లు మున్నగు అటవిక జాతులవారికి వరంగలుజిల్లాలో వ్యవసాయానికి భూములు ఇవ్వడం జరుగుతుంది అందుకొరకే వరంగలుజిల్లాలోని పాఖాలు, చెరువు, లంకవరము చెరువు, రామప్పచెరువు, మరమ్మతు చేస్తారు

ఈ చెరువుల మరమ్మతులకై రూ 25 లక్షలు వెచ్చింపబడును 1650 కోయ కుటుంబములకు పైకెత్తిన తోటకముల తీరములందు నివాసములు చూపబడెను ఈ చెరువులను మరమ్మతుచేసేయెడల 13,600 యకరముల భూమి పారులోనికి రాగలదు ఈభూమి పదరు కోయకుటుంబాలకుపంచియివ్వబడును ఇది గాక 4 వేల యకరాల అడవిని చేదించడమైనది. ఈ భూములను వ్యవసాయంకోసం కోయవాండ్లకు యివ్వడమునకు వీళ్లు కొత్తపురం ఉండుటకై కుర్రిమైన యిండ్లు నిర్మింపబడినవి ఇటువంటిపల్లెలు కొన్ని కొత్తగా తీర్చి దిద్దినట్టుగా ఏర్పాటుచేశారు ఒక పల్లె పేరు "అశోకనగరు" 80 యకరాల ప్రదేశంలో 220 కోయకుటుంబాలకు నివాస మేర్పరచబడెను. వీరు ఇదివరకు అడవిలో 12 ప్రాంతాలలో చెల్లాచెదరుగా ఉండేవారు. ఈ కొత్తపల్లెయందు వారి యిండ్లచుట్టును కూరగాయలతోటలు వేయబడియున్నవి మిరపకాయలు, బద్దలి మొదలైనవి పెంచబడుతున్నాయి. గాంధిమహాత్ముడు బోధించిన గృహపరిశ్రమలు వీరికి నేర్పబడుతున్నాయి ఒక్కొక్క కోయ కుటుంబమునకు 8 యకరముల పల్లంభూమి 6 యకరముల మెట్టభూమి చొ॥ యివ్వబడును. ఆశోకనగరువంటి పల్లెలు వరంగలు జిల్లాలోడు కరీంనగరు జిల్లాలోను నెలకొల్పబడెను. యల్లాండులోను ములుగులోను 25 వేల యకరాల భూమి 2500 కోయ కుటుంబాలకు పంచి యివ్వబడెను చాలామంది కోయవాండ్లు పోలీసుశిక్షణలో చేర్చుకొ బడుతున్నారు అడవిలో కాపలా దార్లుగాను, మ్యాలుఉపాధ్యాయులుగాను, గ్రామోద్యోగులుగాను నియమింపబడుచున్నారు

మహబూబు నగరు జిల్లాలో అమరాబాదుఅడవులందు నివసిస్తున్న చెంచుకుటుంబాలకు కూడా యీ విధంగా నే ఆవాస సౌకర్యాలు కల్పించ బడుతున్నాయి. చెంచు కుటుంబాలు పనుస్థీ వ్యవసాయం చేయడానికి ఏర్పాట్లు ప్రభుత్వంచేయ దలంచి యున్నాది లంబాడీలుఅనబడేజాతివారుముఖ్యంగా పశువులుమందలను పెంచుతూ ఉంటారు పిల్లలుకూడా స్థిరవాసములుఉపాధులు కల్పింప బడుతున్నాయి

వీళ్లు కూట్లాడే భాష పేరు "బంజారా" అంటారు ఈ భాషకు లిపిఅనేది లేదు భాషకు ప్రాతిఅక్షరాలు కల్పింపబడినవి అట్టి లిపితో 6 వాచక పుస్తకాలు అచ్చువేయబడినాయి.

గోండు లనబడే మరొక తెగవారు విశేషంగా మరాట్వాడాలోను తెలంగాణాలోను నివసిస్తూ ఉంటారు. వీళ్ళకు కుల పెద్దలు చెప్పినదే న్యాయ శాసనంగా ఉంటుంది అందువల్ల వీళ్లకు పంచాయితీలు ఏర్పాటు చేయబడినాయి 1,60,000 యకరాల భూమి యీ గోండ్లకు పంచిపెట్టబడింది. వీళ్లల్లో భూమిపతులు స్థిరాస్తులు అనేవి చాలా మందికి యిదివరకు లేవు.

అటవిక జాతులవారిని ఉద్ధరించడం కోసం 9 ప్రణాళికలు అమలుపరచబడినవి. వారికి కావలసిన వైద్యసహాయ సౌకర్యాలు ఏర్పాటు చేయడం, వ్యవసాయములో తర్ఫీదుయత్నం చేయడం, వారికి కావలసిన విత్తనాలు ఎరువులు సప్లయి చేయడం, యీ మొదలైన స్కీములు అమలు జరుపబడుతున్నవి అటవిక జాతులకొరకై యీ క్షేమాభ్యుదయ పథకములను అమలు పరచుటకై ప్రభుత్వము రూ 2 లక్షలు మంజూరు చేసింది

హైదరాబాదు నగరంలోని వారి జనులను వృద్ధిలోనికి తెచ్చుటకై ప్రత్యేకంగా కొన్ని పథకములను ప్రభుత్వము తయారుచేసింది ఈ షెడ్యూల్డు కులాలవారికై వినియోగింపబడే నిధి తమ ప్రత్యేకంగా ఒకకోటి రూపాయల ట్రస్టునిధిని హైదరాబాదు గవర్నమెంటు ఏర్పాటు చేసివారు

అటవిక జాతులవారికి యివ్వబడిన భూములలో కొంతభూమి సొంత వ్యవసాయం చేయనటువంటి గైరు హాజరు భూహ్యాములద్వారా యున్నది భాగట్లు, ఎద్దులు, ఎరువులు వగైరా కొనుక్కొనుటకు వారికి అప్పులు యివ్వబడుతున్నాయి అడవులను కొట్టడం రోడ్డువేయడం, మొదలైనపని పాట్లు వారికి కల్పింపబడుతున్నాయి.

పాఖాల తిరుగ ప్రాంతములో పర్యాపూరు (దీనికి కొత్తపేరు వల్లభావగరం), పట్టివాగు, అమీనుబాదులోను, ములుగు ప్రాంతంలో పాస్తాపూరాయి, తాడూరు, జాకరం అను ఊళ్ళల్లోను, యల్లాండూ ప్రాంతంలో సుడిమళ్ళ పాల్వంచన, కొర్లా, అళ్వారావుపేట ప్రాంతాలలోను యీ అటవిక జనావాసను ఏర్పాటుచేయబడినవి. యల్లాండు తాలూకాలోను ములుగు తాలూకాలోను గత 2 సం॥ లలోను 25 వేల యకరాల భూమి 2 వేల కుటుంబములకు పంచి యివ్వబడెను వారికి యిండ్లు కట్టుకొనుటకు కలపరెల్లు వగైరా ఉచితంగా యివ్వబడెను. పశువులను ఉచితంగా మేపుకొనుటకు అనుమతి యివ్వబడింది. పెద్ద వాండ్లకు విద్యాబోధన గృహపరిశ్రమలలో శిక్షణ యీ విధముగా వారి అభివృద్ధికి అవకాశాలు కల్పింపబడుతున్నాయి గోదావరీ నదీ ప్రాంతాలలో ఉండే కోయల యొక్క కొండ రెడ్లయొక్క స్థితి మరీ అధ్వాన్నంగా ఉంది

వీండ్లను సందర్శనచేసి యిదివరకటి పత్రికలు అనేక పరకులను వారిపద్దనుంచి అతిచాకగా పేకరిస్తున్నారు. అందుచేత గోదావరీతీర ప్రాంత సహకార గ్రామోద్ధరణ సొసైటీ ఒకటి కొత్తగా నెలకొల్పబడింది ఈ సొసైటీలో 500 మంది అడవిజాతులవారు మెంబర్లుగా ఉన్నారు అడవులలో లభించే వస్తు సంపత్తిని కంట్రాక్టుపద్ధతిగా యీ సొసైటీలోనివారు వినియోగించుకుంటారు

బోరంగాబాదులో భిల్లుల విద్యాభివృద్ధి స్కీము, ఆదూరాబాదులో 4 వేల కెంచుల నివాసౌకర్యముల స్కీము గవర్నమెంటువారు ప్రారంభిస్తారు. 3 వేల యకరాల అటవిపాయభూమి విరికై ప్రత్యేకింపబడును నరసంగలుజిల్లాలో మహబూబాబాగు తాలూకాలో తురూరులో లంబాడీల అభివృద్ధిస్కీము ప్రారంభింపబడినది అదీలాబాదుజిల్లాలో 1,60,000 యకరాలు గోండ్లకు పట్టాలమీద యివ్వబడెను గోండ్లజాతిలోని సగంవంతు జనాన్ని యీరీతిగా వ్యవసాయదార్లుగా చేయడమైనది

హైదరాబాదు రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలవారు (హరిజనులు) 31 లక్షలున్నారు. అస్పృశ్యత అనేది ఏ విధంగాను అమలులో ఉండకూడదని నిషేధింపబడింది షెడ్యూల్డు కులాల వారి అభివృద్ధికై ఏర్పాటుచేయబడిన రూ 1 కోటి నిధికి ఒక పరిపాలక మండలి ఏర్పాటు చేయబడింది ఈట్రస్టీల బోర్డులో 7 గురు అధికారులు 14 మంది అనధికారులు మెంబర్లుగా ఉన్నారు. ఈ పరిపాలక మండలికి ముఖ్యమంత్రి అధ్యక్షుడు. 1951 సం॥లో విద్యార్థి సహాయ పథకములు 52 ఏర్పాటుచేయబడెను వీనికొరకు రూ. 10 లక్షలు మంజూరు చేయబడెను. ఈ మొత్తము 25 వేలమందివిద్యార్థులకు ఇవ్వబడెను. షెడ్యూల్డుకులాల అభ్యుదయము కరీంనగరు, మేడక్, నాందెడ్, పర్భాణీ, గుల్బర్గా బీదార్ అనే అరుజిల్లాలో ఉపక్రమింపబడింది రు. 52 లక్షల మూలనిధితో గ్రామోద్ధరణ నిధి ఏర్పాటు చేయబడింది పై వివరములన్నియూ హైదరాబాదు ప్రభుత్వ ప్రచారశాఖ వారు చేసిన ప్రకటించారు.

పోలీసు డిపార్టుమెంటు

(ఫైర్ సర్వీసుశాఖ)

వేలం ప్రకటన

ఫైర్ టెండర్ MSC 8089, V-8 ఫోర్డు 1942 మాడెల్ యున్ను, అంబులెన్సు MSC 7408, షెవర్‌లెట్ 1942 మాడెల్ యున్ను మద్రాసులో ఫైర్ స్టేషను వద్ద 1952 ఏప్రిల్ 15 ఉ. 10 గం.లకు బహిరంగ వేలమువి అమ్మబడును. ఇతర వివరములును, అమ్మకపు షరతులను దిగువ సంతకముదారునికి అందుబాటులో ఉండగలవు

యం యస్ యస్ హాలోజ్లు, పబ్లిక్ ఆఫీసరువద్దనుంచిగాని పొందవచ్చును.

సి వెంకటేశ్వరరావు,

డిస్ట్రిక్టు ఫైర్ ఆఫీసరు. విలూరు.

వేలం నోటీసు

అడ్డరాల చెయ్యబడిన నం. 70, తిరువత్తియార్ హైరోడ్డు, మద్రాసు నందలి "రత్నవిలాస్", బంగళా బహిరంగవేలము అమ్మకము 20-4-52 ఆది వారం ఉదయం. 10 గంటలకు ఆ ప్రదేశమున, పి యస్ నం. 806 ఆఫ్ 1947 దరఖాస్తు నం 2575 ఆఫ్ 1951 లో 21-1-1952 తేదీగల ఆర్డరు క్రింద హైకోర్టువారిచే నియమింపబడిన కమిషనర్లు మెసర్స్. రైట్ అండ్ కంపెనీ వారిచే జరుపబడును. మొత్తము విస్తీర్ణము 14 (గ్రాండ్లు - (కట్టడపు వైశాల్యము 8 (గ్రాండ్లు, ఖాళీజాగా 11 (గ్రాండ్లు) - మైనారు రాజధ్వజం శిల్పిచే చక్కగా నిర్మింపబడిన పెద్ద కట్టడము - ప్రశస్తమైన పారిశ్రామిక ప్రాంతమున మెండన్ బస్ దారి రోడ్డు మీదకలదు. బాగుపడుటకు చాలా దగ్గిరగ ఉన్నది - ఖాళీగా స్వాధీన పరచబడును. విస్తృతమైనటిటిలు, తలుపులు, కిటికీలు లేనివి, మంచినీటిసప్లయ్

ప్రకటన

ఏప్రిల్ 13 వ తేదీ "సౌర సంవత్సరాది యుగుటచే మా కార్యాలయమునకు సెలవు కాన ఏప్రిల్ 14-వ తేదీగల పత్రిక వెలువడదు. మేనేజరు

గంటల పంచాంగం

శోభన సంవత్సర చైత్ర బహు తృతీయ 1952 సం॥ ఏప్రిల్ 18 ఆదివారం బహు తృతీయ ప 11-19 విశా ఉ 6-38 అనూ రా 5-39 వర్జం ప 10 24 ల 11-56 కు. సౌరసంవత్సరాది.

బహు చవితి ఏప్రిల్ 14 సోమవారం పోతి చవితి ప 9-39 జ్యే రా 4-32 వర్జం ప 10-59 ల 12-31 కు

ఆంధ్రపత్రిక

ఉత్తరోత్తరా యివరికిని కలకాలము ఉత్సాహమును తన మనస్సునకు కలిగి ఆ కొరతను సవరింపుటకిని కలతులను కరవమరక్షకమగుటకు కెల్లన్ (మహాపరకము)

శోభన సం॥ చైత్ర బహు తృతీయ

ఆదివారం

మంత్రుల కర్తవ్యం

"రాష్ట్రంలోని క్షామప్రాంతాలకు వెళ్లి పరిస్థితులను స్వయంగా తెలుసుకొని వస్తారా?" అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు "వెళ్లాలి. అయితే కేవలం ఆ ప్రాంతాలకు వెళ్లడంవల్ల పని కాదు. క్షామబాధితులకు ఏ విధంగా సహాయపడగలం అనే విషయాన్ని విచారించాలి" అని సమాధానమిచ్చారు. తరువాత రాష్ట్రప్రజలనుద్దేశించి రేడియో ద్వారా చేసిన ప్రసంగంలో "యువకులు, మధ్యవయస్కులవలె అన్నిరకాల ఆహ్వానాలను అంగీకరించి రాష్ట్రంలో తిరగలేను" అని రాజగోపాలాచారిగారు చెప్పారు సత్కారాలు పొందడానికీ, సన్మానాలు చేయించుకోడానికీ, విందులు అరగించడానికీ అయితే మంత్రులు సంచారం చేయినవసరమే లేదు ఇలాంటి కాలక్షేపాలకు ఇది సమయంకాదు కూడా.

"వెనుక నేను ప్రధాన మంత్రి పదవిని స్వీకరించినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితుల్లో ఎంతో మార్పువుంది" అని రాజగోపాలాచారిగారే తమ బ్రాడ్‌కాస్ట్ ఉపన్యాసంలో చెప్పారు. ఎన్నికల ఫలితాలనుబట్టి వీరు గత వది, ఇరవై సంవత్సరాల్లోనూ ఈ రాష్ట్రంలోవచ్చిన రాజకీయార్థిక, సాంఘిక మార్పులను కొంతవరకు గ్రహించియుండవచ్చును ఈ మార్పులను బట్టి రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లేవోకూడా వీరు తెలుసుకొని యుండవచ్చును, కాని వీటి పరిష్కారానికి పూనుకొనే పూర్వం, అట్టి పరిష్కార ప్రయత్నాలతో రాష్ట్ర ప్రజలు పూర్తిగా సహకరించేటట్లు చేయడానికి మంత్రులు రాష్ట్రం అంతటా పర్యటించి ప్రజాసామాన్యంతో సన్నిహిత సంబంధం పెట్టుకోవడం అవసరం.

రాజగోపాలాచారిగారు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితుల్లో ఎంతో మార్పువుంది" అని రాజగోపాలాచారిగారే తమ బ్రాడ్‌కాస్ట్ ఉపన్యాసంలో వెల్లడించారు. ఎన్నికల ఫలితాలనుబట్టి వీరు గత వది, ఇరవై సంవత్సరాల్లోనూ ఈ రాష్ట్రంలోవచ్చిన రాజకీయార్థిక, సాంఘిక మార్పులను కొంతవరకు గ్రహించియుండవచ్చును ఈ మార్పులను బట్టి రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లేవోకూడా వీరు తెలుసుకొని యుండవచ్చును, కాని వీటి పరిష్కారానికి పూనుకొనే పూర్వం, అట్టి పరిష్కార ప్రయత్నాలతో రాష్ట్ర ప్రజలు పూర్తిగా సహకరించేటట్లు చేయడానికి మంత్రులు రాష్ట్రం అంతటా పర్యటించి ప్రజాసామాన్యంతో సన్నిహిత సంబంధం పెట్టుకోవడం అవసరం.

రాజగోపాలాచారిగారు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసినప్పటికీ, ఇప్పటికీ పరిస్థితుల్లో ఎంతో మార్పువుంది" అని రాజగోపాలాచారిగారే తమ బ్రాడ్‌కాస్ట్ ఉపన్యాసంలో వెల్లడించారు. ఎన్నికల ఫలితాలనుబట్టి వీరు గత వది, ఇరవై సంవత్సరాల్లోనూ ఈ రాష్ట్రంలోవచ్చిన రాజకీయార్థిక, సాంఘిక మార్పులను కొంతవరకు గ్రహించియుండవచ్చును ఈ మార్పులను బట్టి రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య లేవోకూడా వీరు తెలుసుకొని యుండవచ్చును, కాని వీటి పరిష్కారానికి పూనుకొనే పూర్వం, అట్టి పరిష్కార ప్రయత్నాలతో రాష్ట్ర ప్రజలు పూర్తిగా సహకరించేటట్లు చేయడానికి మంత్రులు రాష్ట్రం అంతటా పర్యటించి ప్రజాసామాన్యంతో సన్నిహిత సంబంధం పెట్టుకోవడం అవసరం.

రాజగోపాలాచారిగారు మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసి నారు. కాని వారి మంత్రివర్గం అనుసరించే విధానాలు ఏమిటో వివరించలేదు. విద్యామంత్రి డాక్టర్ యం. వి కృష్ణరావు గారికి మాత్రం "విద్యా విధానంలో ఒక క్రొత్తదారిని అనుసరించాలి. ఉజ్వలమైన విధానాన్ని తయారుచేయాలి" అని సలహా ఇచ్చారు మిగతా మంత్రులకు ఏమి సలహా యిచ్చారో తెలియదు. వాస్తవానికి సుగమమైన మార్గాలు, ఉజ్వలమైన విధానాలూ లేనందువల్ల రాష్ట్రం ఈ స్థితికి రాలేదు. నిర్ణయమైన కార్యక్రమాన్ని సమర్థతతో అమలు జరపలేకపోవడంవల్ల, ఎన్నికల ప్రణాళికల అనుసరించి తయారైన విధానాలకు ఒక కార్యక్రమాన్ని నిర్ణయించలేకపోవడంవల్లను రాజగోపాలాచారిగారి మంత్రివర్గానికి పూర్వం వుండిన కాంగ్రెస్ మంత్రివర్గం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది పరిపాలనా వ్యవహారాలలోనూ, రాష్ట్రరాజకీయాల్లోనూ అవినీతి ప్రబలింది ఋజువర్తనం మృగ్యమైంది చేసిన వాగ్దానాలను పాలించగల కార్యదక్షత, నిజాయితీ, సామర్థ్యం లేనందువల్లనే ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ మళ్ళీ ప్రజల విశ్వాసాన్ని పొందలేకపోయింది

పరిపాలనా శాఖలు, ప్రభుత్వోద్యోగులు ప్రజలసమస్యల పరిష్కారంలో న్యాయంగా, ధర్మంగా వ్యవహరించి వుంటే, పార్టీ దృక్పథంతో గాక రాష్ట్ర ప్రజల క్షేమంద్రృష్ట్యా కాంగ్రెసు పాదులు ప్రవర్తించివుంటే ఈ రాష్ట్రం దుస్థితికి వచ్చివుండేదిగాదు. ప్రజలకు ఈ నాడు కాంగ్రెసు నాయకత్వంలోగాని, ప్రభుత్వంలోగాని విశ్వాసం లేకుండా పోయింది రాష్ట్ర ప్రజలను నిస్పృహ, నైరాశ్యం ఆవహించింది. క్రమంగా ఆత్మవిశ్వాసం కూడా సన్నిస్తున్నది వ్యవస్థపై ఆధారపడి, ప్రభుత్వ సహాయ సహకారాలతో తమ్ము ఎదుర్కొంటున్న వివిధ ఆర్థిక సాంఘిక సమస్యలను పరిష్కరించుకోగలమనే ధైర్యం ప్రజలకు లేకుండా పోతున్నది.

ప్రజలకు తిరిగి ఆ ధైర్యం కలిగేటట్లుచేయడం రాజగోపాలాచారిగారి మంత్రివర్గ బాధ్యతల్లో ముఖ్యమైంది ప్రజలమధ్య పర్యటించడం ద్వారా, ప్రజలకు సంబంధించినవనులనుశీఘ్రంగా చేయించడం ద్వారా ఈబాధ్యతను నిర్వహింపవచ్చును రాజగోపాలాచారిగారు మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి ముందునుంచీ కూడా వీరిపై, వీరు ఏర్పాటు చేయబోయే మంత్రివర్గంపై ప్రతికూల ప్రచారం తీవ్రంగా సాగింది ఇప్పటికీ సాగుతూనేవుంది ఈ ప్రచారాన్ని ప్రతిఘటించడానికిగాని, నూత్నమంత్రివర్గం ఈ రాష్ట్ర రాజకీయార్థిక, సాంఘిక జీవనంలో ఒక నూతన ఘట్టాన్ని ప్రారంభించగలదని ప్రజలకు నచ్చచెప్పడానికిగాని ఇంతవరకు ఎట్టివయత్నమూ జరగలేదు.

కాంగ్రెస్ వాదులు ఎన్నికల అనంతరం నిరుత్సాహంతో క్రుంగిపోయి నిర్మాణాత్మక కార్యక్రమాల నిర్వహణకు అశక్తులైయున్నారు కాంగ్రెస సంస్థను తిరిగి రాష్ట్ర రాజకీయ పటమున సుప్రతిష్ఠితం చేస్తేగాని ఈ రాష్ట్రాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం సాధ్యంగాదు రాజగోపాలాచారిగారు కాంగ్రెస శాసనసభా సభ్యులు ప్రభుత్వ నిత్యవ్యవహారాల్లో జోక్యం కల్గించుకోరాదని, అధికారులపై అధికారం చలాయించరాదని సలహా నిచ్చారు శాసనసభల కాంగ్రెస్‌పార్టీ సభ్యులు ఈ సలహాను అక్షరాలాపాటిస్తారనే మా నమ్మకం అయితే ప్రజల తరపున అధికారులవద్దకు రాయబారములు నడిపి ప్రజల కష్టములు నివేదించి వాటిని తొలగించుటగురించి అధికారులతో, మంత్రులతో సంప్రతింపులు జరుపుట నిషిద్ధంగాదు ఏమైనా రాష్ట్ర ప్రజానీకంలో నూతనచైతన్యం, ఆత్మవిశ్వాసం కల్గిందడం అత్యంతావశ్యకం అందుకు మంత్రులు వెంటనే ప్రయత్నించాలి

బ్రిటన్ - ఈజిప్టు వివాద

అమీర్ పాషాలండన్ ప్రయాణోద్దేశ్యం

'అల్ అహ్రం' వ్యాఖ్య

కైరో, ఏప్రిల్ 11. ఆంగ్లో ఈజిప్షన్ రాయబారాలలో తొలిఘట్టం సమాప్తంఅయిందని అల్ అహ్రాం యీవేళ వ్రాసింది.

"ఈజిప్టన్ ప్రభుత్వం కోరిన ప్రకారంగా ప్రకటన జారీ చేయటమూ లేక రాయబారాలు సాంతం విరమించుకోవటమూ అనేది బ్రిటన్ యిక తేల్చుకోవాలి.

బ్రిటన్ చేసిన "కొత్త" ప్రతిపాదనలలో నిజంగా కొత్త విషయం అనతగింది ఒక్కటిగూడా లేదు 1936 వ సంవత్సరపు ఒడంబడికలోను, సిద్ధిక్-బెవిన్ ముసాయిదా ఒడంబడికలోను వున్న అంశాలకు మించి ఈ ప్రతిపాదనలలో కొత్తగా చెప్పింది ఏమీలేదు ఈజిప్టునుంచి బ్రిటిషు సైన్యాలను ఖాళీ చేస్తామనీ సైలోయను ఏకీకరిస్తామనీ స్పష్టంగా ముందు వాగ్దానం చేస్తే తప్ప బ్రిటన్‌తో కాదు సంప్రతింపులు జరిపేదిలేదని ఈజిప్టన్ ప్రభుత్వం ఖచ్చితంగా చెప్పివేసింది.

బ్రిటన్ తాను చేయగలిగిన ప్రతిపాదనలేవో చేసింది; ఇంతకుమించి బ్రిటన్‌వద్దనుంచి ఏదో సాధించగలమనుకోవటం పొరపాటు; బ్రిటిషు రాయబారవర్గానికి ప్రతినిధిగా వచ్చిన రమ్జాన్ కాదనడానికి వేసు నిర్ణయం పుచ్చుకున్నాడు అని చెబుతూ ఈజిప్టు ఈజిప్టు ప్రధానికి వ్యక్తిగతంగా ఒక సందేశం పంపినట్లు తెలుస్తున్నది.

అంతేగాక తన పలుకుబడిని ఉపయోగించి ఈజిప్టన్ ప్రభుత్వాన్ని ఈ కొత్త ప్రతిపాదనలకు అంగీకరించేట్టు చేయవలసిందిగా వాటు అమెరికన్ రాయబారికి కెర్ఫన్ సూచించారు. కాని ఈజిప్టన్ ప్రభుత్వం ఇలాంటివాటికి మొత్తిపడి లొంగిపోతుందనుకోవటం భ్రమ." అని ఆ పత్రిక వ్రాసింది.

బ్రిటన్ తన కోరికను అంగీకరిస్తుందో లేదో ఆఖరిసారిగా ప్రయత్నించి చూడడానికి ఈజిప్టన్ ప్రభుత్వం ఇప్పుడు అమీర్ పాషాను లండన్‌కు పంపించింది. ఈ చివరి అవకాశాన్ని బ్రిటన్ చేజారిపోనివ్వదని ఆశిస్తున్నాము" అని సూడా అల్ అహ్రాం హెచ్చరిక చేసింది

నైజాం రాష్ట్రంలో గజదొంగల వేట

రామయ్యను, రంభను పోలీసులు తుపాకులతో కాల్చివేశారు

[స్వకీయ విలేఖరి]

హైదరాబాదు, ఏప్రిల్ 11: హైదరాబాదు రాష్ట్రంలో ఏప్రిల్ 3 తేదీని తిరిగి అనే పోలీసు పటు ఇన్‌స్పెక్టరు బొళారుపద్ద జరిగిన ఒక కేసు విషయమై దర్యాప్తు చేయడానికి దర్యాప్తు బయల్దేరాడు. కొందరు గజదొంగలు ఆ పోలీసు పటుఇన్‌స్పెక్టరును అకస్మాత్తుగా ఏమరుపాటు పట్టుకొని ఒక చెట్టుకు అంటగట్టి తుపాకితో కాల్చి చంపివేశారు ఈ గజదొంగలను పట్టుకొనుటకై ఆ చుట్టుప్రక్కల ఉంచిన కొంపలకుల అచూకీలను పోలీసులు సంపాదించారు పోలీసుల ముసా బయలుదేరి దినాజ్ పద్ద ఒక బాగుపద్దకు సమీపిస్తూఉండగా తుపాకీ పేలిన శబ్దం వినిపించింది వెంటనే పోలీసులు ఆ గజదొంగలను వెంటాడి పేటాడిరి రామయ్యను, రంభను తుపాకీలతో కాల్చి చంపివేశారు వీరిద్దరు పేరుమోసిన భగవాన్‌సింగ్ అనే దొంగల నాయకుని శిష్యులే అగ్రగణ్యులు ఈ దినాజ్ ప్రాంతానికి హైదరాబాదు హోంశాఖా మంత్రి బి. వి విందుగారుపల్లి చూచారు.

బొంబాయి అసెంబ్లీ కాంగ్రెస్ నాయకత్వానికి పోటీ

దేశాయ్ హీరేల నామినేషన్లు

బొంబాయి, ఏప్రిల్ 12 బొంబాయి శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకత్వానికి హోం మంత్రి మొరార్జీ దేశాయ్, మహారాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బి ఎస్ హీరేగార్లు నామినేషన్ దాఖలుచేశారు పార్టీసమావేశం 16 వ తేదీన జరిగినప్పుడు ఇది నిర్ణయమవుతుంది ప్రస్తుత ముఖ్యమంత్రి 17 వ తేదీనామా ఇస్తారని తెలుస్తున్నది.

కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు నేఖోస్లా కమిటీ సిఫార్సు చేసే సూచన

మద్రాసు, ఏప్రిల్ 12 కృష్ణానది జలాల సక్రమ, సంపూర్ణ వినియోగానికి కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టే (సవరించిన స్కీము ప్రకారం) సవ్యమైనదని ఖోస్లా కమిటీ ప్లానింగు కమీషనుకు సమర్పించనున్న నివేదికలో తెలుపనున్నట్లు తెలియవచ్చింది

ఖోస్లాకమిటీ ఇటీవల మన ప్రాంతాలకువచ్చి కృష్ణ నీటివినియోగం విషయంలో ప్రభుత్వములూ, ప్రజాప్రతినిధులూ మాట్లాడిన వివిధస్కీములను పరిశీలించి ఆయా ప్రాజెక్టు స్థలాలను కూడా చూసివెళ్లిన సంగతి తెలిసినదే.

ప్లానింగు కమిషనూ నిర్ణయానంతరం ప్రాజెక్టు నిర్మాణానికి అంకురార్పణ జరగుతుంది

నందికొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి అనుకూలవాతావరణం

కృష్ణానదిపై ఇంతకన్న చౌకగా తయారయ్యే మంచిప్రాజెక్టుమరేదీలేదనిఇంజనీర్లఅభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, ఏప్రిల్ 11: కృష్ణానదిపై నీటిపనులు నిర్మాణాన్నిగురించి ముఖ్య ఇంజనీర్ల అభిప్రాయాలు పరిపక్వత చెందినట్లు తెలుస్తోంది రెండేళ్ల పాటు, రూ 20 లక్షలు ఖర్చుచేసి, కృష్ణా పెన్నారు ప్రాజెక్టు విషయమై పరిశీలన చేయటంలో, ఇంతకంటె అనువైన నిర్మాణపథకం సాధ్యం కాదని మొదట్లో భావించారట. దీనికి ముఖ్య కారణం, నీటిపారుదల సంచి సముద్రం వరకు గల కృష్ణానదీప్రవాహ మార్గానికి సంబంధించిన భూతత్వ లక్షణాలు పూర్తిగా తెలియక పోవటమేనట దానికితోడు ఈ కృష్ణా పెన్నారు పరిశోధనకు మద్రాసు ప్రభుత్వపు పోత్సాహం అధికంగా లభించటం ఒక ముఖ్య కారణం. అయితే, భూతత్వశాస్త్రజ్ఞుల మధ్యవులతో సహా ఖోస్లా సంఘం నిచ్చెయటంతో, నందికొండ ప్రాజెక్టు నిర్మాణస్థలం చాలా అనువైనదని మద్రాసు ఇంజనీర్ ముఖ్యులు గ్రహించగలిగారట నిర్మాణపు పనివారులు గట్టిగా సమ్మెకంగా నిలబడడానికి తగిన రాయి నందికొండవద్దనే ప్రకృతి ఏర్పాటు చేసినట్లు భూతత్వ శాస్త్రజ్ఞుల పరిశోధనపటాలు తెలియజేస్తున్నాయి అయితే, మద్రాసు ప్రభుత్వపు ఇంజనీరింగ్ శాఖవారు, ఎక్కడెక్కడ ఏ విధమైన నీటిపనులను నిర్మించవచ్చును అనే విషయమై కొన్ని ఏళ్లక్రిందట తీయించిన వివేదికలో, నందికొండ పేరు కూడా ఉంది కాని నందికొండ వద్ద కృష్ణా ప్రవాహంక్రింద ఇంతి నుంచి రాయి ఉందనిమాత్రం ఆ వివేదికలో లేదు. చీఫ్ ఇంజనీర్ వెంకటాచారి గారు, ఖోస్లా సంఘసభ్యుల్లో రాజమహేంద్రవరానికి వెళ్ళినప్పుడు ఆంధ్ర పత్రిక ప్రత్యేకప్రతినిధితో మాట్లాడుతూ, నందికొండ ప్రాజెక్టు విషయమై తమకు అంతవరకు తెలియదని తెలిపారు అప్పటికి హైదరాబాదు ప్రభుత్వపు ఇంజనీర్లు నందికొండ ఎంతో అనువైనస్థలమని పరిశోధించి చూచారు ఖోస్లా సంఘంకూడా ప్రత్యేక శ్రద్ధతో నందికొండను మద్రాసుపక్క నుంచి హైదరాబాదుపక్క నుంచి కూడా చూశారు-అది చాలా అదర్శవంతమైన స్థలమనికూడా అభిప్రాయ పడ్డారు కీర్తి మద్రాసు చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటాచారికూడా రెండుతోజుల పాటు నందికొండ ప్రాజెక్టు నిర్మాణ స్థలాన్ని, తత్సంబంధిత కాలవ మార్గాన్ని పరిశీలించి వచ్చారు.

ప్రస్తుతం భారతదేశంలో నిర్మాణంలో ఉన్నటి, నిర్మింపనున్నటి నీటిపనుల నిర్మాణ ఖర్చులతో, పగటువ ఎకరానికి అయ్యే ఖర్చు నందికొండ నిర్మాణానికి చాలా తక్కువట ఆంధ్రదేశంలో ఇంతవరకు తలపెట్టిన నిర్మాణాలలో నందికొండ పై వ్యతిరేక అభిప్రాయాన్ని ఎవ్వరూ వెల్లడించక పోవటం చాలా సుముఖ వాతావరణాన్ని కల్గించింది కొందరు ఉత్సాహవంతులైన ఇంజనీర్లు సంతోషాన్ని వెల్లడించారు. అదిగాక రెండేళ్ళలో జరిగే నిర్మాణం ఆధారంగా, చెన్నరాష్ట్రంలో రెండు లక్షల ఎకరాల పొగులోకి రాగల పని ఇంజనీర్లు తేల్చారు. పైగా ఈ రెండేళ్ళ తరువాత, గుండ్లకమ్మ అతిల నుంచి కాలవ తవ్వకం తీయటం వల్ల గుండ్లకమ్మలోకి నీళ్ళను పెట్టి, గుండ్లకమ్మ నిర్మాణం కూడా తేలిక అవుతుంది

కడప జిల్లాలోని పళ్ళకోటలు పాడుగాకుండా కృష్ణా పెన్నారు ప్రాజెక్టును సంస్కరించి, యా వత్తు కృష్ణాలోయకు నీటి సరఫరా చేయటానికి, పారిశ్రామికాభివృద్ధికి (ఎడారిని సస్యశ్యామల క్షేత్రంగా తీయడానికి చేసిన బోల్డర్ ప్రాజెక్టులాగా) నందికొండ నిర్మాణం తోడ్పడగలదని ఇంజనీర్లు భావిస్తున్నారు.

ఒరిస్సా సోషలిస్టులు

ఎం. ఎల్. ఎల జీతాలు

కటక్, ఏప్రిల్ 11 ఒరిస్సారాష్ట్ర శాసన సభలోని 10 మంది సోషలిస్టులు శాసన సభ్యులుగా నెలనెలా తమకువచ్చే జీతం 150/-లు పార్టీకి ఇవ్వడానికి నిశ్చయించుకొన్నారు.

హైద్రాబాదు మ్యునిసిపాలిటీ

స్థానికశాఖా మంత్రి వద్దకు రాయబారం

(స్వకీయ విలేఖరి)

హైద్రాబాదు, ఏప్రిల్ 10 హైద్రాబాదు మ్యునిసిపాలిటీలోని కాంగ్రెసుపార్టీ తరపున ధరణీధర సాంఘీగారి నాయకత్వమున ఒక రాయబార వర్గము స్థానిక సంస్థల శాఖా మంత్రియగు అన్నారావుగారి వద్దకు నిన్న వెళ్ళి యీ క్రింది విషయములను విన్నవించెను. హైద్రాబాదు నగరంలోని నీటిసరఫరాను (నుంచినీటిసప్లయి) డైయిసేజ్(మురుగునీటి పదుపాయాలు) విద్యుద్దీపశక్తి సప్లయి, వీటి యొక్క నిర్వహణాధికారమును హైద్రాబాదు కార్పొరేషనుకు ఒప్పగించాలి 1952 ఫసలీమంచిన్ని శాఖీరీ వసూళ్ళలోను ఆబ్కారు వసూళ్ళలోను హైద్రాబాదు మ్యునిసిపాలిటికి భాగం లేనందువల్ల హైద్రాబాదు మ్యునిసిపాలిటికి దివ్యబడిన రూ 51 లక్షల ఋణభారాన్ని తీసుకుండాతీసివేయవలెను. శాఖీరీ సుంకములను వసూలు చేసే అధికారము హైద్రాబాదు కార్పొరేషనుకు యివ్వాలి హైద్రాబాదు కార్పొరేషనులో పని చేయడానికి ఒప్పగింపబడిన హైద్రాబాదు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతములను చెల్లించే నిమిత్తమై డొమినియన్ కౌండర్ ఫండు అనే ప్రత్యేకనిధి ఏర్పాటు చేయడంకోరకై హైద్రాబాదు కార్పొరేషనుయొక్క మేయరు రాబడిమీద నూటికి ఒకవంతు ప్రకారం వసూలు చేస్తున్నారు. ఒక నిర్ణీత ప్రమాణములో యీ వసూలు చేయబడకూడదు అట్టి ఉద్యోగుల జీతాలు నుండియే యీ నిర్ణీతప్రమాణ మొత్తమును ప్రభుత్వం వసూలుచేయాలి

స్థానికసంస్థల శాఖామంత్రి పై విషయములను గూర్చి శ్రద్ధగా ఆలోచిస్తామన్నారు.

భూదాన సప్తాహం

18 వ తేదీనుంచి జరపడానికి సమితి సన్నాహం

హైదరాబాదు, ఏప్రిల్ 10 భూదానయజ్ఞ ఉద్యమానికి ఉత్తేజం కల్పించుటకై యావత్తు సంస్థా వ్యాప్తంగా ఈ 18 వ తేదీ మంచి భూదాన సప్తాహాన్ని జరుపుటకు హైదరాబాదు భూదానయజ్ఞ సమితి వారు సంకల్పించారు

నిజాము ఏప్రిలు 18 వ తేదీ కార్యవిశేషాభాషాపేగారు ఆరంభించిన యీ కృషిలో సమితికి ఇంతవరకు సుమారు 18 వేల ఎకరాల భూములు దానరూపేణ లభించాయి ఇందులో 5 వేల ఎకరాలు భూములు లేని పేదలకు పంచిపెట్టారు.

'కాంగ్రెస్ మంత్రివర్గంలో కాంగ్రెసేతర మంత్రి?'

మాణిక్యవేలు నాయకర్‌గారి ప్రకటన

మద్రాసు, ఏప్రిల్ 12: కాంగ్రెసు మంత్రివర్గంలో నేను కాంగ్రెసేతర మంత్రిని. నేను కాంగ్రెసు ప్రమాణపత్రాన్ని సంతకం చెయ్యబోవడం లేదు. ఇందు సంబంధించి ప్రత్యేకం నేనేమీ ప్రకటన చెయ్యదలచలేదు అవసరమైనప్పుడు ప్రకటన చేస్తాను" అని మద్రాసు ప్రభుత్వ రెవన్యూ శాఖామాత్యులు ఎం. ఎ మాణిక్యవేలు నాయకర్‌గారు నేడు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

మాణిక్యవేలు నాయకర్‌గారు తమ పార్టీలో అర్హులు సభ్యులు ఉన్నారనీ, తాము మంత్రివర్గంలో చేరబోయే ముందు వారిని సంప్రదించామనీ, వారు అంగీకరించారనీ, తాము మంత్రిగా ఆయ్యాక వారిలో కొందరు అభినందనలు పంపించారనీ నాయకర్‌గారు అన్నారు.

కాంగ్రెసేతరుడు ఉన్న కాంగ్రెసు మంత్రివర్గాన్ని కాంగ్రెసు మంత్రివర్గమనిపిలవచ్చునా అని ఒక కాంగ్రెసు సూత్రిమంత్రిని అడిగా ఆయన ఢిల్లీలో నెహరూ మంత్రివర్గంలో డా॥ అంబేద్కార్ పనిచేసిన పాదృష్టాన్ని చెపుతూ ఇది కాంగ్రెసు మంత్రివర్గమే అవుతుందన్నారు అయితే వారు కాపవసభ కాంగ్రెసుపక్షంలో సహచర సభ్యులుగా వ్యవహరిస్తారో, ఎల్లా పనిచేస్తారో తెలియదనీ, గాని వారు ఇతర మంత్రులలో బాటే మంత్రివర్గంలో ఉండి గల రనీ అన్నారు.

హైద్రాబాదు అసెంబ్లీలో మూడవకూటమి

కాంగ్రెసునూ, ఫ్రంటునూకూడ ఎదిరించడానికి ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 10. హైదరాబాదు శాసనసభలో పోటీ లిస్టులూ, ప్రజాఫ్రంటు అందు వర్కర్సు పార్టీవారూ, స్వతంత్రులూ కలిసి ఇవాళ ఒక కొత్త కూటమిగా ఏర్పడినారు. ఈ కూటమి సంఖ్యాబలం 80 కి మించివుంటుందనిభావింపబడుతున్నది శాసనసభలో రెండవ పెద్దకూటమియైన పి. డి ఫ్రంటు బలగం 40 పైమాటు వర్గాలవారూ ఇవాళ ఇక్కడ సమావేశమై ఈ మూడవకూటమిని ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. హైదరాబాదు సోషలిస్టు పార్టీ నాయకుడు బి యస్. మహాదేవసింగు గారూ, అసెంబ్లీ సోషలిస్టు పార్టీ నాయకుడు జి. రాజారాంగారూ, ప్రజాఫ్రంటు అందు వర్కర్సు పార్టీ సభ్యుడు అణ్ణారావుగారూ, స్వతంత్రసభ్యుడు కిరణ్ గౌడగారూ ఈ సమావేశానికి హాజరైనారు. కాంగ్రెసునూ, ఫ్రంటునూ కూడ ప్రతిఘటించడమే ఈ కూటమి యొక్క ముఖ్య లక్ష్యమనీ, రాజ్యాంగంలో నిర్వచించబడిన ప్రాతిపదిక హక్కుల రక్షణకు ఇది పాటుపడుతుందనీ రాజారాంగారు పత్రికావిలేఖర్లతో చెప్పారు.

ఈ కొత్త కూటమివారు మే 2 వ తేదీనాడు సమావేశమై పర్యవసమ్మతమైన ఒక కార్యక్రమాన్ని యేర్పాటు చేసుకొని, బాయకటనీ, కార్యవర్గాన్నీ ఎన్నుకుంటారు.

శ్రీరామనవమి ఉత్సవాలు

పై ఉత్సవాల పందిరర్పణకు రేపు 18 వ తేదీ రాత్రి 7-50 కం॥ రి రంగంకరగోపాలాచార్యార్ చే శ్రీ రామ పట్టాభిషేకం ఉపన్యాసం 14 వ తేదీ రాత్రి 8 కం॥ శ్రీమతి సుశీలా అయ్యలరాజు బృందం సంగీత కచ్చేరీ జరుగుతుంది మాంబళం ఎస్సెమ్మెస్ కోయిలబిడి సెం 44 శ్రీ శ్రీనివాసమూర్తి మందిరంలో జరుగగలవు

371 వ సూత్రం తమకూ వర్తించకూడదని సౌరాష్ట్ర అభ్యర్థన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రిలు 11: భారత రాజ్యాంగంలోని 371 వ సూత్రాన్ని తమకుకూడా వినియోగించవలసిందని, సౌరాష్ట్రప్రభుత్వం కూడా భారత ప్రభుత్వాన్ని కోరినట్లు తెలియ వచ్చినది తిరువాన్కూరు-కొచిన్ ప్రభుత్వము ఇంతకుముందే ఈ కోరికను తెలియజేసి ఉన్నది

'బి' తరగతి రాష్ట్రాలకు (సంస్థానాలు, సంస్థాన సమాఖ్యలు) పరిపాలనలో కేంద్రప్రభుత్వం పలు పోలసులు ఇచ్చే అధికారం ఉన్నదని 371 వ సూత్రం నిర్దేశిస్తున్నది. 'బి' తరగతి రాష్ట్రాలన్నిటిలోనూ ఒక్క మైసూరుకు సూత్రమే ఈ సూత్రాన్ని వినియోగిస్తూ భారతప్రభుత్వం అనుమతించింది. సౌరాష్ట్ర, తిరువాన్కూర్-కొచిన్‌లు తమనుకూడా దానినుంచి మినహాయించాలని కోరుతూ, తాము పరిపాలనా సౌకర్యంలోకానీ, తదితర విషయాల్లోకానీ మైసూరుకు తీసిపోమని ఉద్ఘాటిస్తున్నవి

ఈ 371 వ సూత్రం కింద తక్కిన తరగతి రాష్ట్రాలకు కేంద్ర సహాయార్థాన్ని నియమించడం జరిగింది.

వేంకటేశ్వరస్వామి ముడుపుల 'కైంకర్యం'

దేవస్థానం సరాపు సన్నివేశం

తిరుపతి, ఏప్రిల్ 11: వేంకటేశ్వర స్వామికి భక్తులు చెల్లించే ముడుపులలో నుంచి రూ. 20/-లు తక్కువకాంచిన ఆరోపణపై దేవస్థానం సరాపు శ్రీనివాసులు రెడ్డిగారిని పేష్కారు పి రామస్వామిగారు సస్పెండు చేశారు

భక్తులు కిస్పెటలో చేసే ముడుపులను రోజూ మధ్యాహ్నం పరకామణీ చేస్తారు. ఈ మధ్య ఒకరోజున పరకామణీ జరుగుతూండగా ఈ తస్కరణ జరిగిందట. రామస్వామిగారు తిరిగి వెళ్ళగా ఈ తస్కరణ బయటపడిందట. (స్వ. వి.)

జీవన వ్యయ సూచి

మదరాసు, ఏప్రిల్ 12: మూర్చిమాసంలో మద్రాసు నగరంలోని కార్మిక వర్గాల జీవన వ్యయ సూచి సంఖ్య 888

జగ్గయ్యపేటకు మంచినీటి సప్లయి

ప్రభుత్వంచే రూ. 7300/-లు మంజూరు

నందిగామ, ఏప్రిల్ 10. జగ్గయ్యపేటకు మంచినీటి సప్లయి నిమిత్తం ప్రభుత్వం రూ 7300/-లు మంజూరు చేశారు ఇది ఈ తాలూకా కాంగ్రెసు కృషి ఫలితముగా జరిగినది.

ట్యూనీషియా సమస్య

(1 వ పేజీ తరువాయి)

ప్రతినిధులు సమావేశమైన తరువాత భవిష్యత్కర్తవ్యాన్నిగురించి సంప్రతింపులు జరిపారు.

భద్రతామండలి ఈ విషయాన్ని చర్చించడానికి నిరాకరిస్తే, జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఒకటి ఏర్పాటుచేయించి, అసెంబ్లీ ఎదుటే ఈ వివాదాన్ని చర్చకు పెట్టాలని వారు ఆలోచిస్తున్నారు.

సమితి నిబంధనలప్రకారం 81మంది సభ్యులు కోరితే చేతిప్పు జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం సాధ్యంకాదు ఇట్టి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రయత్నించడంటంలో లేదో వెంటనే తమతమ ప్రభుత్వాలకు వ్రాసి కనుక్కోవాలనికూడా ఈ 18 రాజ్యాల ప్రతినిధులూ నిశ్చయించుకున్నారు. పోతే, ఈ ట్యూనీషియా వివాద విషయమై పిర్యాదుచేసిన 10 రాజ్యాల ప్రతినిధులను సమావేశంలో పాల్గొనవిధ్

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ ఏప్రిల్ 13-వ తేదీ, ఆదివారము

అంతర్జాతీయ పోటీ ప్రథమ బహుమతి కథలు - 2

చిన్ననాటి కలలు

జోహాన్ బోర్జన్ (నార్వే)

రచయిత:

జోహాన్ బోర్జన్ నార్వే దేశస్థుడు. వయస్సు 50 వత్సరాలు. జర్మన్ భాషలో, పత్రికారచయితగా మూ, నాటకరచయితగా మూ, నవలా కారుడుగా మూ, కథారచయితగా మూ ప్రఖ్యాతి గన్నవాడు. నాటక ప్రదర్శనములను కూడా నిర్వహించుతూ వుంటాడు.

చెట్లతో పులో వున్న అయల్లు, ఉత్తరపు వేపునుంచీ చూస్తే ఎర్రగా వుంది. పడమర వేపువా, తూర్పు వేపువా, ముఖ్యంగా దక్షిణపు వేపువా, రంగుఎండకు పెట్టిపోయి పాలేవంటి వర్ణంలో వుంది.

ఆయిల్లు అలావుంటుందని అతను అనుకోలేదు. ఎర్రగా వుంటుందన్న ఇల్లు తాళం తియ్యకుండానే, అతన్ని వెంట రెట్టుకుని యింటిచుట్టూ ప్రదక్షిణం చేయించింది. ఉత్తరపు వేపుకు రాగానే

'అదుగో ఎర్రగావుంది చూశావా?' అంది.

'నేను కాదన్నానా?' అంటూ అయువతి తల వెండ్రుకలవంక చూచాడు. ఆ జట్టుకూడా యెర్రదాలు వర్ణంలో వుండెవలసిందే; కాని యిప్పుడు, కంచువర్ణంలో లేదా పాతబంగారం వర్ణంలో వుంది. అంతా మారిపోయింది అనుకున్నాడు.

'తాళం చెవి ఇదిగో' పాలుగు తాళం చెవులున్న ఒక తాళం చెవుల గుత్తిని చేతికిచ్చింది. పెద్ద పెద్ద తివాచీలతో నిర్మించివున్న అంతా పెద్దయింటికి అంతా చిన్న చిన్న తాళం చెవులేవిటా అన్నా అని అతనికి ఆశ్చర్య మేసింది. ఆ చెవో పట్టుబాసాల గదులకు ఉండవలసిన జాజాకు రకంగా వున్నవి. ఇలాంటి యింటికి కనీసం, భోషాణం తాళంచెవి ఊరింలో పెద్ద తాళంచెవి ఉంటుందనుకున్నాడు.

ఆయువతి తన చేతికిచ్చిన తాళం చెవులలో వెదుకుతూ: 'ఇందులో ఏదో' అన్నాడు.

'ఊహించు- నేను ఎదో పుస్తకంలో చదివాను: తలుపు తాళం తియ్యవలసిన వాడు పురుషుడూ అని'

ఇద్దరూ లిఫ్టు యింటి చుట్టూతిరిగి, బూడిద వర్ణంలోవున్న పడమట వేపుకు వెళ్లారు సూర్యుడు ఇంకొక అరగంటకల్లా అస్తమించేస్థితిలో వున్నాడు. దూరాన్నుంచి మంచుమునుగు అప్పుడే అలుముకుంటోంది. ఆ యింటికి రెండు కిటికీలూ రెండు పరస్సులున్నయ్

'తాళం తియ్యటానికి ధియ మేసిందా?' అన్నాడు పట్టుకూరుతనం తెప్పించటానికి అస్తమయ సంధ్యలో మిలమిలలాడుతున్న శిరోజాలను కొనగోట వెనుకకు తున్నాడు.

'ఇన్ని రోజులున్నంచీ తాళం పడున్న తలుపులు తెరవటమంటే, ఎవరికిమాత్రం భయమెయ్యదు?'-అన్నది కందుకడ్డాల ఎత్తబడిపోయిన ముఖంతో,

ఆ గుత్తిలోవున్న అతి చిన్న తాళం చెవి తీసుకుని తిప్పిచూచాడు, అతని మనాయాయంగా, తలుపులు వాటంతట కవే తెరుచుకున్నయ్—లోపలనుంచి ఎవరో తీస్తున్నట్టు.

'ఇదిగో! నేను నిజంగా చెబుతున్నాను—ఇంట్లోకి ముందు అడుగు పెటవలసింది స్త్రీ—ఈ మాట నేను మరో గ్రంథంలో చదివాను'—అతి ఆప్యాయంగా మెడ మీద చెయ్యి వేశాడు.

మెడవరాలు స్తంభించి అంకెకురాని విధంగా బిర్ర బిగుసుకున్నయ్. విషయం వెంట నే గ్రహించాడు

'నువ్వేదో తప్పుడు పుస్తకం చదివుంటావ్—బహుశా అది, తాళాలు పడున్న యిళ్ళపంగతై వుండదు!

ఇద్దరూ ఒక్కక్షణం వరండాలో అలా నే నిలబడిపోయారు. ప్రక్కన్న వెట్టుక్రిందే యిద్దరిమీదా పడి మబుస్సులు ఎల్లబడ్డయ్

'పరలోకానికి మొచ్చినట్టేకావిల్వు' అంటూ వరండాలో పడున్న పామాను పంచులు రెండూ ఎదురొమ్ముల మీదికి ఎత్తుకున్నాడు తన శరీరానికి ముందు భాగంలో ఏదైనా అడ్డం వుండాలని అభిలాష. అతనికి తెలియకుండానే అతన్ని మనస్సులో పనిచెస్తోంది లోప లికి అడుగుపెట్టాడు. చీకటిమయం.

'లోపలికివెళ్ళి, కిటికీలున్న చిలక గడియ తియ్య—బయటనుంచి గట్టిగా అదిమిపడతాను'—యా వరకు కంఠం వరండాలోనుంచి వినిపించుతోంది చీకట్లో తడుముకుంటూ పడమర వేపు గావున్న కిటికీదగ్గరికి చేరుకున్నాడు చిలకగడియ చేతికి తగిలింది లాగి యాడాడు. గట్టిగా విరుగుకుపోయింది ఊడిరాలేదు. ఊడిగొట్టటానికి ఏదైనా కావలిసొచ్చింది.

'అక్కడ తుగాంచిల్లో—గుర్తేనా యేదేనా మూడాలి అన్నాడు, కిటికీ దగ్గర నిల్చుని.

పరిగా కిటికీముందే నిల్చునున్నదను కున్నాడు. కాని ద్వారంలోకివచ్చి నిల్చుని చూట్లాడుతోంది

'అలా గోడపక్కగానడిచి వంటింటి వేపుకు వెళ్ళు వంటింటిముందు, కుడి చేతిపక్కగావున్న అల మూరాలో సుత్తి వుంటుంది-క్రింది అరలో'

ఆస్త్రీ మాటించిన ప్రకారం, కట్టు మూసుకుని, చీకట్లో తడుముకొనుతూ వెళ్లాడు. వరాపరివెళ్ళి సుత్తితీసుకుని, కిటికీదగ్గరికి తిరిగొచ్చాడు.

'గట్టిగా అదిమిపట్టుకో'

అ పట్టుకు వేవున్నా'

అ కంఠస్వరానికుట్టి కిటికీ ప్రక్కన్న కొటనబ్రద్దలుమీద నిల్చున్న వ్యక్తి గ్రహించాడు. సుత్తితో చిలకగడియ ఊడగొట్టాడు. బయటినుంచి కిటికీరెక్కలు తెరచి రింగులు తగిలించింది కిటికీలోపలికి వెలుగుపడ్డది గదిలోవున్న హాలూ నన్నీ ఒకటొకటే కంటబడుతున్నయ్ రంగువెయ్యని పెద్ద బల్లా, బలమైన నీలవర్ణపు పూలతూ-అన్నీ అమ్మాయి వర్ణించినట్టుగానే వున్నయ్ ఇంతలోనే ఆ యువతి ప్రక్కనువచ్చి నిల్చుంటుంది. అతనిలో ఏదో ఉత్కంఠత కలుగుతోంది

'ఇక్కడేనా?'—అన్నాడు.

'హూ!—ఇక్కడే'—

* * *

ఉదయానే లేచి బాబిదగ్గిరికెళ్లి నీళ్లు తోడుకొచ్చాడు బొక్కెట్లు పుచ్చుకునూతిదగ్గిరనుంచి తిరిగివస్తూ తిలెత్తి ఇంటివంక చూసి చిరునవ్వు నవ్వుకున్నాడు ఒక్క కిటికీరెక్క మాత్రం తెరిచివుంది మిగతాతెలుపులూ కిటికీలూ అన్నీ మూసేవున్నయ్ పాడు చెట్టిన యిల్లులా వుంది అప్పుడే ఎవరో తలుపులు • పగులగొట్టి దోచుకుపోయినట్టుగా వుంది. కాని అలా లోపల ప్రవేశించింది తా మిద్దరూ మినహా మరో కెవరూ కాదు రాత్రి ఆ చీకట్లో నే తిరగాలికి యేదైనా దొరుకుతుందేమో వని పూహనంతా తడివుయూ ఊరు ప్రాకటూ వి కి పైకి దొరుకుతుందేమోనని నీసా నీసాలుచి చూచాడా ఆ చీకట్లో నే పడికగదిలోకి వెళ్ళి ఆయువతి దగ్గరకువెలాడుతున్న పక్క బట్టలుతీసి గుచివి పక్క వేసింది. పక్క వేస్తున్న అతనివేపూ ఏదోలోలోపల ఆనందపడుతూ చిరునవ్వు నవ్వుకుంటోంది ఆ చెళకోలలనుంచి ఆమెల్లో అణగివున్న ఒక ఆవేశం కళగాపాటమరించుతోంది

పక్క బట్టలు మంచుకు తడిసినట్టు దమ్మకునున్నయ్. వాళ్ళు శరీరాల వేడ్డపోంకి వెచ్చబడ్డయ్

* * *

ఉదయం, ఒంటిమీద అచ్ఛాదనేమీ లేకుండా చలిలో నేబయటకు దేరి లొక్కెట్లుపుచ్చుకు నూతిదగ్గరికి వెళ్ళాడు తిరిగివస్తూ తలపైకెత్తి ఇంటివంక చూచాడు. చుట్టూ కలియజూచాడు చిలువువా ఆకులు రాలి గంగరావి చెట్లు వెలావెలాలోతూ చలిలోనిల్చున్నయ్ వాటిమొదళ్ళు మంచుతో తడిసివున్నయ్ చేతి గడియారంవంక చూసుకున్నాడు. "వాటర్ ప్రూఫ్" అనే అక్షరాలు కంటబడ్డయ్ "వాటర్ ప్రూఫ్" మాత్రం కాదు అని తిలలోతిను వున్నకున్నాడు రాత్రిగడియారం చేతి నుంచి తీడేయ్యటమే మరచిపోయాడు. తన ప్రియురాలికి యొక్కడేనా గీసుకుంటేనో పోయిచూడాలి

లోపలికివెళ్ళి టీటిపొక్కెట్లు రెండూ మూలచెట్టాడు పొయ్యిలోనిప్పు వేశాడు పొయ్యిరగ్గిరున్న చెక్కపెట్టెల్లో ఎండిన పులలున్నయ్ పుల్లలమీద, పొందికగా కాటలు పేర్చివున్నయ్. ఇంట్లోవున్న ఫైవస్తువులూచినా, అతని పూర్వం ఆ ఇంట్లోవున్నవాళ్ళుచాలా పొందికగా కాపురంచేసుకున్న మనుషులని తేలుతోంది. వాళుఅందులో కాపురంచేసింది ఎన్నాళ్ళక్రితమేనా కానీ, కాఫీకెటిలు శుభ్రంగాతోమి గట్టుమీద బోర్లించి వుంది గరిటెలూ గట్రా యితర పనిముట్లన్నీ కూడా పొందికగా గోడలకు తగిలించి వున్నయ్

అతను వంటింటో నిల్చునున్నాడు. ఆ అమ్మాయి వెమ్మదిగా లేచి పాదాలు చప్పుడు గాకుండా పిలిలాబయటి కెళ్ళటం పసిగట్టాడు ఇంకా తాను మాటికాశే వున్నాడనేభ్రమలో పెట్టాలనుకున్నాడు. తిరిగి లోపలికి వస్తున్న అడుగుల చప్పుడైంది. పొయ్యిమీద చిటపటలాడుతున్న కొడిగుడ్డు అమాంతందించి క్రింద పెట్టాడు. తాను వంటింటో వున్నాడనే అతనికి తెలుకుండా.

రెండు నిమిషాల్లో వంట యారభ్యమూ పూర్తిచేసేశాడు. తెరిరెండేసి కోడిగుడ్డూ, టొమాటోలూ, పెప్పుడూ, కాఫీ 'ట్రే'లో అమర్చాడు పెద్దగిన్నె దమలా గిన్నె పొయ్యిమీద పడేసి, 'ట్రే'తో పాటే పడికగదిలోకి బయలుదేరాడు. మెరుడల్ సాగుతూ గీతం పాటపాడుతూ పాడుకుంటూ ఆ అమ్మాయి మేలుకునే వుందని అతనికి తెలుసు అయినా నిద్రపోతున్నట్టు నటిం చి నిద్దామనుకున్నాడు

అతను తీరాగదిలోకి వెళ్ళి చూసే పరికి ఆ అమ్మాయి నిద్రపోతోంది. నిజంగా నిద్రపోతోంది. అతని అనవాసానికి పట్టరగాలు లేవు. ట్రే మీద వున్న గిన్నెలన్నీ బోల్తాలు కొట్టేటంతగా పరపరపడై ఊగి పోయాడు.

అతిప్రయత్నమీద తిమాయించుకుని ఆ ప్రమాదంనుంచి వాటిని కాపాడాడు పక్కకు చేరువలో వున్న బాలకోయి చక్కటి పెద్దమీద ట్రే నిమ్మదిగా దించేశాడు. ముసుగు పైకెత్తి తానుకూడా వెమ్మదిగా పక్కలో కేశాడు. ప్రియురాలిని నిద్రాధరంగం కలుగుతుందేమో నన్న భయంతో ఊపిరి కూడా బిగ్గరగా విడవటంలేదు. ప్రశాంతంగా పడుకుని నిద్రపోతోంది. వెమ్మదిగా లేచి ముఖం మీదికి వంగి పెదవులతో బుగ్గలు స్పృశించాడు.

వెమ్మదిగా కన్నులు విప్పిచూచింది— పెదవులు కలుసుకున్నయ్.

చివాల్న పెనక్కుతో పేసింది. 'మా ఇ! కాఫీవాడ చెస్తోంది'—

అతను పక్కలోనుంచి క్రిందికి దూకి ట్రే తీసుకొచ్చి పక్కమీద పెట్టాడు. ఒక్కక్క ముక్కతీసి ఆ యువతి నోట్లో పుక్కుతున్నాడు. మంచంపట్టేమీదకూర్చుని తానుకూడా నిగకెట్ పీలుస్తూ 'నీ కాళ్ళు బలేపంచుగా వుంటయ్సుమీ!—నీ వెప్పుడు పరిశీలనగా చూశ్లేలేదూ' అన్నాడు.

'అడవాళ్లు మొగాళ్ల కాళ్ళ పంగతి మాట్లా డొచ్చా!—నీ కాళ్లుమాత్రం అందంగా లేవూ?—

'ఉన్నాయో లేవో నువ్వే చూడ రాదూ?'

పక్కమీదినుంచి క్రిందికిదిగి కాళ్లు ముట్టుకు చూస్తున్నాడు. గడియారం వెమ్మదిగా జారి నేలమీద పడ్డది

ఇద్దరూ గుప్పులు చేసుకున్నారు! ఎక్కడనే పాడుచున్నదో ఎలా తెలుసుకో గలిగావ్?—అరె! వంట యారభ్యమూ పూర్తిచేసేశావు. తెరిరెండేసి కోడిగుడ్డూ, టొమాటోలూ, పెప్పుడూ, కాఫీ 'ట్రే'లో అమర్చాడు పెద్దగిన్నె దమలా గిన్నె పొయ్యిమీద పడేసి, 'ట్రే'తో పాటే పడికగదిలోకి బయలుదేరాడు. మెరుడల్ సాగుతూ గీతం పాటపాడుతూ పాడుకుంటూ ఆ అమ్మాయి మేలుకునే వుందని అతనికి తెలుసు అయినా నిద్రపోతున్నట్టు నటిం చి నిద్దామనుకున్నాడు

అతను తీరాగదిలోకి వెళ్ళి చూసే పరికి ఆ అమ్మాయి నిద్రపోతోంది. నిజంగా నిద్రపోతోంది. అతని అనవాసానికి పట్టరగాలు లేవు. ట్రే మీద వున్న గిన్నెలన్నీ బోల్తాలు కొట్టేటంతగా పరపరపడై ఊగి పోయాడు.

అతిప్రయత్నమీద తిమాయించుకుని ఆ ప్రమాదంనుంచి వాటిని కాపాడాడు పక్కకు చేరువలో వున్న బాలకోయి చక్కటి పెద్దమీద ట్రే నిమ్మదిగా దించేశాడు. ముసుగు పైకెత్తి తానుకూడా వెమ్మదిగా పక్కలో కేశాడు. ప్రియురాలిని నిద్రాధరంగం కలుగుతుందేమో నన్న భయంతో ఊపిరి కూడా బిగ్గరగా విడవటంలేదు. ప్రశాంతంగా పడుకుని నిద్రపోతోంది. వెమ్మదిగా లేచి ముఖం మీదికి వంగి పెదవులతో బుగ్గలు స్పృశించాడు.

వెమ్మదిగా కన్నులు విప్పిచూచింది— పెదవులు కలుసుకున్నయ్.

చివాల్న పెనక్కుతో పేసింది. 'మా ఇ! కాఫీవాడ చెస్తోంది'—

అతను పక్కలోనుంచి క్రిందికి దూకి ట్రే తీసుకొచ్చి పక్కమీద పెట్టాడు. ఒక్కక్క ముక్కతీసి ఆ యువతి నోట్లో పుక్కుతున్నాడు. మంచంపట్టేమీదకూర్చుని తానుకూడా సిగరెట్ పీలుస్తూ 'నీ కాళ్ల

మద్రాసు ఆఫీసు:
5/149, బ్రాడ్వే, జి. టి. మద్రాసు.

ఆర్థిక చిక్కులతో విచారంగా ఉన్నదా?

మీ పనుస్య పరిష్కారమవుతుంది మీరు మంచి ఆదాయం గడించుతో వచ్చును. పూర్తి వివరము అడుగ వ్రాయండి.

VIJAYARAJAN WATCH Co,
89, Princess Street,
P O Box 2357, Bombay 2
మంచి జీతము, కమీషనుమీద ప్రతిష్ఠాత్మక ఏజంట్లు కావలెను.
HVB

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.
స్థాపితము: 1923.
హెడ్డాఫీసు: మచిలీపట్టణము
సీజను డిపాజిట్లు

మా బ్యాంకుయొక్క అన్ని బ్రాంచీలయందును సీజను డిపాజిట్లు మూడుమాసములు మొదలు జాలుగుమాసములవరకు తీసికొనబడును.

(ఎ) రు 1,000 లు, ఆ పైన మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-0-0-చొ॥ వడ్డీయివ్వబడును
(బి) రు 10,000లు, ఆ పైన మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-4-0-చొ॥ వడ్డీయివ్వబడును
(సి) రు 25,000 లు, ఆ పైన మొత్తములకు నూటికి సంవత్సరమునకు రు 3-8-0-చొ॥ వడ్డీయివ్వబడును

యిటువంటి డిపాజిట్లన్నియు 31-8-52 తేదీ తిరుపరి నిలువ వుండరాదు.

ఏలేశ్వరపు రామచంద్రమూర్తి
ఎం. ఏ., సి ఎ ఐ ఐ బి
జనరల్ మేనేజరు.

రేడియోలు
డ్రై బ్యాటరీ/ఎ సి/డి సి/7 వాల్వుల, అర్ ఎ. ఎ. లైన్ మ్యనల 8 బాండ్ అఖిల ప్రపంచపు అమెరికన్ హారబుర్ రేడియోలు, కొద్ది స్టాకు మిగిలి తిగ్గింపుగా తీసుధర రు 595. అమ్మకపు ధర రు 299 నికరం టెలిగ్రాం ఇవ్వండి Manocha Ltd, 61, The Mall, Lucknow టెలిగ్రాం. "Manocha Lucknow."

పాలసుగంధ లేహ్యం
పనామోహములు మేహబొదలు, మచ్చలు, కురుపులు, దర్మవాతులు కుష్ఠు మలబద్ధము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అందించుటలో అద్వితీయమైనది 2 డబ్బీలు జాలును 20 తులముల డబ్బీ రు 2-0-0 పోస్టేజి వత్యేకము.
పి.సి.ఏ అండ్ కంపెనీ, ఆయుర్వేద నిలయం పెరిదేవి. (నెల్లూరు జిల్లా.)

గనోక్వెల్
ఉన్నిసగలకు గంటలలోగుణము
ఈశ్వరపార్శ్వశిరాజమండ్రి.

బోదజ్వర నివారణకు
మీకు అత్యంత ఆప్త మిత్రము
ఆర్సెనో-ట్రైఫాయ్
కలకత్తా క్లినికల్ రిసెర్చి
6, చారీఖీ రోడ్డు, కలకత్తా-13. | 10, కాడా విధి, కలకత్తా-16
బ్రాంచి:- సీతాబల్డీ, నాగపూర్.

గుప్త సమీక్ష

శ్రీ వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రిగారి షష్టిపూర్త్యుత్సవ సన్మాన సంపుటము

8-4 1948 తేదీన ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సిలరు డాక్టరు పరీక్షకులుంచి రామలింగారెడ్డిగారి అధ్యక్షతను సం 490 తిరువత్తూరు హైరోడ్ ముద్రాసున జరిగిన భాషోద్ధారక శ్రీ వావిళ్ళ వేంకటేశ్వర శాస్త్రులుగారి షష్టిపూర్తి సభా సమావేశ వృత్తాంతములు, సందేశములు గల 240 పుటల గ్రంథం- పై చెప్పిన వృత్తాంతములు సందేశములు మాత్రమే గాక యీ గ్రంథంలో చాలా మంది పండితులు రచించిన సాహిత్య పరిశోధక వ్యాసములు సుమారు 80 అమూల్యములైనవి చేర్చబడ్డాయి గ్రంథాలయములలో ముఖ్యముగా ఉండదగిన గ్రంథం ప్రతులు కావాలంటే వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్, ముద్రాసు అని వ్రాయాలి.

జాతి రత్నాలు

(గ్రంథకర్త శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి గారు, "సుశీలావాణి"- 'హిందూయతురాలు హైదరాబాదు (దక్కను) ఈ పుస్తకంలో (1) లక్ష్మణ జేవరనివ్వు (2) సత్యభామ పరసము (3) ధర్మాంగద చరిత్ర (4) ధర్మరాజు జూదము (5) ఊర్మిళా దేవి నిద్రకలవు. పై చెప్పిన వానిలో ధర్మరాజు తప్ప మిగిలిన వాటిలు కథలును పదవహితముగ హైదరాబాదు రేడియో నిలయ ముసుండి ప్రసారితములైనవి వానిని కొంత మార్చి "ధర్మరాజు జూదమును" చేర్చి యీ గ్రంథరూపమున గ్రంథకర్తచే ప్రచురింప బడింది పై చెప్పిన సంప్రదాయ సిద్ధములను శ్రీల పోటీలలోని సాహిత్య మాధుర్యమును గూర్చి పరస్వతీ దేవిగారు విపులంగా విమర్శించి వ్రాశారు. శ్రీ సురవరము ప్రతాపరెడ్డిగారు యీ గ్రంథానికి పీఠికను వ్రాశారు ఇది రమారమి 100 పేజీల గ్రంథం. మన శ్రీల పాతివ్రత్యం సాహిత్యంమీద మన పురుషులకు కూడా కొత్త మక్కువ కలిగించే గ్రంథం ఇది. వెల 1-8-0 పై చెప్పిన అడ్రెసుకే గ్రంథ కర్తకి వ్రాయాలి.

పతిత జీవులు

గోర్కీ రచనను మూలాధారంగా గ్రహించాలి శ్రీనివాసవాస చక్రవర్తిగారు "పతితజీవులు" అనే నాటకం వ్రాశారు కథావస్తువు సంఘంలోని క్రింది తిరగతి జనుల జీవితానికి సంబంధించినది కష్టజీవుల (శ్రమజీవుల పైతిక పతితానికి వారి ఆర్థిక దుస్థితికి ఉండే అన్యోన్యాశ్రయ సంబంధం యీ నాటకంలో ప్రదర్శింపబడింది నాటకజన గ్రామ్యవచనం. వారి అసభ్యభాష యథాతథంగా యీ గ్రంథంలో ధైర్యంగా గ్రంథకర్త ప్రయోగించి యున్నాడు. (Lower Depths) అనే దీ యీ గ్రంథమునకు మూలం వెల రూ 1-8-0, ప్రతులు కావాలంటే, బహితీ పబ్లికేషన్సు, బకింగుహాంపేట (పోస్టు) విజయవాడ

సూతన ఆదర్శ వాచకములు

(ప్రకాశకులు. శ్రీ ఆత్మారాం అండ్ కొ, రిజిస్టరు ఎడ్యుకేషనల్ పబ్లిషర్సు, అనంతపురం 1 వ ఫారం (మొదటిభాగం) వెల 0-12-0, 2 వ ఫారం (రెండవభాగం) వెల 0-8-0, 2 వ ఫారం (మొదటిభాగం) వెల 0-14-0; 2 వ ఫారం (రెండవభాగం) వెల 0-10-0, 3 వ ఫారం (మొదటి భాగం) వెల 1-0-0, 3 వ ఫారం (రెండవభాగం) వెల 0-12-0, గ్రంథకర్తలు విద్వాన్ చిట్టారామకృష్ణరావు బి. ఏ బి ఇడి అధ్యాపకుడు యల్ యం హైస్కూలు, సుత్తి విద్యార్థిని, సాహిత్యపరస్వతీ, సూకల పాటి పేరరాజు, రిటైర్డు తెలుగు పండితుడు; విద్వాన్ శిష్యుడు, న్యూనిపల్ హైస్కూలు తాడిపత్రి ఈ తెలుగ సాహిత్య వాచకములు ప్రభుత్వ నూతన ప్రణాళిక ననుసరించి వ్రాయబడినవి.

32 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డ్)
సర్వమేహచర్మరోగనిపుణులు
కుష్ఠు, బొల్లి కిగ్యారంటీచికిత్స
కేసులకు ఉచితము.
రెడ్డి అండ్ కో., గోపాలపురం
(పశ్చిమగోదావరి జిల్లా)

తెలుగు సాహిత్యములో స్త్రీల పాటలు

శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి

(గత సంచిక తరువాయి)

పురుషపాటలు పదివగారి మీదనూ భామగారి మీదనూ వియ్యాలవారి మీదను పరుషతో కూడిన హాస్యరసముతో నిండిఉంటాయి

భామాస్వయముగా తా పాటలలో పత్యభామాదేవినీ- అదిలక్ష్మినీ పేర్కొంటారు తిలపుల తీయమనటములో హృదయకవాటము తెరుపుకున్న అర్థము స్ఫురించుకూ ఉంటుంది

అప్పగింతల పాటలు—ఇవి కరుణారస భూయిష్ఠమైనవి కన్యక తిలిదండ్రులు తిమబిడ్డను అత్తిమామలకు భర్తకు వివాహమైనతరువాత అప్పగించునపుడు పాడేవి

కోడలూ మీ సొమ్ముకోడుకు మీసొమ్ము ఆడవారినికన్న అలసం లేనమ్మ

పిరిబంటి కోడలు మరుబంటి కొడుకు మనుకతో నీ భాగ్యమహిమ యేమమ్మా మా బాధకాదు-మీ కాలయా సుమ్మీ మెల్లగా నేర్పుతో పని చేర్చవమ్మా

ఇటువంటి మరొకటి వాడుకలో ఉన్నది.

అత్తిగారమ్మ-అరడిసేయకమ్మ పత్తులు పత్తకమ్మ ఒత్తిగిలి ఉండవమ్మ అని దైన్యముతో ప్రార్థించునట్లుగా ఉంటాయి. మరికొన్ని విడ్డను అత్తవారింటికి పంపునపుడు చెప్పవుతూట్టులు. అత్తమామల మాట ఆడి బాటరాదు పొరుగిండ్లకెన్నడు పోరాదు సుమ్మీ మరదలు కాపలు పరిహాసింపగను

చిన్న బోరాదమ్మ చిన్నారి చిలుక పరులతో పలుమారు భాషింపరాదు అంధు డైన అతిగోగి కేయుయైన పేదవాడైనను జాదారియైన ఈశ్వరుం డెరిడుగా ఇంతిసేవించు పెనిమిటే యొకదైవమని చూడ నమ్మా సూటు పనికి క్రిని మరి లేకు మమ్మా పుట్టిలుగాదమ్మ కొలతులకవని

అత్తల్లు విత్యింబు అలుల లకపుకు-

పుట్టింటనుండి అత్తవారింటికి వెళ్ళటము శ్రీ జీవితములో ముఖ్యఘట్టము కన్యక అత్తవారింటికి వెళ్లునప్పుడు ఆ కాలములో వయసు చాలా అల్పము ఆ చిన్న బాలిక మట్టు మర్యాదలతో అత్తవారింట - తిన తోటి వారిని తిన కంటె పెద్దవారిని మన్నించుకూ అత్తి మామలను తిలిదండ్రులనుకొని భక్తి గౌరవముతో సేవించుకూ సేవకులకు తిలలోని బాలుకవలె మెలగుకూ ఉండవలసియుంటుంది వీరందరూ ఒక ఎత్తూ-పెనిమిటి ఒక్కడూ ఒక ఎత్తూ. అతి డెబుంటి వాడైనా దేవునివలె భావించి-ఆరిడి సే మమ్ముకొని జీవించటమూ-ఆరిడి అదుపు ఆజ్ఞలలో ఉండి కమసమ్మలలో మెలగటమూ-స్త్రీ ధర్మము కనుక ఆ సూత్రులను ఏమీరకుండా బాల్యమునుండి ఉగ్గుపాలతో నూరిపోస్తూ ఉండేవారు ఇప్పుడు వృక్షశాస్త్రజ్ఞులు భిన్నజాతి కొమ్మను తీసుకొనివచ్చి మరియొక చెట్టుకు కలపటమూ-అది చిగిర్చి పుష్పించటమూ ఈ కాలములో మనము చూస్తున్నాము. క్రొత్తగా అతికబడిన కొమ్మ మంచి పుష్టికలదయి అతికించబడిన క్రమము సక్రమ మైనట్లయితే అది చిగిర్చి పుష్పించటము జరుగుతుంది అభాగమే స్త్రీ జీవితములో వర్తిస్తుంది. ఆ బాలికకు ఎంతి విద్యా-సంస్కారము-జ్ఞానమూ ఉంటే బాల్యమునలో పరాయి వారిని ఆత్మీయులుగా భావించి మెలగగలదు. నిజముగా స్త్రీ జీవితము అనిధారా ప్రతిమువంటిది ఈ పాటలు మనకు వేయినోళ్ళతో చాటుతాయి పెండ్లి పందిర్లనుండి అలుకపాటలు-పెండ్లి పాటలు మొదలైనవి సందర్భోచితముగా ఉంటాయి

ఇదిగాక స్త్రీలు తీరిక సమయములలో పాడుకొంటూ ఉండేవి వీటి కంటె పెద్దపాటలు వాటిలో ధర్మరాజు జూదము ప్రసిద్ధమైన భారతికథ. రాజసూయాగావంతిరము ధుర్యోధనునిచే ప్రేరితుడైన ధర్మరాజు మాయజూదములో రాజ్యమును-తమ్ములనూ భార్యనూ పణముగా పెట్టి ఓడిపోతాడు అప్పుడు రారాజు ద్రౌపదిని సభలోనికి ఈడ్చి తెప్పించి (ద్రౌపదీ వస్త్రాపహరణమును తుపెట్టినాడు (ద్రౌపదికి శ్రీకృష్ణుని (శ్రీదానము లభిస్తుంది. ఈ పందిలో అంధుడైన వృద్ధరాజు (ద్రౌపదికి కోరిన వరములిచ్చి పంపుతాడు. ఈ కథలో (ద్రౌపది కాలితో ఘాచికలను తోస్తూ పందెము వేసినదనీ తిను రాజ్యమును తిరిగి గెలుచుకొన్నదనీ వివరించబడ్డ ఉన్నది దినిలో లక్ష్మీదేవికి జ్యేష్ఠాదేవికి జరిగిన వివాదము చాలా యింపుగా ఉంటుంది ప్రాచీన సాంప్రదాయములకు ఆచారములకు వ్యతిరేకించి నడచినటయితే దారిద్ర్యము సంక్రమిస్తుందనీ వివరించి యున్నది లక్ష్మీదేవి లోకోత్తరశేజో ధర్మనిరతుడైన ధర్మరాజునుగురించి జ్యేష్ఠాదేవితో చెప్పుతుంది.

అతిక పిడివయిట్టి యాగడపలను తా నెన్నడునుగాని దాటదేరాజు దివ్యలేని గృహముదెప కూడెందు చూడుక్కుల బరపుడు చూడదేరాజు నిరాడి లేనింట నిలువదేరాజు ఏ ధర్మవందను పెడబాయలేను పతిపాతిము సభిపలుకదే రాజు ఏ ధర్మవందను పెడబాయలేను జంటగా పెండ్లిండ్లు సల్పదేరాజు ఏ ధర్మవందను పెడబాయలేను అని దర్శిస్తుంది

లక్ష్మణదేవరనివ్వు - రావణ వధానంతరము శ్రీరామ చంద్రుడు అయోధ్యా పురము ప్రవేశించిన తరువాత జరిగిన విచిత్ర సంఘటనయిది ఒకనాడు శ్రీరామ చంద్రుడు పన్నెండు సమలలో నింగు కొలువు దీర్చియుండెగా ఆయన సమీపమునున్న లక్ష్మణుడు పక్కన నవ్వుతాడు అతినివ్వు ఆ సభిలో పెద్ద కలవరమును రేపుతుంది సభాసదులందరు ఆత్మ పరీక్షలు చేసుకొని తిమలోగల దోషములకలక్ష్మణస్వామి నవ్వియుండవచ్చునని నిర్ణయపడి తిలలు పాల్పుకుంటారు

తినలోన కళిమాళి తలపోసెనట్లు। జాలరివిధుల నిలి కవ్వకను జడలెత్తి తిరుగుచు ముడిచికొంటివని తిలచి లక్ష్మణమూర్తి తా నవ్వినను కొలువులో కంకరుడు తిలవంచుకొనెను.

ఈ విధముగా పథ కలవరపడిపోతుండ గా శ్రీరామచంద్రునికి తిమ్మని అహేతుకమైన నవ్వు కోపాకారణమైనది. తిమ్మనిమీద పట్టరానిఆగ్రహము కలిగినది. తలవరుపటకు సిద్ధపడినాడు. అప్పుడు లక్ష్మణస్వామి-సీతారాములు అడవిలోయుండగా రాత్రి వేళ కర్పూర న్యగ్రోధ లేకుండా వారి నిద్దరిని కాపాడెనుకొరకు తాను నిద్రనువిసర్జించి సేవించినానని—ఇపు డయోధ్యాపురము రాగానే తినకు తనుపరచ్చినవదని అదే నవ్వునకాలం మని చెప్పినాడు తన పాటలలో శ్రీరామ చంద్రునికి పోదరునిమీదగల వాత్సల్యము ను లక్ష్మణుని భ్రాతృభక్తి వర్ణనాతీతములు.

ఊర్మిళాదేవి నిద్ర- శ్రీరామ లక్ష్మణులు వైదేహితో అడవులు సేగింపుడు ఊర్మిళాదేవి గాఢ సుప్తిలో వారు తిరిగి వచ్చేవరకు ఉంటుంది శ్రీరామ పట్టాభిషేకమైన తరువాత లక్ష్మణుని చిన్నలోయిన ముఖమును గమనించి వదిలెనారు- మరదిని ఊర్మిళాంతఃపురములోనికి పంపుతుంది నిద్రమత్తులో ఉన్న ఊర్మిళ- లక్ష్మణస్వామిని పరపురుషునిగా భావించి- పరస్త్రీని గోరి చెడిపోయినవారి పేరులన్నీ ఏకరువు పెట్టి- మా అక్కమరిది అసాధ్యుడు- నీవురాగా చూపినట్లయితే నిలువు వా చిల్చేస్తాడంటుంది లక్ష్మణుడు నవ్వుకొని, తాను అడవులలో ఆనేక కష్టములు పడవచ్చినామని, తా నే లక్ష్మణస్వామినని అంటాడు. ఆమె ఆ నిద్రమత్తులో ధీరులవలె మీ రిద్దరన్నదమ్ములుంటేగా మా అక్క రాక్షసుల పాలుపడటము ఎట్లా సంధివించిందీ అని ప్రశ్నించుతుంది. లక్ష్మణస్వామి జరిగినకథను చెపుతాడు ఆమె కది పనికిలేనిదా తోస్తుంది కాని పీతిమ్మ అగ్నిప్రవేశమువాట వినగానే దిగ్గునపడికమిద లేచి కూర్చుంటుంది ఈ కథ చాలా రమణీయముగా వర్ణింపబడినది

పత్యభామ పరసము- ఇది సత్యాకృష్ణుల (శృంగారకలీవిలాసము. శ్రీకృష్ణుడు మాటలతోనూ, వాగ్దానములతోనూ తినకు సత్యభామదగల ప్రేమను బుజువుపరచుకొని, ఆమెకు నివేదించుకుంటాడు. కాని ఆమెమమ్ముడుకడకు ఆమెపాదాలను మరొకవారి స్పృశించి తిలపడుతాడు. ఆమెను సమ్మంచటానికి వేయి పన్నాగాలు పన్నుతాడు. అద్దమువలెనున్న ఆమె హృదయములో సవతులు ప్రతిబింబాలు ప్రతిమమమా కనపడుతుంటాయి ఆమెజీవితము సమ్మకములేని స్వామికి సుఖము లేదన్నట్లుగా ఉంటుంది ఆమె మనఃప్రవృత్తి తెలిపిన గోపాలునిచేత లన్నీ కొంటెచేష్టలు. వారిద్దరివాదనలతో శృంగార రసము చిప్పిలుతూ ఉంటుంది ఈ పాట

ధర్మాంగద చరిత్ర- ఈ కథఅభూతి కల్పనలతో నిండివున్నదని పండితుల అభిప్రాయము పత్యపత్యముల వివాదం ఎట్లున్నా ఈ పాటమాత్రము చాలా కాలమునుంచీ ప్రచారములో ఉన్నది కార్తీకమాసములో బాగ చతుర్థినాడు ఈ పాటను స్మరించని వారుండరు స్త్రీ జీవితములో దీనికు ఎంతటి ఘనకార్యములైనా చేయించ గలదను నమ్మకమును పుట్టించగల కథ యిది మూఢవులకు పామువుట్టటమూ, తిలి దండ్రుల దుఃఖమూ, మంత్రిఆలోచన, ఆ మాయకు రాలైన బాలిక మనదానికి వివాహము చేయుట, ఆ బాలిక పామువో పుణ్యక్షేత్రములన్నీ తిరిగి-పతికి మానవరూపము నిప్పించటమూ మొదలైన అద్భుత కరుణారసముల కొలికించే గాథ యిది

కుళీనకుచ్చలదరిత్ర-రామునిపత్నియయిన సీతిమ్మ కరుణామయగాథయిది ఉత్తరాయణములోని సీతాపరిత్యాగ ఘట్టమూ-సీతిమ్మ దుఃఖము శ్రీరాముని హృదయ భేదన-తుళిలవులకు-తాళికాగాను చెప్పిన రామాయణ కథాధారకుడైన రామునిమీద కోపము - అశ్వమేధయాగము-తుళిలవుల రామాయణ సంకీర్తనమూ-వర్ణనాతీతము. లంకాయాగము శ్రీరాముడు రావణునితో చేసిన యుద్ధమును వివరించిన పాట యిది.

ఉప్పలోసమువచ్చి కుగ్రీవుడా నేను కప్పరమును గొల్పోతివి. అని లక్ష్మణుడు మూర్ఛపడినపుడు శ్రీరాముని విలాపము మొదలైన సంఘటనలతో నిండిఉంటుంది. గంగా గౌరి సంవాదము పతుల బాధలతో నింతిగా ఉంటుంది గోపుపాట—తినను మ్రింగవచ్చిన పులికి గోపు-తిన విడ్డలకు పాలిచ్చి తిరిగివస్తానని జాగ్రావము చేసి ఇంటికి వస్తుంది. ఆ దూడలకు యిక్కముందు తల్లిలేక పోతుందికదా అని దుఃఖించుకుంటుంది. ఇదుగుపాదుగు అవులకు ఆ దూడలను అప్పగించుతుంది కళ్ళనీళ్ళతో-తిడబడుచున్న పాదములతో పులిని సమీపించి తినను ఆహారముగా దీసుకొమ్మంటుంది, గాని దాని సత్య సంధతకు వ్యాఘ్రము లోని కార్యము-పశుత్వము నశించి, మానవత్వమును దాటే జీవత్వము కలుగుతుంది ఈ పాట కరుణారస భూయిష్ఠమైనది.

కూలవమ్మ సంకీర్తనమునందు సుమతీ శతకమువంటి నీతి బోధాత్మకమైనది అన్నమిచ్చినవాని- అతికనిచ్చినవాని అవమానించిన పాపి ఓ కూలవమ్మ దుర్యోధనుడు భోగి - ధర్మరాజొక భోగి - అర్జునుండొక్కోగి ఓ కూలవమ్మ- ఎంతి చేసిన వాని కంతి ఫలమే గాని

చింతిసేయగ నేల ఓ కూలవమ్మా— ఇదిగాక ఇంకనూ అనేక పాటలు- పత్యాద్రౌపది సంవాదము - విరాటము-తులసీ మాహాత్మ్యము-కుచేలోపాఖ్యానము-సుధాధరతుల అగ్నిప్రవేశము- సెంచీత పాట-మొదలైన స్త్రీల పాటలు అనేకముగా ప్రచారములో ఉన్నాయి

ఇవన్నీ సులభమైన - మనోహర శైలిలో-మధుర భావములతో-సుచితోపమానములతో-అనుళృతమైనవిగా నుతో - మంగళకరమైన రాగములో ఉన్నాయి ఇవి చాలా కాలము వాక్సాహిత్యముగా నిలచియుండు పలవ తిప్పల కుప్పలైనవి వాటిని ఆ విధముగా నే తిప్పల తిడికలుగా అచ్చువేసి అణాకొక పుస్తకమునకొక వెల్లకిందకూడి అమ్మకమ సాగించుచున్నారు ఆపదక్షర్ల దివ్యనామములను మనము తెలిసికొనవలెను కాని పండితులైనవారు వాటిని పరిశీలించక్కగా ముద్రించి ప్రచారమునకు తీసికొని రావలసిన బాధ్యత వహించి పట్టయిన ఆ పాటలలోని విజ్ఞానము చక్కగా ప్రచారములోనికి రాగల పనటములో సందేహములేదు

[జనగామ హిందీ ప్రేమీమండలి వార్షికోత్సవతిబాటి ప్రసంగం.]

చిన్ననాటి కలలు

(5-వ పేజీ తరువాయి)

ప్రయత్నించదు ఒంటరిగా యీ చీకట్లో నే వుణ్ణిస్తాడు'

అతను లోపలికి రాలేదు గోడమలుపు దిరుగుతున్నట్టు అడుగులరప్పుడు వినిపించింది

'అతను జాగ్రత్తగా ఊహించి నే నన్ను కౌపిలు యిక్కడే వుణ్ణిస్తాడు నన్ను ఏమీ ప్రశ్నించదు ఇద్దరం ఒకరితో ఒకరు ఏమీ మాట్లాడకుండా కొండకోపుగుహకి ఎక్కి పనక్కుతిరిగి యీ యింటి వంక దూస్తాం. ఇదంతా అతను పరీక్ష ఊహించ గలిగితే నేను శాశ్వతంగా అతనికి దక్కి పోతాను ఏ స్త్రీ ఏ పురుషుణ్ణీ ప్రేమించ నంతగా ప్రేమించుతాను.

క్షీణమాగి వరండాలోకి వచ్చింది అతను ఏమీ మాటాడకుండా వచ్చి సామాను పంచులను జాగ్రపేసుకున్నాడు యింటికి తాళం పెట్టండి. ఇద్దరూ మౌనంగా జనులు దిరి కొండకొమ్ముపిడి కౌపుతోన్నారు అపిడికి ఉత్కంఠ కలుగుతోంది అతను ఏమీ మాటాడ గూడెదు—ఇప్పుడప్పిడే గాదు'

ఇద్దరూ కొండకొమ్ము నిలుచున్నారు ఇద్దరూ ఒక్కసారి వెనక్కు తిరిగారు ఇద్దరూ ఒకసారి ఇంటివైపు పొరజూచారు తలపైకెత్తి అతని వంక చూచింది అతను చిరునవ్వునవ్వాడు

మిలమిల మెరుస్తున్న కళ్ళలోకి చూస్తూ. 'మన యిల్లు!'

'మన దానికి?—

'అవును—ఈక్షణంనుంచీ మనజీవితాలూ, ఇప్పుడు లోపలలేదు '

అతని అయోమయమై పోయింది 'కనుసారి నేను పరిగా ఊహించ లేక పోతున్నాన్ను' అని తెల్ల పోయి చూశాడు

'నువ్వు ఊహించగలవని నేను అనుకోలేదు కూడా ప్రతి సంగతీ నీకు తెలిసిందేనాకి—నీకు తెలియని సంగతులుకూడా ఒకటి రెండు ఉండాలి'

కూలాక్షుగా యిద్దరూ మళ్ళీ ఇంటి వంక చూశారు ఉల్లి పొర లాంటి మంచు తెర పరస్సు పీడినుంచి పైకి లేస్తోంది.

'చూడిప్పుడు—ఇల్లు ఏ రంగులో వుంది'—

'ఎరుపు'—ఆలో చించకుండా అనేశాడు

కనుకనా అతన్ని సమీపించింది తమ పెళ్ళికళ్ళు చేసుకుని అతనివంక చూస్తూ.

'ఇప్పుడు బాల్యదశ శాశ్వతంగా తొలగిపోయింది! (కాపీరైట్)

జీవిత చిత్రం:

హైదరాబాద్ కొత్త ఆహారమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు

హైదరాబాదుకొత్తమంత్రివర్గంలో పరిక్రొత్తగా అధికారపదవిలోకి వచ్చినవారు డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారు సంస్థానాన్ని పట్టి పీడిస్తున్న రైతు సమస్యను తుణ్ణంగా అవగాహన చేసుకొన్న వీరికి ఆహార, వ్యవసాయశాఖలు అప్పగించడంచాలా సమంజసంగా వుంది

చెన్నారెడ్డిగారు 32 ఏండ్ల యువకుడు 1934-లో ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణుడై 41-లో వైద్యపట్టం పొందారు. ధూపూడు తాలూకా నిరిపురం వాస్తవ్యులైన రెడ్డిగారు, విద్యార్థిదశలోనే ప్రజా సేవాభిలాషులై కార్యరంగంలో ప్రవేశించారు.

పది పన్నెండేళ్ళ ప్రాయంలోనే ఆంధ్ర యువజన సమితి స్థానికులలో ఒకరై, తిదధ్యక్షులుగా, కార్యదర్శిగా చాలా కాలం పనిచేశారు ఆంధ్రమహాసభలకు వలంటీర్లను సమకూర్చుతూ వుండేవారు 1935 లో అంటే 16 వ యేట ఖద్దరు ప్రచారం విశేషంగాచేసి, సంస్థానం మొత్తం మీద ఆ పని చేసినవారిలో ప్రథమ బహుమతిపొందారు అప్పటినుంచే రాజకీయ మహాసభలకు హాజరుకావటం ప్రారంభించారు. 1940 లో ఆంధ్ర విద్యార్థి మహాసభకు స్థాపించారు రెండు సంవత్సరాల పాటు దానిని దిగ్విజయంగా నిర్వహించి, అఖిల సంస్థాన విద్యార్థి మహాసభలో విలీన మొనరించారు

వైద్యపట్టం పుచ్చుకొన్న తర్వాత ఒక ఏడాది ఉస్మానియా జనరల్ ఆస్పత్రిలో ఉద్యోగంచేశారు తర్వాత రాజీనామాఇచ్చి, స్వంత ప్రాక్టీసు పెట్టారు (శ్రద్ధాసక్తులతో వృత్తినాగించి నెలకు రూ 2000/-లు సంపాయించేస్థితికి చేరగలిగారు.

కొండా వెంకటరంగారెడ్డిగారు ఆంధ్రమహాసభ అధ్యక్షులైనప్పుడు చెన్నారెడ్డిగారు కార్యదర్శి పదవిని ఎన్నికైనారు అత్రాఫ్ బల్లాజల్లా సంఘానికికూడా కార్యదర్శి అయారు.

పిదప సంస్థాన కాంగ్రెస్ నిషేధానికి గురి అయినప్పుడు దానిస్థానే మరొక కేంద్రసంఘము ఏర్పాటు చేయవలసిన అవసరం కలిగింది ఇందు నిమిత్తం ఏర్పడిన ఉపసంఘ సభ్యులలో చెన్నారెడ్డిగారొకరు 1946లో సంస్థాన కాంగ్రెస్ పైనిషేధం తొలగిన తర్వాత రెడ్డిగారు స్థాయిసంఘ సభ్యులైనారు. హైదరాబాదు పట్టణ కాంగ్రెస్ సంఘానికి కార్యదర్శి కూడా అయారు. స్వామిజీ తినమొదటి కార్యవర్గాన్ని రద్దుచేసి, తిరిగి యేర్పరచేటప్పుడు అందులో చేరవలసిందని అహ్వానించగా, రెడ్డిగారు విరాకరించారు సంస్థాన కాంగ్రెస్ ప్రథమ వార్షికోత్సవంలో రెడ్డిగారు అహ్వాన సంఘ కార్యదర్శి, 1947 సెప్టెంబరులో ప్రభుత్వాన్వేషణ నిరసిస్తూ పెద్ద విద్యార్థి సమావేశం ఏర్పాటుచేశారు అప్పుడాయనను అరెస్టుచేసి రెండు పోలీసు కేసులు పెట్టారు. కాని తిగిన ఫలితం పొందదగినకాలం యింకా రాలేదు ముఖ్య పరిష్కారాలూ, ప్రయాణం-వారాంతంలో జరపడం మంచిది.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో శుక్ర-శుక్ర, బుధులు మీకు అనుకూలురు - ముఖ్య రాజకీయ గ్రహం కొన్ని విధములైన ఖర్చులకు వీలు కలిగించినా -ఉద్యోగ నాకరీల్లో అనుకూల మార్పులనూ - పేరు ప్రతిష్ఠలనూ-కుటుంబ సౌఖ్యాన్నీ - మంచి వరుంబడినీ - కలిగించ కలిగేయున్నవి వస్తువులూ-వాహనాలూ కొనడానికీ-స్థల మార్పులకూ అవకాశాలుంటవి ఆరోగ్యం తిన్నగా యుండేదు మనస్సు సదా ఆలోచనలతో నిండే యుంటుంది ప్రయాణంవల్ల (శ్రమా-విచారం కలుగుతుంది పరిష్కారాలకూ -ఇతిరులను కలవడానికి 1d-14-12 అనుకూలం.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో ముఖ్య(గహబలం(శని కుజులు తిప్ప) కార్యసిద్ధినీ, పలుకుబడి కలవారి పరిచయాన్ని కుటుంబంలో సౌఖ్యాన్నీ ఉద్యోగనాకరీల్లో అనుకూల మార్పులనూ కలిగించును సంఘవ్యవహారాలలో అనుకూలతా అగుపడదు పరిచయులు అల్పంగా చూడవచ్చు. దూరపుబంధువులు ఆపదలో యున్నట్లు వింటారు ఇంట్లో చిన్న వస్తువులు చోరీ పోవడం కలుగుతుంది ఆరోగ్యం గతివారంలో కన్నా మేలుగా యుంటుంది. విద్యార్థులకు మంచికాలం

కర్కాటకం(పునర్వసు4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో ముఖ్య(గహబలంలో శుక్రకళలు మాత్రమే ఎక్కువ అనుకూలుగు వాతావరణం మార్పులవల్ల ఉష్ణాతిశయంవల్ల తిపకలలుకుతుంది శ్రేయిను కలిగించే ప్రయాణం కలుగును పుణ్య, శుభకార్యాలు నిర్విఘ్నంగా పాసుతవి ఆర్థికవ్యవహారాలవల్ల ఆప్తులతో బంధువులతో దూరం కావలసి వస్తుంది 15, 16, 17 లో స్పెక్యులేషన్ వ్యాపారాలూ లాభించకలవు వారాంతంలో మిత్రులవల మేలు కలుగుతుంది.

సింహం (మ, పు, ఉత్తర 1 వ పాదం)

ఈ వారంలో శుక్ర, గురు, బుధ, శుక్రులు అనుకూలురు పంపుకువ్యవహారాలలో పట్టుదల మీకు విజయాన్ని సాధించకలదు ఆర్థికాభివృద్ధి కలుగుతుంది కాస్త శ్రమపడుతూయున్న ఆప్తులను మీరు మరుస్తారు కాకాలిక పరిచయులతో స్నేహికి ఎక్కువ ఖర్చులు చేస్తారు ఆరోగ్యం గతి వారంలోకన్నా తృప్తికరంగా యుంటుంది పరిష్కారాలకూ (ప్రయాణానికి 17, 18, 19 అనుకూలం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో చెప్పుకోదగిన అనుకూల(గహం ఒక్కటీ మీకు లేదు.అయినా-వాహనకార్యాల్లో దేనిలోనూ ప్రవేశించకుండా యున్నదానితో తృప్తిపడియుంటే మీకు కలుగబోయే లోపం ఏమీ యుండదు ఇరుగు పొరుగు సుఖకర్షణలకు గురికావద్దు - పెట్టుబడులూ (ప్రయాణం - పరిష్కారాలూ ఆపుకోవండి ఆరోగ్యం ఆపంతృప్తికరంగా యుంటుంది ఆప్తులకూ మీవల్ల విసుగు కలుగుతుంది చెలికివచ్చిన డబ్బును పదిలంగా దాచుకోవండి - పెట్టుబడులు ఆపండి

తుల (చిత్త 3,4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

మనోహ్లాదమైన చల్లదనం హాయికలిగించును

బెంగాల్ కెమికల్ వారి

గోల్డెన్ అమ్లా

తల నూనె

దాని నాణ్యత, సువాసన సాటిలేనివి పుష్కలముగా శిరోజములను పెంచుటకు త్రేష్ఠమైనది

నేటి నుండి వాడబడ్డ మొదలు పెట్టండి. పెద్ద సీసాలన్నిటి తోను దొరకును

బెంగాల్ కెమికల్

కలకత్తా - బొంబాయి - కాన్పూర్

ఏజంట్లు:

ఎస్. జేయాయ్‌గాండర్ & కంపెనీ, 41, బందరువీధి, మద్రాసు.

బహుమతి రు 500

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును

రంగులమయిచి మోసపోవద్దు అది కాత్కాలికము మా నువ్వనగల "మహ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారై 60 వంట వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చలవనిచ్చును ఉన్మాదము, తలనొప్పి, వగైరా జబ్బులు రానీయదు. "శ్రావకశ్రీ" ని కంటిభూమును వృద్ధిచేయును కొద్దిగా శిరోనివుంటే ఒక సీసా రూ 3-8-0, రెండు సీసాలు రూ 5-0-0 వగము నెరిసివుంటే, ఒకసీసా రు 5-0-0 3 సీసాలు రూ 12/- పూర్తిగా నెరిసి వుంటే ఒకసీసా 7/- 3 సీసాలు రూ 18/ ఇది పనిచేయదని నిరూపించిన రూ 500/-

INDRA LABORATORIES

(1[illegible] Raj Dhanwar (H Bagh)

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను నిరపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టరు) వేసికొనవలె ఒక్కరోజాలో తిరిగి యథావత్తరమ మొదలుపెట్టును రు 7-0-0 సంతాన నిరోధమునకు పర్యవసాత్కాలికము రూ 4/- పిల్లలకాలము రూ 7-8-0. వి పి అదనాలు 14

(ఒరుబీజము) పిల్లలు కాయకపోవు. ఒరుబీజము వాతరోగము పి పెర్ అయిల్‌తో వెంటనే నివారింపబడును మొద్దబారుడు, నొప్పి వాపు [illegible] రోగి 4. రోగికి మంది రూ [illegible]

KAVIRAJ R N CHAKRAVARTY (A P) BHAWANIPORE — CALCUTTA 25.

స్టాకిస్టులు:-మెస్సర్సు మిలర్ అండ్ మిల్లర్, 157, బ్రాడ్వే, మద్రాసు

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్ ఆఫీసు · మద్రాసు

లోకల్ ఆఫీసులు

ఎస్ప్లనేడ్, పాండీ బజార్, పేట, ఎగ్మూరు, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, రాయపేట, మైలాపూరు, నాగరాయ నగర్, పెరియమెట్టు, పురసవాకం, రాయపురం, తాంబరం (Sub-urban) మద్రాసు రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయిలోను, బ్రాంచీలు, సబ్ ఆఫీసులుకలవు

మూలధనము

వసూలయినది రు 72,00,000
రిజర్వుఫండు రు 53,00,000
రిజర్వుఫండ్ రు 62,00,000

అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

ఎన్ గోపాల అయ్యర్, సెక్రటరి.

ప్రత్యేక తగ్గింపు!

మ్యాకో రిస్టువాచి పెంటర్ పేకింగ్ కం డయల్ రేడియం రు 20/-లు మాత్రం

రైల్వే టైమ్‌పీస్ పాకెట్ రేడియం డయల్ 5 సంవత్సరాల గ్యారంటీ రు 12/-లు మాత్రం

FREE INDIA WATCH Co, Post Bag No 6724 Calcutta-7

"బ్రాహ్మీ టేబ్లెట్సు"

పక్షవాతము, మూగ, మందమతి, హిస్టీరియా, వెర్రి, నిద్రలేమి, వగైరా తలరోగములకుగల, జ్ఞాపకశక్తి బుద్ధిబలమునొసగును విద్యార్థులకు, వర్తకులకు ఉద్యోగులకు అమృతోపమానమైనది 80 టేబ్లెట్సు బోన్ఫుఖర్చులువగా రు 5-0-0, లభించు మెడికల్ స్టోర్సు, రాజమండ్రి

మలయాలో బ్రిటిష్ చర్యలు

తిరిగి మరొక గ్రామంపై సాముదాయక జరిమానా

సింగపూర్, ఏప్రిల్ 10 మలయాలో బ్రిటిషు అధికారులు తిరిగి మరొక గ్రామంమీద సాముదాయిక జరిమానా కర్ఫ్యూల్ మొదలైన శిక్షణ చర్యలను ప్రారంభించారు. గ్రామస్థుల బియ్యం రేషన్ వారానికి 5 కట్టేలనుంచిమూడు కట్టేలకు తగ్గించబడ్డది. గ్రామంలో రెండువారాలకు సరిపడే బియ్యం మాత్రమే ఉంచి, మిగిలినది బయటకుతీసుకుపోబడ్డది.

ఇదంతా సుంగెయ్ పెలెక్ అనే గ్రామంలో జరిగింది ఆ గ్రామస్థులు కమ్యూనిస్టు విప్లవవాదులకు సహాయపడుతున్నారన్న కారణం చెపుతూ బ్రిటిషు అధికారులు ఈచర్యను తీసుకుంటున్నారు. రెండువారాలుకూడ గడవకముందు, బాంబోగ్ మూలిం అనే గ్రామంమీద ఇటువంటి చర్యలే తీసుకుని ఉన్నారు.

సుంగెయ్ పెలెక్ గ్రామప్రజలు కమ్యూనిస్టులకు సహాయం చేస్తూ, ఊరిమట్టూతా పైనికాధికారులు ఏర్పాటు చేసిన కంచె ఇబ్బందిని తప్పుకొనటానికి ఒకఎత్తును వేశారని తెలుస్తున్నది. కంచె వాకిలిదగ్గర కొంతమంది విప్లవకారులు ఉత్తుత్తి దాడిజరిపి, పైనికుల దృష్టిని మళ్లించి ఉంచగా, ఊరికి వెనక వైపునుండున్న కంచెమీదుగా గ్రామస్థులు మరొక ముగా విప్లవకారులకు ఆహార పదార్థాలు మొదలైనవి అందజేశారట

టాంతోంగ్ మూలింమీద ప్రభుత్వం తీసుకున్న 'శిక్షణచర్య'లను నిరసిస్తూ కౌమన్స్ సభిలో బ్రిటిష్ లేబర్ పార్టీ సభ్యులు 120 మంది కౌమన్స్‌లో ప్రతిపాదించిన తీర్మానానికి నూరుమంది కన్సర్వేటివ్‌లు మేజర్ లఫ్టన్ వాయకత్వం వేడోక పదరణను ప్రతిపాదించారు. పరిస్థితులను అదుపు చేయటానికి ప్రభుత్వం దూపుతున్న దృఢసంకల్పానికి ఈ పదరణ తీర్మానం అభినందిస్తున్నది.

మలయాలో పోలీస్ లాకప్‌లో మృతిచెందిన భారతీయుడు

బొంబాయి ఏప్రిల్ 9 మలయాలోని కౌంగ్ నగరంలో 28 సంవత్సరాల వయస్సు కలిగిన భారతీయుడు కాలిముత్తు ఇటీవల పోలీసు లాక్‌అప్‌లో మృతిచెందాడు తదనంతరం ఒక స్పెషల్ కాన్‌స్టబుల్‌పై అతనిని హత్య చేసిన నేరం ఆరోపించబడినది ఈ సందర్భంలో మలయా ప్రభుత్వ వార్తా ప్రచారశాఖ ఈ క్రింది వివరాలు ప్రకటించినది. కొంగతనం చేసిన నేరంపై కాలిముత్తును పోలీసు లాకప్‌లో నిర్బంధించడం జరిగింది కాలిముత్తు పాత్యంపై అదే నేరంతో సంబంధమున్న మరొక తమిళుని కూడా అరెస్టు చేయడమైనది. వారిరువురిని జమీనుపై విడుదల చేయమని మేజస్ట్రేట్ ఉత్తర్వు చేశాడు. 1000 పౌనుల ధరావతు కట్టలేక పోయిన కారణం చేత కాలిముత్తు నిర్బంధంలోనే ఉండిపోయాడు. ఆ రెండవ వ్యక్తిని జామీనుపై విడుదల చేశారు. ఫిబ్రవరి 26 తేదీలకు తిండితీసుకొని పస్తున్న సమయంలో ఒక స్పెషల్ కాన్‌స్టబుల్‌కు కాలిముత్తుకు ఘర్షణ జరిగింది ఆ కాన్‌స్టబుల్ కొట్టిన దెబ్బలకు కాలిముత్తు క్రిందపడిపోయాడు. అతనిని ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు అతని స్పైనుకు దెబ్బతగిలిందనీ, రక్తం ఎక్కించాలనీ వైద్యులు చెప్పారు. 20 మంది పోలీసులు తమ రక్తం ఇవ్వడానికి అంగీకరించారు. వారిలో ఇనుపురి రక్తం కాలిముత్తుకు ఎక్కించి, శస్త్రచికిత్స చేసినా అతడు మరణించాడు ఆ స్పెషల్ కాన్‌స్టబుల్‌ను లాకప్‌లో ఉంచి అతనిపై హత్యా నేరం ఆరోపించడమైనది.

ఉత్తర బోర్నియోకు భారతీయుల వలస

ఢిల్లీ, ఏప్రిల్ 9: ఉత్తర బోర్నియోలో స్థిరనివాసులుగా ఉండి అటవీ తోటలలో పనిచేయడానికి 10 వేల మంది భారతీయులను ఇండియామంచి పంపవలసినదిగా ఉత్తర బోర్నియో ప్రభుత్వం కోరింది. అనియమములో భారతప్రభుత్వము యిదమిత్థమని ఏ నిర్ణయమున్నూ ఇంకా చేయలేదు నిర్ణయంచేసిన పిమ్మట ఇండియాప్రభుత్వము అనిర్ణయమును ప్రకటించగలదు అంతవరకు అనియమై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ వ్రాయబడే భోగట్టా ఉత్తరాలకు జవాబులను యిండియా గవర్నమెంటు వ్రాయదు అని ఇండియా ప్రభుత్వ విదేశాంగశాఖ కార్యాలయము నేడు ప్రకటించింది

సన్నరకం మిల్లుబట్టల విక్రయ నిబంధనలు

మదరాసు, ఏప్రిల్ 11 1951 జనవరి 1 తేదీ దరిమిలా బంగీచేయబడిన ఫైన్, సూపర్ ఫైన్ మిలువస్త్రములను 1952 మే 31 వరకు మాత్రం మదరాసు రాష్ట్రములోని వర్తకులు కొనుటకు, విక్రయించుటకు, దగ్గర వుంచుకొనుటకు అనుమతిస్తూ ఏప్రియల్ 9 తేదీన భారతీయ వస్తువుల డైరెక్టరు ఒక ప్రకటనచేశారు గడువు దాటిన తరువాతి అనగా జూన్ 1 తేదీన నిల్వవున్న వస్త్రముల వివరాలను ఆయా జిల్లా కలెక్టర్లకు తెలియజేసి నిర్ణీత రుసుము చెల్లించి మరల ముద్రవేయించాలని కూడ ప్రకటనలో తెలియజేశారు.

కొలంబో పథకం: సాంకేతిక శిక్షణ

సహకారసంఘ తీర్మానాలు

కొలంబో ఏప్రిల్ 10: దక్షిణ, ఆగ్నేయ ఆసియా ప్రాంతంలో కొలంబో పథకంక్రింద సాంకేతిక శిక్షణకు మంచి ప్రాముఖ్యం ఇవ్వాలని నేటికి రోజులుగా సమావేశం అవుతున్న ఈ పథకం కాలూకు సాంకేతిక సహకార సంఘంవారు నిర్ణయించారు

ఈ సమావేశానికి 14 దేశాలనుంచి వచ్చిన ప్రతినిధులు హాజరైనారు వీరంతా ఈ సంఘం విధాన ప్రకటనను ఆమోదించారు

ఈ ప్రకటనలో ఈ సంఘం ఈ క్రింది అంశాలను పొందుపరించింది (1) ఈ ప్రాంతంలో ప్రతిదేశమూ, తమ నిర్మాణ పదలను కొన్నిట్టినీ, నిర్మిస్తున్నట్టినీ ప్రాజెక్టుల జాబితాను ఒకదాన్ని తయారు చేయాలి ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో ఈ ప్రాంతంలోని ఇతర దేశాలనుంచి సాంకేతిక సహాయాన్ని గ్రహించడం విషయమైతే అభిప్రాయంఏమిటో గూడా చెప్పాలి.

(2) ఆ ప్రాజెక్టు ఏమి శేమిటో పేర్కొంటూ, జాబితాలో పనిచేయగలందుకు శిక్షణ ఇప్పించడంలో ఏయే రకాల ప్రాజెక్టుల నిర్మాణంలో శిక్షణ అవసరమో తెలియజెప్పాలి

1951 మార్చి 31 వాటికి ఈ శిక్షణను ఇవ్వడానికి జరగవలసివున్న ఏర్పాటన్నీ పూర్తి అయినాయి ఇప్పటికి పూర్తి అయిన ఏర్పాటను బట్టి, 51 మంది నిపుణులకు, 440 మంది ఇతరులకు శిక్షణఇచ్చే అవకాశంవుంది.

భారత పరిశ్రమలకు జపాన్ టెక్నీషియన్లు

కేంద్ర ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 10 భారతదేశంపనీలు టోకియో యందలి భారతి ప్రతినిధి వర్గంతో ఆలోచించి జపానీస్ టెక్నీషియన్లతో పరస్పర కంట్రాక్టులు చేసుకోవచ్చునని భారతప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమలశాఖ ప్రకటన తెలుపుకున్నది ఈ కంట్రాక్టులకు జపానీస్ ప్రభుత్వ ఆమోదము అవసరమైనప్పటికి, జపానులోనిమిత్రరాజ్యాలపైనాధికారాలు వాటిని ధృవపరచనక్కరలేదు భారతదేశపనీలలో చేరి జపానీస్ టెక్నీషియన్లు తమతీతాలను లేదా అతీతాల్లో కొంతభాగం జపానుసంపు కోవానికి రిజర్వుబ్యాంకు అనుమతిస్తుందా అనే విషయాన్ని కంపనీల యజమానులు మొదట రిజర్వు బ్యాంకువారిని అడిగి కనుక్కోవాలి ప్రయాణానుమతి పత్రాలు పొందినంతి మాత్రంచేత ఈ టెక్నీషియను తమ తీతాలను యింకాదేశాలకు పంపే అర్హత కలగదని ప్రభుత్వ ప్రకటన స్పష్టం చేస్తున్నది

మాస్కో ఆర్థికమహాసభ

దళితదేశాల కార్యవర్గం నివేదిక

మాస్కో, ఏప్రిల్ 9 మాస్కో ఆర్థిక సభివారు ఏర్పాటుచేసిన దళిత దేశాల కార్యవర్గం అధ్యక్షులుగానియమితులైన డా॥ జ్ఞాన్‌చంద్ నేడు ఈ కార్యవర్గం ఈ చర్చల పర్యవసానాన్ని ఆర్థిక మహాసభివారికి నివేదించారు.

అంతర్జాతీయ వ్యాపారాన్ని పెంపొందించడానికి పరస్పర సహాయం అన్నది ప్రాతిపదికమైన ధర్మంగా వుండాలని ఆయన అన్నారు. దళితదేశాల్లో కుటీర పరిశ్రమలను కుశీతులు ద్వారా, విద్యుచ్ఛక్తి సహాయం పెంపొందించవలసిన అవసరాన్ని ఈయన సభవారికి ఈ సందర్భంలో విన్నవించారు.

పాత, వినుకబడివున్న దేశాల్లో విదేశాల కంట్రోలు, బ్యాంకులద్వారాను, కాకలన్నీ వారి చేతుల్లో వుండటంవల్ల కొన్ని పొసుకున్నది గనుక, అట్టి కంట్రోలును ప్రతిఘటించి పోరాడవలసి వున్న అవసరాన్ని కూర్చి గూడా ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

ప్రపంచంలో అన్ని దేశాలు తమ తమ సాంకేతిక నైపుణ్యాన్ని పరస్పరపరచి, అది ఈ విధంగ దేశాలకు లభ్యం అయ్యేటట్లు చేయాలి అవసరమైనవనికి వినుకబడివున్న దేశాలన్నీ కలిసి, ఇట్టి సాంకేతిక నైపుణ్యాన్ని పరస్పరానికి దిగి, తమలో తాము సహాయం చేసుకోవడం ఇంకేశ్చా ఉత్తమమైన మార్గం అభివృద్ధి పొందివున్న దేశాలు చేసే సహాయం కన్నా, ఇది చాలా ముఖ్యమైనట్టిదిన్నీ, పాటించవలసినటువంటిదిన్నీ విషయం అని ఆయన అన్నారు

ఈ రోజున ఇండియా ప్రతినిధి వర్గం వారున్నూ బ్రిటిష్ ప్రతినిధివర్గం వారున్నూ, కలుసుకొని ఒక గంటసేపు తూర్పు పశ్చిమదేశాలు విధిస్తున్న వర్తక అవరోధాలను తొలగించగలందులకు కలిసి పనిచేసే పాత్రకాశం వున్నదేమో పరామర్శించవలసి జరిపారు

పిల్లలవార్డుకు విరాళం

మదరాసు ఏప్రిల్ 10 కృష్ణజిలా దివి తాలూకా వాస్తవ్యుడు శ్రీ తాడేపల్లి రామబ్రహ్మంగారు మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో రూ 7400 ఖర్చుతో పిల్లలవార్డు కట్టి అందులో

బొలీవియా విప్లవం

అణచివేయబడినట్లు రేడియో ప్రకటన

వాషింగ్‌టన్, ఏప్రిల్ 10: బొలీవియా పైనికప్రభుత్వం పైజరిగిన తిరుగుబాటు అణచివేయబడినదనీ, తిరుగుబాటుదారుల జాయకుడు లొంగిపోవడానికి అంగీకరించాడనీ బొలీవియా రేడియో ఈ రోజున ప్రకటించినది

బొలీవియా రాజధాని లాపాజ్ నగరంలో ప్రభుత్వసైన్యాలకు, జాతీయవిప్లవపక్ష సైన్యాలకు పోరాటం జరుగుతున్నదనీ, తిరుగుబాటుదారులు ఓడిపోతున్నారనీ బ్యూనస్ ఆయర్సు నుండి వచ్చిన వార్తలలో వున్నది

పోరాటం లేకుండానే నిన్న బొలీవియా పైనికప్రభుత్వం అధికారం నుండి తొలగింపబడినది, కాని, ప్రభుత్వంపట్ల విశ్వాసంకలిగివున్న సైన్యాలు తిరుగుబాటు దారులతో పోరాటానికి దిగి, తిరుగుబాటును తమ్ముచేసిందట సైన్యాధిపతి జనరల్ హంబర్టోబాలెజ్ ఆర్డిజ్ ప్రభుత్వసైన్యాలకు నాయకత్వం వహించి, లాపాజ్ నగరాన్ని తిరిగి వశపరచుకుంటున్నాడు

నిన్న అధికారంనుండి తొలగింపబడిన సైనిక ప్రభుత్వాధినేత జనరల్ హ్యూగో బలజాక్ ఎక్కడ వున్నదీ తెలియడంలేదు లాపాజ్‌లో జరిగిన పోరాటంలో అక్కడి కొలిబయుక్ కౌన్సిల్ జనరల్ హతుడైనాడు, ఈక్వడార్ మంత్రిభార్య గాయపడినది

క్రిందటి ఏడాది మేనెలలో జరిగిన అధ్యక్షుడి ఎన్నికలలో నిన్న తిరుగుబాటుచేసిన జాతీయ విప్లవపక్షానికి విజయం లభించినది. కాని జనరల్ బరిజాక్ నాయకత్వం క్రింద వున్న సైన్యాధికారులవర్గం ఆక్రమణం పనిచేస్తున్నాడనిన్ని తెలియజేసి ప్రభుత్వాన్ని తొలగించి అధికారంలోనికి వచ్చాయ

అమెరికా విదేశాంగశాఖ వ్యాఖ్య

వాషింగ్‌టన్, ఏప్రిల్ 10: బొలీవియాలో పరిస్థితి ఎలా వున్నది, అక్కడిప్రభుత్వం ఎవరి నాయకత్వం క్రింద వున్నది ఏమూలకు తెలియడంలేదని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మైఖేల్ మెక్ డెర్మాట్ ఈరోజున ప్రకటించారు.

నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షతకుపోటీ

శ్రీ ఎమ్ పి. కొయిరాలా ఉపసంహరణ

ఖాట్మండు, ఏప్రిల్ 9: నేపాలీస్ కాంగ్రెసు అధ్యక్ష పదవికి నేపాలప్రధాని, ప్రస్తుత నేపాలీస్ కాంగ్రెసు అధ్యక్షుడు అయిన ఎమ్. పి కొయిరాలా తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు. మాజీ హోంశాఖ మంత్రి శ్రీ బి. పి. కొయిరాలా (ప్రధాని సోదరుడు) ఈ పదవికిపోటీ చేస్తారు. కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాల మధ్య సన్నిహిత సహకారభావం వుండేటట్లు చూచే బాధ్యతను కొయిరాలా సోదరులు చేసుకొన్నారని సమ్మతంగా తెలుస్తున్నది కొయిరాలా సోదరులబాధ్యతలో తనకు సంబంధం లేదని చెప్పిన శ్రీ కేదార్ మన్‌సింగ్ యిప్పుడు బి పి కొయిరాలాతో అభ్యర్థుపదవికి పోటీ చేస్తారు. శ్రీ బి. పి. కొయిరాలా అధ్యక్షుడు అవడానికి అవకాశమివ్వడానికిగాను ఆహార, వ్యవసాయశాఖమంత్రి, నేపాలు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు కార్యదర్శి తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకున్నారు.

సింహళం ఎన్నికలు

ప్రధాని, దేశాంగశాఖ మంత్రులతో ఇండియా హైకమిషనరు సంభాషణలు

కొలంబో, ఏప్రిల్ 10: సింహళంలోని ఇండియా హైకమిషనరు శ్రీ శేషయ్యగారు ఈ రోజున సింహళ ప్రధాని డి ఎస్ సేనానాయకేను, దేశాంగశాఖామంత్రి పర్ అలివర్ గూనెతిలకేను కలుసుకుని మాట్లాడారు.

రాబోయే ఎన్నికలపైనా, సింహళంలోని భారతీయుల పరిస్థితి గురించి వారు చర్చించినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది

ఎన్నికల విషయమై సింహళ ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి హైకమిషనరు శ్రీ శేషయ్యగారు భారత ప్రభుత్వంతో నిరంతరాయంగా ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా సంప్రతింపులు జరుపుతున్నారు దాదాపు రెండులక్షలమంది భారతీయులకు ఓటింగు హక్కుల రద్దుచేయడం ఇండియాకు అందోళన కలిగించినదని శ్రీ శేషయ్యగారు సింహళ ప్రభుత్వానికి తెలియపరిచారట

క్రిందటి ఏడాది ఓటర్ల పట్టికలు ఇంకా అసంపూర్ణంగానే ఉన్నకారణంచేత 1950 నాటి ఓటర్ల పట్టికలు ఆధారంగా రాబోయే ఎన్నికలు జరుపదలుస్తున్నట్లు సింహళ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పేర్కొన్నట్లు ప్రకటించారు. మాజీ ప్రధాని డాన్ స్టీఫన్ సేనానాయకే అకస్మికంగా మృతి చెందిన కారణంచేత ఎన్నికలు పర్యవసానం ఇలా జరపటానికి వచ్చినదని తేలకపోతే ఈ ఏడాది ఆఖరున ఎన్నికలు జరిగి ఉండేవని అయన అన్నారు.

గూర్ఖా సైనికుడి తత్వం మార్పు

కాషాయవస్త్రాలు ధరించి ధ్యానముద్ర

వారణాసి, ఏప్రిల్ 9: కోలాధాపా అనే 25 ఏండ్ల గూర్ఖా సైనికుడు తన ఖాకీ యూనిఫారమును విసర్జించి, కాషాయమును ధరించి మూడు రోజుల నుండి ఆహారం లేకుండా కండ్లు మూసుకొని నాగపూరు ప్రభుత్వ భవనం యెదుటగా వున్న 30 అడుగుల ఎత్తుగంటి దిబ్బ పై ధ్యాన నిమగ్నుడై వున్నాడు ఈ సిపాయికి ఒక స్వప్నం వచ్చింది. అస్వప్నంలో భగవంతుడు పాత్రిక్రించినట్లు అతనికితోచింది భగవంతుడు కనబడేంతవరకు నేను ధ్యానంచేస్తాను అని అప్పుడు అతడు ప్రకటించాడు అని అతని తోడిసిపాయీలు చెప్పారు సాయంసమయమున అతడ్ని పోలీసు లైసెన్సులోని అతనిని బసకు చేర్చగలిగారు అక్కడ అతడు యెవ్వరితోను మాట్లాడకుండా ధ్యానంలో మునిగిపోయాడు ఫలహారాన్ని, నిద్రపట్టే మందును అతడికి యిచ్చారు

ఉన్నత శిఖరంనుంచి అధఃపతనం

జీవితముపై విరక్తిచే ప్రాణత్యాగము

ఢిల్లీ, ఏప్రిల్ 10 ఢిల్లీకి 10 మైళ్ల దూరములో పురాతన శిల్పమయిన కుతుబ్ మీనార్ అనే మహాసౌధపు తొలి పురాతన స్తంభం ఒకటి ఉంది 85 పంజాల వయస్సుగల ఒక పడుచువాడు ఆ స్తంభం ఎక్కి 238 అడుగుల ఎత్తున ఉన్న ఆ స్తంభం తొలుపుకొట్టబోవను ఉండే ప్రదేశపు పీఠమీద నుండి క్రిందికిపడి మరణించాడు. అతని పేరు టి సి యాకూబు అనిన్ని అతడు తిరువాన్కూరునుంచి ఢిల్లికివచ్చి, ఢిల్లీలో కుటుంబసభ్యులతో మేనేజరుగా పనిచేస్తున్నాడనిన్ని తెలిసింది. అతని జేబుల్లో ఒక ఉత్తరం పోలీసువారికి దొరికింది. తనకు జీవితం మీద విసుగు విరక్తి పుట్టిందని అతడు ఆ ఉత్తరంలో వ్రాసుకున్నాడు అతడు ఆత్మహత్య చేసికొన్నట్లుగా పోలీసువారు పంచాయితీ చేశారు.

రైల్వేలపునర్వ్యవస్థీకరణం

పనివారిని తొలగించడం జరగదని ప్రధాని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 11. "రైల్వేల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం ఏ విధంగా కొనసాగినప్పటికీ పనివారిని తొలగించడం మాత్రం జరుగ"దని భారతి ప్రధాని పండిత జవాహర్‌లాల్ నెహ్రూ ఈరోజున తనను కలుసుకున్న రైల్వే పనివారల ప్రతినిధి వర్గంవారికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

తూర్పు ఇండియా రైల్వే పనివారల సంఘ ప్రతినిధి వర్గంవారి పండిత నెహ్రూను కలుసుకుని, "రైల్వేల పునర్వ్యవస్థీకరణంతో సంబంధమున్న వివిధ వర్గాలవారు, నిపుణులు కూలంకషంగాపునః పరిశీలించే వరకు ఆ కార్యక్రమాన్ని నిలుపు చేయవలసిన" దని ఆయనను అభ్యర్థించారు.

"ఆలహాబాదు, సెల్డా డివిజన్ల భవితవ్యంకూడా తిరిగి పరిశీలింద దలుచు"న్నట్లు పండిత నెహ్రూ వారితో చెప్పారట. ప్రధానిని కలుసుకున్న ప్రతినిధివర్గంలో ఆ సంఘ కార్యదర్శి శ్రీ పి. పి. బాన్‌సుప్తా, శ్రీ శివబాన్ చెటర్జీ, శ్రీ పి. కె బోస్, శ్రీ పి ఎస్ సేనగుప్తా ఉన్నారు. ప్రతినిధి వర్గానికి శ్రీ బాన్‌సుప్తా నాయకుడు.

ప్రతినిధి వర్గంవారు నివేదించదలచుకున్న విషయాలన్నిటిని ప్రధాని పండితనెహ్రూ ఓపికగా విన్నారట ఈ సందర్భంలో ప్రధాన మంత్రికి అయిదు పేజీలు కలిగిన నివేదిక ఒకటి సమర్పించబడినది. పునర్వ్యవీకరణ కార్యక్రమాన్ని అమలు పరచడంవల్ల అధిక సంఖ్యాకులైన పనివారు తమ అర్హతలకు, శక్తి సామర్థ్యాలకు తగని పదవులలో చేరవలసి వస్తుందనే భయాన్ని వారు వెలిబుచ్చారట రైల్వే కేంద్ర కార్యాలయం కలకత్తా నుండి మార్పుచేయడంవల్ల అస్సాం, బెంగాల్, ఉత్తర బీహారుల నుండి తేయాకు, జనపనార తదితర సరుకులు రవాణా చేయడంలో కూడా ఇబ్బందులు కలుగవచ్చునని ప్రతినిధివర్గంవారు పండిత నెహ్రూకు తెలియజేశారు.

విమానస్పిరిట్ పై ప్రతిబంధకాలు రద్దు

ఢిల్లీ, ఏప్రిలు 9 విమానాలను నడిపించుటకు ఉపయోగపడే స్పిరిట్ విక్రయ వినియోగములమీద అమలులో ఉన్న కట్టుదిట్టములను ప్రతిబంధకములను అన్నింటిని దొలగించుటకు ఇండియా గవర్నమెంటు నిశ్చయించింది అని నేను ఇండియాప్రభుత్వ పనయి శాఖామంత్రి కార్యాలయం నేడు ప్రకటించింది ఈవిమాన పరాయణ సమృద్ధిగా దేశంలో నిల్వ ఉంది నూనె కంపనీల కృషి ప్రయత్నములు సమర్థంగా ఉండడంవల్ల పరకు సమృద్ధిగా నిల్వ ఉంది పరిషియాలోని అబదానునిద్ద ఉంటే కిరసనాయిలు శుద్ధీకరణ యంత్రాగారములు మూసివేయబడిన పిమ్మట ఇతరత్ర తగినంత స్పిరిట్ సపయి అయ్యేటట్లు ఏర్పాట్లు చేయబడినవి. 1951 జూలైలో విమాన స్పిరిట్ వినియోగానికి కొన్ని నియమపరిమితులు ఏర్పరచబడినవి 1951 వసంతములో యీనియమ నిబంధనలు కొంతవరకు సడలింపబడినవి.

పారీకంపెనీ అపీలుపై సుప్రీంకోర్టు తీర్పు

మద్రాసు హైకోర్టు ఉత్తర్వు రద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 మద్రాసులోని వారీ అండ్ కంపెనీవారి అపీలు అంగీకరిస్తూ, "హైకోర్టు అపిలేట్ న్యాయస్థానానికిఉన్న అధికారాలు చెలాయించి, లేబర్ కమిషనర్ నిర్ణయంలో తనకు తప్పనితోచే దానిని సవరించడానికి పూనుకొన కూడదని ఇండియా సుప్రీంకోర్టు ఈరోజున తీర్పు చెప్పినది

మద్రాసు షాప్ అనీ పెంట్సు చట్టంలోని 51 వ సెక్షన్ సమపరించి విచారణ జరిపినమీదట మద్రాసు లేబర్ హైకమిషనర్ జారీచేసిన ఉత్తర్వులో కొంత భాగాన్ని రద్దుచేస్తూ మద్రాసు హైకోర్టు 1949 ఏప్రిల్ 1 వ తేదిని పర్టియురారై ఉత్తర్వు జారీచేసినది మద్రాసు హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ సుఖర్జీగారు ఈ రోజున రద్దుచేశారు

తమకు ఓవర్ టైమ్‌కూలి రావలసినది లేదని నిర్ణయించమని కోరుతూ పారీకంపెనీ పనివారు లేబర్ కమిషనరుకు దరఖాస్తుపెట్టుకున్నారు షాప్ అనీ పెంట్సు చటంరీత్యా రోజుకు ఎనిమిది గంటల చొప్పున వారానికి 48 గంటలకన్న ఎక్కువ పనిచేస్తే వారికి ఓవర్ టైమ్‌కూలి లభిస్తుందని నిర్ణయిస్తూ లేబర్ కమిషనరు ఉత్తర్వు చేశారు.

పారీకంపెనీ అపీలుచేయగా "చట్టం రీత్యా 48 గంటలకుమించి పనిచేస్తే వారికి ఓవర్ టైమ్‌కూలి లభిస్తుం" దంటూ లేబర్ కమిషనర్ ఉత్తర్వులో ఉన్న భాగాన్ని రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వుచేసినది. హైకోర్టు పారీకంపెనీ అప్పీలులో కొంత భాగాన్ని మాత్రమే అంగీకరించి పై ఉత్తర్వు జారీచేసినది ఆ ఉత్తర్వు మేరదంటూ పారీకంపెనీ సుప్రీంకోర్టుకు అపీలు చేయగా సుప్రీంకోర్టు పై విధంగా తీర్పు చెప్పినది.

రైల్వేలపునర్వ్యవస్థీకరణం

పనివారిని తొలగించడం జరగదని ప్రధాని నెహ్రూ హామీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 11. "రైల్వేల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం ఏ విధంగా కొనసాగినప్పటికీ పనివారిని తొలగించడం మాత్రం జరుగ"దని భారతి ప్రధాని పండిత జవాహర్‌లాల్ నెహ్రూ ఈరోజున తనను కలుసుకున్న రైల్వే పనివారల ప్రతినిధి వర్గంవారికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది

తూర్పు ఇండియా రైల్వే పనివారల సంఘ ప్రతినిధి వర్గంవారి పండిత నెహ్రూను కలుసుకుని, "రైల్వేల పునర్వ్యవస్థీకరణంతో సంబంధమున్న వివిధ వర్గాలవారు, నిపుణులు కూలంకషంగాపునః పరిశీలించే వరకు ఆ కార్యక్రమాన్ని నిలుపు చేయవలసిన" దని ఆయనను అభ్యర్థించారు.

"అలహాబాదు, సెల్డా డివిజన్ల భవితవ్యంకూడా తిరిగి పరిశీలింద దలుచు"న్నట్లు పండిత నెహ్రూ వారితో చెప్పారట. ప్రధానిని కలుసుకున్న ప్రతినిధివర్గంలో ఆ సంఘ కార్యదర్శి శ్రీ పి. పి. బాన్‌సుప్తా, శ్రీ శివబాన్ చెటర్జీ, శ్రీ పి. కె బోస్, శ్రీ పి ఎస్ సేనగుప్తా ఉన్నారు. ప్రతినిధి వర్గానికి శ్రీ బాన్‌సుప్తా నాయకుడు.

ప్రతినిధి వర్గంవారు నివేదించదలచుకున్న విషయాలన్నిటిని ప్రధాని పండితనెహ్రూ ఓపికగా విన్నారట ఈ సందర్భంలో ప్రధాన మంత్రికి అయిదు పేజీలు కలిగిన నివేదిక ఒకటి సమర్పించబడినది. పునర్వ్యవీకరణ కార్యక్రమాన్ని అమలు పరచడంవల్ల అధిక స

పది (రివర్) సినిమా

"హిందూ మతంలో అనేకమంది దేవతలు ఉన్నారు. పెద్దదేవతలు, చిన్నదేవతలు, కరాళ దంష్ట్రులతో, కంఠాభరణాలతో భయపెట్టే కాళికమండి, పెరట్లో చిన్నకుండలో పెరిగే తులసి మొక్కవరకూ, ఎందరో దేవతలు ఉన్నారు. కాని ఈ దేవతలందరూ ఒకే దేవునియొక్క వివిధరూపాలు..." (యాంబర్ గాడెస్)

హిందూమతాన్ని అనేకమంది పాశ్చాత్యులు అపార్థం తీసుకొని హిందువులు మూఢాచార పరాయణులని విమర్శించారు. మొదటిసారిగా హిందూమతంలోగల అంతరార్థాన్ని, భారతదేశపు జీవనవిధానాన్ని నిష్పక్షపాతంగా, యథార్థంగా ఇతరులకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో "ది రివర్" టెక్నికలర్ చిత్రం నిర్మించబడింది. ఈ చిత్రనిర్మాత హాలీవుడ్‌కు చెందిన కెన్నెత్ మెక్ ఎల్ డానీ. దర్శకుడు జీన్ రెనాయిర్. ఈ చిత్రం గత బుధవారం నాడు మిలర్వా థియేటర్‌లో పత్రికా ప్రతినిధులకు చూపించబడింది. ప్రస్తుతం న్యూ ఎల్విన్‌టన్‌లో ప్రదర్శించబడుతున్నది.

ఈ చిత్రానికి అనేకమైన ప్రత్యేకతలున్నాయి. టెక్నికలర్ రంగులలో ఆ మూలాగ్రం భారతదేశంలో తీయబడిన మొదటిచిత్రం ఇదే. ప్రపంచమంతటా ప్రదర్శనకై ఉద్దేశింపబడి భారతదేశంలో తీయాలని చేయబడిన మొదటి చిత్రంకూడా ఇదే. నిర్మాత మెక్ ఎల్ డానీ. ఈ చిత్రం తీయాలని సంకల్పించిన తరవాత చిత్రం పూర్తి కావటానికి మూడేళ్లుపట్టింది. భారతదేశంలో ఇటువంటిచిత్రం నిర్మించటానికి కావలసిన సాధనసామగ్రులు కొత్తిగాలేవు.

ఈసామగ్రి అంతా విద్యుచ్ఛక్తిఉత్పత్తియంత్రాలు, ఆర్క్‌లైట్లు, కెమేరాలు, అలంకార పరికరాలు, దుస్తులు కొండలైన మన్నీ అమెరికా ఇంగ్లండులనుండి ఓడలలో తీసుకురాబడినవి. నిర్మాణంలో పాశ్చాత్య నిపుణులే కాకుండా నందలికొంది భారతీయులుకూడా పాల్గొన్నారు. వీరికి కెమేరాలు, లైట్లు (అధునాతనమైనవి కావటంచేత) ఇతర పరికరాలు ఎలా ఉపయోగించాలో తూర్పుగా నేర్పబడింది. కెమేరామాన్ రామానందసేన్ గుప్తను ఈ చిత్రంలోనం ప్రత్యేకంగా టెక్నికలర్ ఛాయాగ్రహణం నేర్చుకొనేందుకై లండను పంపించారు. చిత్రనిర్మాణానికి, దాని విజయానికి, కలకత్తాలోని అనేకమంది పారిశ్రామికులు, ఇతరులు సహాయం చేశారు. గ్వాలియర్ మహారాజాగారి భవనం (బాకర్ పూర్), రాలీసోదరుల జనపనారమిలు, కిల్బర్న్ అండుతో వారి పడవలు, డింగీలు చిత్రంలో ఉపయోగానికై ఇవ్వబడినవి. ఇంత పెద్ద ఎత్తున చిత్రనిర్మాణం మనదేశంలో ఇంతవరకూ జరగలేదనే చెప్పవచ్చును.

కథ

బారక పూర్‌లో హుగ్లీ తీరాన తండ్రి, తల్లి, ఆడుగుడు పిల్లలుగల ఒక ఇంగ్లీషు కుటుంబం ఉంటుంది. పెద్దపిల్ల హారియట్‌కు పధ్నాలుగేళ్లు. ఈమె కథానాయిక. ఈమె ఆత్మకథయే చిత్రంలో కథా వస్తువు. ఆమె కిద్దరు స్నేహితురాళ్లు - జనపనారమిలు యజమాని కుమార్తె పేలీ ఒకామె; ఇరుగుపొరుగున ఉండే మెలానీ మరొకామె. మెలానీ తండ్రి మిస్టర్ జాన్ పాశ్చాత్యుడు, తల్లి భారతీయ స్త్రీ. హారియట్, పేలీ, మెలానీ ముగ్గురూ కెప్టెన్ జాన్ అనే కొత్త యువకుణ్ణి ప్రేమిస్తారు. ముగ్గురికీ తమ ప్రథమ ప్రేమానుభవం మూడు రకాల పరిణామాలు తెస్తుంది. కథానాయిక హారియట్ తన ప్రేమానుభవం ద్వారా కాల్యపు సంకుచిత అవధులు దాటి జీవిత పరిణామంలోకి అడుగు పెడుతుంది.

ఇంతకంటే ఎక్కువగా ఇతివృత్తం లేదు చిత్రంలో. వినోద ప్రధానమైన చిత్రం కాదుగనక నిత్య జీవితంలో జరిగే సామాన్య సంఘటనలనే తీసుకుని ఆ సంఘటనలకు పాత్రల మనస్సులపై ఎలాటి ప్రభావం ఉంటుందో చూపించారు. చిత్రం చూస్తున్నంతసేపూ ఒక చక్కని ఖండకావ్యం చదువుతున్నట్లే ఉంటుంది.

రాధా శ్రీరామ్

అనేకవిధాలుగా ఈచిత్రం విశిష్టమైనదిగా కనిపిస్తుంది. సంగీతకళకు ఈ చిత్రంలో ఇవ్వబడినస్థానం ఇదివరకు మనమెప్పుడూ చూసిఎరగని పద్ధతిలో ఉంది. ఏ పాత్రచేతి ఒక్క పాటకూడా పాడిందలేదు. అసలు పాటలు అంటూ ప్రత్యేకంగా లేనే లేవు. ఉండి ఉండి వినే మలయామారుతపు చిరుకలలాగే వాటంతట అవి ఎక్కణ్ణించో వచ్చినట్లు వినిపిస్తాయి. సగంసగం ఆలపించబడిన రాగాలు, హుగ్లీనదిలో చేపలుపట్టే బెస్తవాళ్ల పాటలు, పడవవాళ్ల పాటలు దీపావళిరోజున దీపతోరణాలు వెలిగిస్తూ యువకులు పాడే పాటలు, గాలిపడగ ఆకాశంలో నాట్యంచేస్తుంటే ఆ నాట్యాన్ని శబ్దంలోకి అనువదించే తియాసా పాట, నదిలో తరంగాల ముర్మరసంగీతం, వసంతాగమనంతో చిగిరించిన చెట్ల ఆకుల సుసుసులు-ఇలా ఎన్నో రకాల సంగీతం వినిపిస్తుంది. చిత్రం మొదటనుండి చివరివరకూ కవితామయమే కాకుండా సంగీతమయంగా కూడా తోస్తుంది.

కథలో మెలానీ పాత్రధారిణియైన రాధాశ్రీరామ్ భరతశాస్త్రంలో ఆరితేరిన నిపుణురాలు. ఈమె ఒక పందర్భంలో భరతనాట్యం చేస్తుంది. ప్రియుని మాసినప్పుడు కలిగే పంతో మానుగూతి నాట్యంలో వస్తువు. అవయవ చాలనంలో, చరణఘట్టనంలో, ముద్రల వ్యక్తీకరణంలో ఆ నాట్యం ఆమె అద్భుతప్రతిభకు నిదర్శనంగా ఉన్నది.

టెక్నికలర్ ఛాయాగ్రహణం హాలీవుడ్ సినిమాలలో కంటె విశిష్టంగా ఉన్నది. కళ్లుమిరుమిరు పే మురుగు రంగులు తేలేవేవు. ప్రశాంతమైన, స్వచ్ఛమైన, ప్రాచీనమైన జీవితాన్ని ప్రకృతి దృశ్యాలను చిత్రించటానికి ఎంత పాత్రధరించిన రిచర్డు ఫాస్టర్ తెరకు కొత్తవారైనా చక్కని నటనా నైపుణ్యం ప్రదర్శించారు.

ఈ చిత్రం చూసిన పాశ్చాత్యులకు, ఇతరులకు భారతదేశం మీద, వేలకొలది ఏళ్ళనుండి చెక్కుచెదరకుండా వస్తున్న భారతీయుల జీవిత విధానం మీద గౌరవం కలుగుతుందనటంలో సందేహంలేదు. ఈ చిత్రనామధేయం "నది" భారతీయ జీవితానికి సగుల ముఖ్యాధారం. నదీతీరాన జీవించే ప్రజలకు నదితో ఎన్నిరకాల సంబంధంవుంటుందో అంతకంటే ఎక్కువరకాలుగా నది మనజీవితాన్ని చిహ్నీకరిస్తుంది. మనజీవితి మే నదిలాంటిది. గంగానది ఎక్కడో మానవులకెవరికీ గోచరంకాని గంగోత్రి శిఖరాలనుండి చిన్న సెలయేరుగాజన్మించి, మైదానభూములోకి వచ్చినకొద్దీ విశాలమై, తమ ప్రవహించినంతమేరా పరిసరజీవితాన్ని సస్యశ్యామల భరితం చేస్తూ, ప్రజల పుణ్యకర్మల కేలా ఆధారభూతిమూతుందో, అలాగే పాపపంకిలాన్ని తనపవిత్రజలాలతో క్షాళన చేస్తూ, చివరకు మహాసముద్రంలోకలుస్తుంది. అలాగే మానవజీవితి గంగానది కూడా శైశవంగా ప్రారంభమై అనేక చిన్నచిన్న సంఘటనలద్వారా విశాలమైన పరిణామాలు పొందుతూ చివరికి విశ్వజీవితంలో లీనమౌతుంది. నదికీ, జీవితానికి గల ఈ అంతర్యాన్ని, నిరూపించటానికే "ది రివర్" చిత్రంలో ప్రయత్నం జరిగింది.

వాపం పండెపరికి—అసలే పిచ్చిపట్టి—మరింత పిచ్చిదై పోయింది పిపుల్స్‌వారి "పరేటూరు"లో రేవమాంబ.

రాష్ట్ర విద్యాశాఖ క్రొత్త మంత్రి

డా. యం. వి. కృష్ణరావు

డాక్టర్ నుల్లపరపు వెంకటకృష్ణారావుగారు 1902 పశ్చిమగోదావరిజిల్లా (అప్పుడు కృష్ణాజిల్లా) ఉండిలో జన్మించారు. 1922 లో మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో విశిష్టతతో బి. ఎ. పట్టం పొందారు. విశాఖపట్నం ఆంధ్ర వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. చదువుతూ అఖరు సంవత్సరంలో శాసనోల్లంఘనోద్యమంలో పాల్గొని ఏడ్నర్రం కారాగారవాసశిక్ష పొందారు. 1930 లో మద్రాసు పెనిటెన్షియరీలో రాజకీయ ఖైదీగావుంటూ ఎం. బి. ఫైనల్ పరీక్ష ఇచ్చారు. పళ్ళిరు గోదావరి జిల్లా చాగల్లులో రెండు దశాబ్దాల పాటు హరిజనోద్ధరణకు అకుంఠిత నిశితమైన ఆశ్రమం నిర్వహించిన తిల్లా ప్రకాశ విశ్వసుందరమ్మగారు వీరి సహోదరి. ఆమె భర్త వరశింహమ్మశర్మగారు కూడా అనికితిన నిర్వహణలో పాల్గొన్నారు. ప్రసిద్ధాంధ్ర కవి నులపరపు విశ్వేశ్వరరావుగారు వీరి సహోదరుడు. 1933 లో నేత్రవైద్య నిపుణులుగా విశాఖపట్నంలో వృత్తి నారంభించారు. విద్యార్థి దశనుంచి వీరు కాంగ్రెస్ అనుయాయులు. విశాఖపట్నం పట్టణకాంగ్రెసు అధ్యక్షుడుగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సభ్యుడుగా వ్యవహరించారు. విశాఖపట్టణం రేవు కార్మికుల సంఘాధ్యక్షుడుగాకూడా కొన్ని సంవత్సరాలు పనిచేశారు. గత 17 ఏండ్లనుంచి ఆంధ్ర విశ్వకళా పరిషత్ నిర్వహణ మండలిలో సభ్యుడుగావుండి విద్యావిషయక సమస్యల పరిష్కారం చేసుకొన్నారు.

వైద్యవృత్తిలో ప్రాధాన్యత గడించిన కృష్ణారావుగారు భారత వైద్యమండలి ఆంధ్రశాఖకు కార్యదర్శిగా ఎన్నికైనారు. 3 సంవత్సరాలు దాని అధ్యక్షుడుగాకూడ వున్నారు. 1946 లో ఏలూరులోనూ, 1948 లో కెలూరులోనూ జరిగిన ఆంధ్రరాష్ట్ర వైద్య మహాసభలకు అధ్యక్షత వహించారు. మన రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య సహాయం వ్యాప్తిచెందాలని వీరి ఆశయం. వీరు భారత వైద్యమండలి కేంద్ర కార్యనిర్వాహక, విద్యా విషయక సంఘాలలో సభ్యులు. సంఘ పనులలో కూడా వీరు ఆసక్తి కలిగించుకొని, డాక్టర్ పి. గురుమూర్తిగారితో కలిసి 1945-46 లలో ఉత్తర విశాఖలో క్షామబాధితులకు వైద్యసహాయం చేశారు. 1948-లో హైదరాబాదు శరణార్థుల వైద్యసహాయసంఘ అధ్యక్షుడుగా పనిచేశారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ ప్రతినిధిగానూ, ఆంధ్రవైద్యుల ప్రతినిధిగానూ వీరు 10 ఏండ్లపాటు మద్రాసు మెడికల్ కౌన్సిల్ సభ్యుడుగా వున్నారు.

ఇటీవలి ఎన్నికల్లో ఉత్తర మద్రాసు పట్టభద్రుల నియోజక వర్గంనుంచి అత్యధిక వోట్లతో రెజనిటివ్ కౌన్సిలుకు ఎన్నిక అయారు. వీరి సతి రాజేశ్వరీదేవిగారు బి. ఎ. బి. ఇ. డి. చదివిన విద్యాధికురాలు.

గాంధిసంఘ మహోత్సవాలు మే 30, 31 తేదీలలో కృష్ణాజిల్లా పటమటలో జె. సి. కుమారప్పగారి అధ్యక్షతను జరుగనున్నాయి.

కపాలేశ్వరస్వామి రథోత్సవం మద్రాసు

చిత్తూరుజిల్లా క్షామపీడితులకు కోలవెన్ను రైతులు 110 బస్తాల ధాన్యం విరాళమిచ్చారు. రైతుల తరఫున శ్రీ కందర్ల శేషయ్యగారు విజయవాడ పబ్లిక్ లైబ్రరీకు లాంచన ప్రాయంగా ధాన్యం అప్పగింత చేస్తున్న దృశ్యం.



శ్రీ పి. యం. నాయక్‌గారికి (కలెక్టర్) బందరు పురప్రముఖుల వీడ్కోలు విందు

విజయవాడలో, సంజీవిప్రొడక్షన్సు అను సంస్థకు ప్రారంభోత్సవ జరిపినప్పటి చిత్రం.



ప్రపంచమంతట సమ్మతము పొందినటువంటి గడియారము.

నిజముగా సమయ మెఱిగియున్న వారలందరికి...

ఇటీవల కొన్ని సంవత్సరములుగా ప్రపంచ మంతట నిరపాయమైన గడియారము ఒమెగా సీమాస్టర్ అని బిరుదు చేయబడినది. ఉన్నత దేశము శేషయిందును. ఎడారులలోని ఇసుక తుపానులయందును, దమర్మ గడ్డ కట్టునటువంటి చలి ప్రదేశములయందును ఈ గడియారమును పరీక్షించగా నెక్కువదరక నిరపాయమైన కాలమును చూపుచూ ఆశ్చర్యపు వ్రాతలను నిజమవలెట్టి కట్టినది.

అలీ.ఏ.ఎస్. మరియు నౌకాదళ విభాగముల యుద్ధ కార్యములయందు ఆదర్శమైన గడియారముగా ఒమెగా సీమాస్టర్ ఎన్నుకొనిరి. యుద్ధ సమాప్తమున అలీ.ఏ.ఎస్. విమాన దళములయందు మాటికి ఏడాది మంది పై చిలుకు ఒమెగా గడియారములను ధరించియుండిరి.

ఈ ఆశ్చర్యకరమైన గడియారమును మీ స్థానిక విక్రయదారునివద్ద, చేతి మీదుగల

OMEGA

Seamaster

చ. అబ్రెక్ట్

డి-ర్ క్లైవ్ బిల్డింగ్సు, కలకత్తా. 289 హార్నబై రోడ్, బొంబాయి.

క్షామ పీడితుల సహాయానికి నాటక ప్రదర్శనాలు

ప్రఖ్యాత సినిమా నటులకృషి

మద్రాసు, ఏప్రిలు 12: క్షామ పీడితుల సహాయార్థం సేవసదన్ ఆధ్వర్యంలో టర్నవారు (1) కరువుగోడాలు, (2) దారినిపోయే దానయ్య అను నాటకాలను ఆంధ్ర దేశంలో అన్ని ముఖ్యపట్టణాలలో యీనెల 20 వ తేదీనుండి మే 10వరకు ప్రదర్శించి పోతున్నారు. శ్రీమతి టి. వరలక్ష్మి, ఎస్. టి. రామారావు మొదలగు నటీనటులందరు యీ ప్రదర్శనాల్లో పాల్గొంటున్నారు. ఆంధ్రప్రజానీకం వీరికి అన్ని విధాలా చేయూత నివ్వాలని ప్రోత్సహించాలని మా మనవి. అని పైబృందంవారు విజ్ఞప్తి చేసుకొంటున్నారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St. Madras.